
TELUGU VOLUME TWENTY



# The Voice of Truth
# సత్యవాణి
## International


దేవుడు సజీవుడు
పేజీ - 10

మూడు రక్షణలు
పేజీ - 26

నోవహు నుండి పాఠము
పేజీ - 30

వెయ్యేండ్ల పాలన ఉండునా?
పేజీ - 47

పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా?
పేజీ - 54

ధనము యొక్క దీవెనలు
పేజీ - 78

అపొస్తలుడుగా ఉండతగినవారెవరు?
పేజీ - 86



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001. ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

యేసుక్రీస్తు ధనబలము సైన్యబలము లేకుండా అలెగ్జాండరు కంటెను, కైసరు కంటెను, మహమ్మదు కంటెను, నెపోలియన్ కంటెను కోట్లాదిమందిని జయించారు. ఈ లోకంలో యున్న శాస్త్రజ్ఞులందరికంటే, విద్యావేత్తులందరి కంటే, వేదాంతులందరి కంటే దైవ మానవత్వాల్ని బయలుపర్చారు. కళాశాలలో విద్యాభ్యాసము ఎన్నడు చేయకపోయినా మున్నెన్నడు ఎవడు బోధింపని జీవ వాక్యములను బోధించారు. ఆయన మాట్లాడినట్లు ఎవడును, ఎన్నడును ఇప్పటికింకను మాట్లాడనేలేదు. ఆయన ఎన్నడు యేమీ వ్రాయకపోయినను ఆయనను గూర్చి వ్రాయబడిన పుస్తకములు కోకొల్లలు. చేయబడిన ప్రసంగాలు ఆసంఖ్యాకములు, లిఖించబడిన గీతములు వేలకు వేలు, గీయబడిన కళాఖండములు అఖండములు.


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).

# Voice of Truth International
# Vol - 20

## విషయసూచిక


*Editorials :*

*We Follow Christ - J.C. Choate*..................... 3

*Truth Has No Voice - Byron Nichols*............... 7

దేవుడు :

దేవుడు సజీవుడు.................................................. 10

సిలువ యొక్క శక్తి................................................ 16

దేవుని వాక్యము: రుజువులు

దేవుని వాక్యము.................................................. 19

దేవునిని ఆయన అధికారమును గౌరవించుట 20

విశ్వాస ప్రమాణము ఒక్కటే.................................. 23

ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు......................... 25

రక్షణ

మూడు రక్షణలు.................................................. 26

బాప్తిస్మము......................................................... 28

నోవహునుండి ఒక పాఠము................................... 30

క్రీస్తు - క్రైస్తవ్యము

శిష్యులుగా చేయుటకు ప్రభువు ప్రణాళిక..................... 34

సరియైన మనస్తత్వము కలిగియుండాలి...................... 37

సంకుచిత స్వభావము ఎంత కలిగి యుండాలి.............. 39

సంఘము

ప్రభువు సంఘము........................................ 41

ఆసంఘములో వేషధారు లున్నారు...................... 43

నమ్మకమైన క్రైస్తవుడు ఫలములు ఫలించును............ 45

సత్యవాక్య బోధ

భూమి మీద క్రీస్తు వెయ్యేండ్ల పాలన ఉండునా?......... 47

దేవదూతల యొక్కపని.................................. 50

పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా?................. 54

జీవితము యొక్క విలువను గుర్తించుట................. 57

పరిశుద్ధాత్మ పరిమాణములు............................ 58

క్రియలో క్రైస్తవ్యము

క్రైస్తవుని మొదటి ప్రేమ.................................. 61

నిరీక్షణ.................................................. 63

శాంతిని కోరుకొనుట...................................... 66

క్రైస్తవులను దేవుడు ఆదుకొనును........................ 68

క్రైస్తవుడు నశించ గలడా?.............................. 70

క్రైస్తవ గృహము

కొనియాడ దగిన హన్నా.................................. 72

మీ యింటిని గూర్చి నీ పిల్లలు యేమి గుర్తుంచుకొంటారు?...... 76

ధనము యొక్క దీవెనలు.................................. 78

పాపములోనికి ఒక్కొక్క అడుగు........................ 83

అపొస్తలులుగా ఉండతగిన వారెవరు?.................... 86

పిలువబడినవారు.......................................... 88

ఆధునిక అద్భుతములు సంగతి యేమిటి?................ 89

ఒక స్త్రీని బోధకురాలని పిలువవచ్చునా?................ 92

మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును............... 94

నిజమైన ప్రేమ........................................... 95



# GREAT TREASURE


J.C. CHOATE

EDITOR-IN-CHIEF


Jesus gave many parables to define and explain the kingdom or the church that was to be established. Two of these are very similar. Jesus said, "Again, the kingdom of heaven is like unto treasure hid in a field; the which when a man hath found, he hides, and for joy thereof goes and sells all that he hath, and buys that field. Again the kingdom of heaven is like unto a merchant man, seeking goodly pearls: Who, when he had found one pearl of great price, went and sold all that he had, and bought it" (Matthew 13:44-46).

In today's terminology, a parable would be classified as an illustration. It involves taking something earthly, something of a material nature, and drawing from it a spiritual lesson. In the two parables just quoted, Jesus spoke of the kingdom or the church being like a treasure hidden in a field. An earthly treasure is something very important, precious as silver, gold, or Jewels, something that is very expensive. In this case, the treasure is something that was hidden in a field and had gone unobserved. Others did not see it, or else when they saw it, they did not recognize what it was and the value of it, and therefore, they passed over it. But either by searching,or just casually coming across it, this particular person finds the treasure. Seeing it, and being aware of its great value, he hides it again and with joy he goes and sells all that he has so he can buy that field. Once the field is bought, the treasure

becomes his to deal with as he chooses.

The second parable is much like the first one, except in this case this man is looking for a pearl of great price. He is not simply looking for a pearl, just any pearl, but he wants a special pearl, one that is worth more than all the rest. He is a merchant, a businessman, and he knows what he is looking for. His search is rewarded with success. Once he finds the choice pearl, he goes and sells all that he has so that he can buy that pearl of great price. It is now his to do with it as he wishes. He can keep it, show it to others, or sell it and make a big profit.

Now, we are all familiar with such stories, of those who go out into the world and buy real estate and sell it for profit and become rich. Or it could be coming up with an oil well, buying a tract of timber and selling it, building a Wal-Mart and a Sam's, or a Microsoft, and other profitable ventures. Why is it that some succeed in these areas but most do not? Well, it is accroding to what you are looking for, the vision that you have, what you are willing to put into the search and the achievement. Bottom line, most people actually are pretty well satisfied with where they are and with what they have. They, therefore, seldom move a great deal, either up or down, and they seldom find any "treasure".

Spiritually, the kingdom, the church, God's truth is that treasure. It is out there in the world and always has been there. It is not just any church, some church, or one of the churches. If that is all one is interested in, he will never find the real treasure.

But consider the facts concerning the kingdom or the Lord's church, the one we read about in the Bible. Ever since it was established in Jerusalem by our Lord (Acts 2), it has existed somewhere in the world right on up to the present time, and it will continue to exist for all time and eternity (Luke 1:33 and 1 Corinthians 15:24).

In spite of that fact, and as clearly and distinctly as the chuch is described in the Scripture, the masses never find it. Why? Because the majority are not deeply interested, or they are not looking, and they would not


recognize it for what it is even if they did find it. The masses of humanity go in every direction, and look in every place, and remain blind to the real treasure, not wanting to accept it for what it is, being easily deceived, and ending up settling for a counterfeit treasure, -a church begun by men, governed by men, and living under promises no greater than their founders themselves can fulfill. Traditions of men and man made religion are the order of the day. What is called treasure is no treasure at all. The religion of men are not worth one's effort, devotion, and the great price that is paid for following them.

Jesus said, "Not every one that saith unto me, Lord, Lord, shall enter into the kingdom of heaven; but he that does the will of my Father which is in heaven. Many will say to me in that day, Lord, Lord, have we not prophesied in thy name? And in thy name have cast out devils? And in thy name done many wonderful works? And then will I profess unto them, I never knew you: depart from me, you that work iniquity" (Matthew 7:21-23).

Can we, today, find that great treasure of which Jesus spoke? We can if we will but look for it, if we will read and study God's word, with a deep and abiding love of the truth. It is that plain and simple. When the treasure is sincerely sought, found, and the value of it is recognized, the searcher will be willing to give up any and everything standing between him and the treasure, and he will be willing to do whatever is necessary to obey God and obtain treasure. He will be willing to believe in the Lord, repent of his sins, to confess Christ as the Son of God, and to be baptized to wash away his sins, to become a member of the Lord's church. No, he will not gripe, complain, and argue with the Lord or with anyone else about these matters. His attitude will be, "Lord , you command, and I will obey." Then when he has found that treasure and made it his own, he will want to keep the treasure by doing the Lord's bidding in all things. Will there be any rewards? Jesus said, "But seek you first the kingdom of God, and his righteousness; and all these things shall be added to you" (Matthew 6:33).

Just imagine finally having that greatest treasure: the kingdom, the church, the truth, resulting in a saved soul and the hope of eternal life! How wonderful to know that the owner of the treasure stands on the promises of God because he has done God's will. How wonderful to know that he is a member of the one church that Christ promised to build (Matthew 16:18), the one bride for which Christ died (Ephesians 5:25), the body of people of which He is Saviour (Ephesians 5:23), and the church for which He is coming back one day, to deliver it up to God where we shall ever be with the Lord. (1 Corinthins 15:23, 24).

What is your treasure? Have you found the treasure Jesus talked about? Have you made that treasure your own? You can, and must, if you want to have the treasure of eternal life.





# TRUTH HAS NO VOICE OF ITS OWN

*Byron Nichols*
**Managing Editor**

There is great value in truth. Surely truth is one of the greatest commodities in the world. Truth is so very important that Jesus identified Himself as the personification of it. The Lord said in John 14:6, "I am the way, and the truth, and the life: no one coms unto the Father, but by me." Solomon's wisdom led him to recognize the value of truth. He admonished, "Buy the truth, and sell it not..... (Proverbs 23:23). In spite of its remarkable value, truth becomes of no effect if it is not made known. Truth cannot speak for itself, it speaks in its own behalf, it cannot tell what it wants said, it cannot make itself known, it is dependent upon us to do these things for it.

"And you shall know the truth, and the truth shall make you free" (John 8:32). Notice that Jesus here said that freedom results from truth. Freedom is exceedingly important to every person in the whole world; thus truth is of the greatest importance.

The church has been charged with the responsibility of revealing the truth to others. Jesus commissioned us to preach the Gospel (the Truth) to the whole creation, making disciples and baptizing people in all nations (Matthew 28:18-20; Mark 16:15, 16). Jesus implored the Father in behalf of His disciples, "Sanctify them in the truth: Your word is truth" (John 17:17). If people are to be sanctified by the truth, God's Word, they must become aware of the truth. The truth must be

given a voice, and Christians are that voice.

In Ephesians 1:13 Paul calls that word of truth "the gospel of your salvation." Without having heard the word of truth those Ephesian Christians would not have had an opportunity for salvation. Christians are Christians because they have learned and obeyed the truth. Those who are not Christians are not Christians because they either have not had the truth made known to them, or they have rejected the truth.

David declared that he had not selfishly hidden God's truth, but he had made that truth known (Psalm 40:7-10). Can we, as God's children today, do anything less than that? Dare we allow God's truth to lie silently hidden in our church buildings, or even in our hearts, while the world plunges headlong into eternity without a saving knowledge of that truth? We must become truth's voice.


There is a growing number of people who believe that there is no such thing as truth that is absolute and unchanging. It is bewildering to think that such could possibly be the case, but there are even folks within the church who have yielded to this erroneous thinking. It is astounding to think that anyone who says he believes in God and believes the Bible could also believe that truth changes, that we really cannot know anything. The reason that this is so astounding is the fact that the Bible uses the word "know" and its related word forms literally hundreds of times. If truth is not absolute, if we cannot really know anything, surely we must totally reject the Bible, because if continually affirms that we can know many things, and that truth is absolute and unchanging.

Christians must stand for truth. We must be the voice of truth. We must be willing to live up to our commitment to stand with Jesus. Remember, He said that we are either for Him or against Him (Matthew 12:30). Someone has said, "He who stands for nothing will fall for anything." Surely that statement has some validity. It is our responsibility to stand with and for Jesus and truth.

While it is true that every

Christian is required to stand for and speak up for truth, this is especially so in the case of those who serve as elders in the church. God's people are facing greater struggles today than ever before in the entire lifetime of nearly all in the church. Please understand very clearly the situation is not hopeless. However, the welfare of the church depends largely upon those who are the elders, bishops, pastors, overseers. God's inspired Word has charged each of these men with the responsibility of "holding fast the faithful word as he has been taught, that he may be able, by sound doctrine, both to exhort and to convict those who contradict" (Titus 1:9). Elders, please lead us by your example in standing for truth and against error. Please lead us in being the voice of truth. Please also lead us in doing these things "in love" (Ephesians 4:15).

As great as truth is, it cannot speak for itself. Truth can save, but only if it is proclaimed by people. As God's children, we possess tremendous power, we possess the truth of God. However, we can diminish the power of the truth by not sharing it and declaring it. What a tragedy it will be if we do not become the voice of truth so that souls for whom Christ died can be saved!



# దేవుడు సజీవుడు

## (God Lives)

*- Otis Gatgewood*



పరమందొక దేవుడున్నాడు. అది మనకెట్లు తెలుసు? ఏలయనగ ఆయన సజీవుడై యున్నాడు! ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించుటకు దేవుడు మోషేను పంపినప్పుడు "నేను ఉన్నవాడను అనువాడనై యున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన ఉందుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను" (నిర్గ 3:14).

ఉన్నవాడను (I AM) అనునది ప్రస్తుతము ఉన్నా ఒక వ్యక్తి యొక్క ఏకవచనము. ఉందునను వాడనుటలో ఆయన ఎల్లప్పుడు ఉన్నవాడని యర్థము. ఇంకోమాటలో సజీవుడై ఎల్లవేళలా యున్న దేవుడు మోషేను ఇశ్రాయేలీయుల యొద్దకు పంపెను.

### సజీవుడైన దేవుడు

'సజీవుడైయున్న దేవుడు' అను

పదమును బైబిలు లేఖకులు తరుచు వినియోగించారు. దానియేలు జీవము గల దేవుని సేవకుడని పిలువబడెను (దానియే 6:20). అంటే కర్ర, రాయి, లోహముతో చేయబడి మృతమైన దేవుండ్లకు భిన్నమైన జీవము గల దేవుని సేవకుడు దానియేలు. రాజగుదర్యావేషు లోకమంతట నివసించు సకల జనులకును రాష్ట్రములకును ఆయా భాషలు మాటలాడు వారికిని ఈలాగు వ్రాయించెను: "నా రాజ్యము లోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణకుచుండ వలెను. ఆయనే జీవముగల దేవుడు. ఆయనే యుగయుగములుండు వాడు" (దాని 6:25-26). "జీవముగల తండ్రి నన్ను పంపెనని" యేసు చెప్పెను (యోహాను 6:57). యేసు "సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు" అని పేతురు ఒప్పుకొనెను (మత్త 16:16). ఆ గొప్ప సత్యముపై క్రీస్తు తన సంఘమును నిర్మింతునని చెప్పెను. క్రైస్తవులు విగ్రహములను (1 థెస్స1:9), నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు ప్రతిష్ఠించుకొనిన వారు (హెబ్రీ 9:14). మనము అస్థిరమైన ధనము నందు గాక జీవముగల దేవుని యందు నమ్మిక యుంచాలి (1 తిమో 6:17; 4:10). ఆయన యుగ యుగములు జీవించు దేవుడు (ద్వితీ 32:39).

## దేవుడొక వ్యక్తి

దేవుడు జీవముగలవాడు గనుక ఆయన స్పృహ (Conscious) కలిగిన వాడు. ఆయన జ్ఞానముగల వ్యక్తి. ఆయన ఇచ్ఛ, చిత్తము, నడవడి, ప్రేమ కలిగిన వాడు. అందువలన బైబిలు నందు ఆయన ప్రేమించునని (యోహాను 3:16), మాట్లాడునని (ఆదికా 3:9), ఆలోచించునని (యెషయా 55:8), ఆలకించునని (యెష 59:2), కృపగలవాడని (సంఖ్యా 14:18), దయగలవాడని (నిర్గమ 34:6), జాలిగలవాడని (లూకా 6:35) క్షమించువాడని (నిర్గ 34:7), మంచివాడని (మత్త 19:17) చదువుదుము. యివియు మిగతా దేవుని లక్షణములును ఆయన ఈ విశ్వము యొక్క మొత్తముకంటె అధికుడని, ఆయన ఒక మూర్తి (Entity) యని మనకు తెలియజేయుచున్నవి.

## దేవుడు మానవుడు కాడు

దేవుని యొక్క ఈ లక్షణముల వలన దేవుడు మానవుని వంటి ఒక వ్యక్తిగాని, గొప్పవాడని కొందరు భావిస్తారు. అయితే దేవుడు మానవుడా? లేక మానవుని వలె యున్నాడా? బైబిలు దేవుని వ్యక్తిగతనామ వాచకమగు ఆయన అని చెప్పుచున్నది, నిజమే అయితే దేవుడు పురుషుడా? అయనకు కేవలము పురుష లక్షణములే యున్నవా? స్త్రీ లక్షణములు కూడ దేవుని నుండే కలిగినవికావా? విలియం

న్యూటన్ క్లార్క్ అనునతడిట్లు వివరించాడు:

''దేవుని వ్యక్తిత్వము మానవుని వ్యక్తిత్వముకంటే సర్వోత్కృష్టమైనందున ఆయనను వర్ణించుటకు మన పద జాలములు సరిపోవు. గనుక మన కున్న భాషనే మనం వినియోగించాలి గాని అది అసంపూర్ణమైనదని మనం ఎరగాలి. అందువలన దేవుని గూర్చి మాట్లాడే టప్పుడు 'ఆయన' అనే నామ వాచకాన్ని వాడతాం. అయితే ఆయన అనేపదం సంపూర్ణంకాదు ఏలయనగా ఆయన అన్నప్పుడు దేవుని పురుషునిగా సంబోధించుచున్నాము. ఆయనను ఆయన అని సంబోధించక పోతే ఇంకేమని సంబోధించగలము? అయితే దేవుని యందు పురషత్వము, స్త్రీత్వము కూడా మిళితమై యున్నాయి. పురుష లక్షణము లెట్లో, స్త్రీ లక్షణములు కూడ అన్నీ ఆయన నుండే ఉద్భవించాయి. అన్నిరకాల మానవు లందరిలో యున్న సద్గుణాలన్నీ నిత్యుడైన దేవుని లక్షణాల ప్రతిరూపమే. ఆయన నెరుగుట యనగా ఆయన శక్తిని, శ్రేష్టమైన ఆయన పరిపూర్ణతను, ఏకత్వమును,అనంత మూర్తిని ఎరుగుటయే''.

దేవుడు పురుషుడే ఏలయనగా ఆయన మన తండ్రియని కొందరు వాదించ వచ్చును. అయితే "పరలోకములో పెండ్లి చేసికొనరు, పెండ్లి కియ్యబడరుగాని పరలోకమందున్న దూతల వలె యుందురని" క్రీస్తు చెప్పిన దానిని మనం గమనించాలి (మార్కు 12:25).

అయితే దూతలెట్లుంటారు? దూత లందరు రెక్కలు గల స్త్రీలవలె యున్నట్లు అందరు చిత్రీకరి స్తారు. గాని బైబిలులో స్త్రీగా యున్న దూతను గూర్చి మనం ఎక్కడా చదువము. సాధారణంగా దూత లందరు 'అతడు' అనే నామవాచ కంలో వర్ణించ బడ్డారు. అయితే స్త్రీ దూతలు లేరా? పరలోకంలో పెండ్లి పరమైన సంబంధా లుండవు గాని వారు దూతలవలె యుంటారని క్రీస్తు వివరించారు. ఇంకో మాటలో మన మెరిగినట్లు దూతలకు లింగములేదు. ఆత్మీయ సంబంధ ములలో పురుషుడని, స్త్రీ అని లేదని అపో.పౌలు వివరించాడు (గలతీ 3:28).

ఆత్మకు యెముకలును మాంసమును వుండవని యేసు వివరించారు (లూకా 24:39). అందువలన దేవుడు పురుషుడని మనం చెప్పజాలము. ఆయన మానవుడు కాదని సంఖ్యా 23:19లో చెప్పబడి యున్నది. ఆయన ఆత్మ గనుక ఆయనకు వ్యక్తిత్వము (Personality) లేదని తలంచితే అది న్యాయబద్ధ మైనదికాదు. ఆయన గురుత్వాకర్షణ శక్తి, న్యూక్లియర్ శక్తివలె వ్యక్తిత్వము లేనివాడు కాదు. ఆయన సర్వశక్తి మంతుడు, సర్వాంతర్యామి, అన్ని చోట్ల ఒకే సమయ మందుండువాడు.

## దేవుడు స్వరూపము, ఆకారము గలవాడు

దేవునికి రూపము ఆకారము కూడ యున్నది. యోహాను 5:37 ఆయన స్వరూపమును గూర్చి చెప్పుచున్నది. ఫిలిప్పీ 2:6 ఆయన ఆకారమును గూర్చి చెప్పుచున్నది. ఇట్టి సంగతులను గూర్చి మనం చదువునప్పుడు దేవునికి మానవుని వంటి ఆకారము, స్వరూపము వున్నదని వెంటనే మనం అనుకొంటాము. చూచునట్లు దేవునికి కన్నులున్నవి (ద్వితీ 11:12), వినునట్లు చెవులున్నవి. (యెష 59:1); ఆయన చేతులను గూర్చి (యెష 59:1), ముఖమునుగూర్చి (నిర్గ 33:20), వీపును గూర్చి (నిర్గ 33:23) మనం చదువుతాము. ఆయన తన సింహాసనము మీద ఆసీనుడై యున్నట్లు మనకు వర్ణించబడినది. "మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను" అని నిర్గమ 33:11 చెప్పుచున్నది. నిర్గమ 3వ అధ్యాయములో దేవుడు మోషేకు కనబడి నేరుగా అతనితో మాటలాడినట్లని పించు చున్నది, గాని దేవునితో కాదుగాని ఆయన దూతతో మోషే మాటలాడెను (అపొ.కా. 7:35).

మోషేకు కనబడి అతనితో మాట్లాడినది దేవుని దూతయేయని క్రొత్త నిబంధన విపులీకరించుచున్నది. "నలువది ఏండ్లయిన పిమ్మట సీనాయి పర్వతారణ్యమందు ఒక పొదలోని అగ్ని జ్వాలలలో ఒక దేవదూత అతని కగుపడెను" (అపొ.కా. 7:30). "సీనాయి పర్వతము మీద తనతో మాటలాడిన దేవదూతతోను మన పితరులతోను అరణ్యములోని సంఘమందు ఉండి మన కిచ్చుటకు జీవ వాక్యములను తీసికొనిన వాడితడే" యని అపొ.కా. 7:38 చెప్పుచున్నది.

## దేవుడు వ్యక్తిగతముగా మోషేకు అగుపడలేదు

దేవుడు మోషేకు నేరుగా అగుపడలేదని దిగువ లేఖనభాగముల వలన మనం రూఢిగా తెలిసికొనగలము:

"మీరు ఏ కాలమందైనను ఆయన స్వరము వినలేదు ఆయన స్వరూపము చూడలేదు" (యోహాను 5:37). "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు" (యోహాను 1:18). "సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడై యున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడ నేరడు" (1 తిమో 6:16). దేవుడు అదృశ్యుడని 1 తిమో 1:17 చెప్పు చున్నది.

## ఆత్మీయ శరీరములు వేరుగా యుండును

దేవుడు అదృశ్యుడే అయినను పాత నిబంధనలో దేవుని ప్రత్యక్షతలన్నీ దూతల

ద్వారా సంభవించినవే. అయినను దేవునికి స్వరూపము ఆకారము వున్నది. అంటే మానవునివలె ఆయన స్వరూపాకారములు స్థలాన్ని (Space) ఆక్రమించుకొనునని తలంచరాదు. ఆయన స్వరూపాకారములు మానవుని శరీరము వంటివి కాదు. దేవుని స్వరూపము, ఆకారము కలిగిన క్రీస్తు పరలోకమును విడిచి భూలోకమునకు వచ్చినపుడు, మనుష్య స్వరూపాకార ములను ధరించుకొనెను (ఫిలిప్పీ2:6). ఆయన భూమిమీద యున్నప్పుడు ఆయనకు రక్తమాంసములుగల శరీరముండెను (లూకా 24:39).

అయితే ఇకమీదట మనం ఆయనను శరీర రీతిగా ఎన్నడు ఎరుగము. అపొ. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "కావున ఇకమీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీర రీతిగా ఎరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము" (2 కొరింథీ 5:16). క్రీస్తుకు ఇప్పుడు ఆత్మీయ శరీరమున్నది. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "మన శరీరము ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మ సంబంధమైన శరీరము కూడ ఉన్నది" ( 1కొరింథీ 15:44). గనుక ఇప్పుడు క్రీస్తుకు మహిమాన్వితమైన ఆత్మీయ శరీరమున్నది. ఆయన "మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గల దానిగా మార్చునని" మనకు వాగ్దానము చేయబడి యున్నది. (ఫిలిప్పీ 3:21). దీనిని బట్టి మన ప్రస్తుత దీన శరీరములు భవిష్యత్తులో మనం కలిగి యుండే ఆత్మీయ శరీరముల లాంటివి కాదు, ఏలయనగా అవి మార్చబడును. 1 కొరింథీ 15:51-53లో ఇట్లు చెప్పబడి యున్నది:

"ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని, నిముషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పు నొందుదుము. బూరమ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొన వలసి యున్నది."

పునరుత్థానమైన తరువాత మనకెట్టి శరీరముండునో మనకు తెలియదు. "మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుమని" యోహాను వ్రాసాడు (1 యోహాను 3:2). పునరుత్థానములో మన ప్రస్తుత భౌతిక శరీరములు ప్రభువు యొక్క మహిమ శరీరమువలె మార్చబడును. అది ఎట్లుండునో మనకు తెలియదు గాని మన


ఆకారములు దేవుని ఆకారమువలె యుండును. ఏలయనగా క్రీస్తు లోకమునకు రాకముందు ఎట్టి మహిమను కలిగియుండెనో అట్టి మహిమతో ఆయన ఇప్పుడు మహిమ పరచబడి యున్నారు. (యోహాను 17:5; ఫిలిప్పీ 2:6). గనుక దేవునికి వ్యక్తిత్వమున్నది. రూపము ఆకారమున్నది. అవి మానవ రూపము, ఆకారముల వంటివి కాదు.

## దేవుడు సర్వాంతర్యామి

దేవుడు సర్వాంతర్యామియే యైనను ఆయనకు స్వరూపాకారములున్నందున, స్థానికుడెట్లు కాగలడు? మానవుడు దీనిని గ్రహించుకొనుట కష్టమే గాని, దీనిని కొంత మట్టుకు వివరించుటకు వెలుగును ఉదాహరణగా మనం వినియోగించ వచ్చును. "వెలుగు నివసించు చోటునకు పోవు మార్గమేది?" యని దేవుడు యోబును ప్రశ్నించారు (యోబు 38:19). యోబు దీనికి జవాబియ్య లేకపోయాడు. నేటివరకును మానవుడు దీనికి జవాబీయ లేకున్నాడు. సూర్యుడు వెలుగున కాధారమని మనం సూచిస్తాము. అయితే సూర్యుడొక్కడే వెలుగున కాధారము కాదు. సూర్యుడు ఇక్కడ భూమి మీదను, విశ్వంలోను తన కాంతిని ప్రసరింప జేయుచున్నాడు.


అదే విధముగా దేవునికి ఒక స్వరూపము ఆకారము వున్నది. పరలోకంలో ఆయనకు ఒక సింహాసనమున్నది. అయినను దేవుడు అక్కడికే, ఒక్కచోటుకే పరిమితికాలేదు. దేవుడు ఏదో ఒక స్థలమందు వుంటాడను కొనేవారికి "దేవుడు ఆత్మయై యున్నాడని" యేసు చెప్పెను (యోహాను 4:24).

**– ఓటిస్ గేట్వుడ్**



# సిలువ యొక్క శక్తి
## (The Power of the Cross)

*-Bill Nicks*



క్రీస్తు యొక్క సిలువ అనేకులకు అభ్యంతరముగాను అడ్డుబండగాను యున్నది. (1పేతురు 2:8; 1 కొరింథీ 1:23). "సిలువ మీద వ్రేలాడదీయబడిన వాడు రక్షకుడెట్లవుతాడు?'' అని యూదులు ప్రశ్నిస్తారు (ద్వితీ 21:23; గలతీ 3:13). ''రోమీయుల వలన సిలువ మరణశిక్ష విధించిన బడిన వానిని దేవుడని ఎట్లారాధిస్తారు?'' అని అన్యజనులు ప్రశ్నిస్తారు. ఈ రీతిగా యేసుక్రీస్తును యూదులు, అన్యులుకూడ నిరాకరిస్తారు. ''ఎందుకనగా మన మాయన యందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" అని పౌలు ఆలోచన చెబుతున్నాడు (2 కొరింథీ 5:21).

'సిలువ' అనే మాట యేసు వలన ప్రపంచ ప్రఖ్యాతిగాంచి యున్నది. అది మానవుని అజ్ఞానమునకు పాపముకు గురుతుగా యున్నది. అనాడున్నట్టి పాలకులు, అధిపతులు ఆయన ఎవరో ఎరిగియుంటే ఆయనను సిలువవేసి యుండక పోదురు (అపో.కా. 3:17; 1 కొరింథీ 2:8). బుద్ధిపూర్వకమైన అజ్ఞానము వలన క్రీస్తు సిలువ వేయబడినను, అది దేవుని కృప, ప్రేమలకు సూచన యాయెను (రోమా 5:8).

## సిలువ విపరీతముగా యున్నది

-అది చరిత్రలో జరిగిన ఘోరమైన విషాదము. అయినను అది ఆశ్చర్య కరము.

-అది గొప్ప విచారకర సంఘటన, అయినను అది గొప్ప సంతోషకర సంఘటన.

-అదిసాతానుయొక్క గొప్ప విజయము, క్రీస్తుయొక్క అపజయము.

అది సాతాను యొక్క ఘోర అప జయము అయినను క్రీస్తుయొక్క మహిమ గల విజయము.

-ఓడిపోవుట వలన క్రీస్తు జయించెను, అప్పగించుకొని విజేయు డయ్యెను.

-దేవుని న్యాయము పాపముకు శరీరములో శిక్ష విధించెను గాని ఆయన కృప పాపమును క్షమించెను.

-మానవ దృక్పధములో అది వెర్రితనము గాని అది దేవుని గొప్ప జ్ఞానము యొక్క బయల్పాటు (గలతీ 6:14, 2:20).

'రక్తము' అను మాట గౌరవనీయ మైనది కాదని ఒక ఆధునిక బోధకు డన్నాడు. గనుక వారి పాటల న్నిటిలో నుండి రక్తమను మాటను కొట్టివేసారు! రక్తములో విమోచన శక్తి ఏమైనా యున్నదని వారను కొనలేదు. ఒకాయన ఇట్లన్నారు; "నేను రక్తమును గూర్చి సిగ్గుపడను. నాతల్లి మమ్మును రక్షించ డానికి రైలులో నుండి బయటకు త్రోసేసింది గాని ఆ రైలు ప్రమాదములో తన రక్తము చిందించింది".

"వెండి బంగారముల వంటి క్షయ మైన వస్తువుల చేత మీరు విమోచింప బడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరి" (1 పేతురు 1:18-19). క్రీస్తు రక్తములో శక్తియున్నది. నాకది తెలుసు! ఎందుకనగా బైబిలు అట్లు చెప్పుచున్నది. అది చాల విపు లముగా బయలు పరచబడిన గొప్ప వాస్తవము (మత్త 26:28; 20:28; అపో.కా. 2:38; హెబ్రీ 2:9). జంతువుల రక్తము విమోచింప లేదు (హెబ్రీ 9:26; 10:1-4). ఎంత క్రూరుడైన మనుష్యు డైనను సరే క్రీస్తు రక్తములో యున్న శక్తివలన రక్షింప బడగలడు (కొలస్స 1:20-22; ఎఫెసీ 2:3-6).

మన ప్రభువు యొక్క మరణము అకస్మాత్తుగా జరుగలేదు. దానిని గూర్చి ముందుగనే తెలియ జేయబడెను. పస్కా బలిలో అది చిత్రీకరించబడెను (నిర్గమ 12; యోహాను 1:29; యెషయా 53:7-12; మత్తయి 8:17; అపో.కా. 8:32).

ఆయన మరణము దిగువ సంగతులను సాధించెను

1. ఆయన తన రాజ్యమైన సంఘమును స్వరక్తమిచ్చికొనెను (అపొ.కా. 20:28).

2. ఆయన యూదులను అన్యులను ఏకము చేసెను, సమాధానపరచెను (ఎఫెసీ 2:16).

3. ఆయన పాత నిబంధనను కొట్టివేసి క్రొత్త నిబంధనను స్థిరపరచెను (హెబ్రీ 9:15-17; మత్త 26:28; హెబ్రీ 13:20).

4. ఆయన సాతాను శక్తిని నాశనము చేసెను (హెబ్రీ 2:14; 1 యోహాను 3:8).


5. ఆయన పాప పరిహారము గావించెను (1 యోహాను 2:1; 4:10).

6. మరణము యొక్క భయము గల వారందరినీ దానినుండి విడిపించెను (హెబ్రీ 2:15).

రక్షణ అందరికీ అనుగ్రహించబడెను, గాని కొందరు నిరాకరించుటవలన, నిర్లక్ష్యము చేయుటవలన ఈ గొప్ప రక్షణను అందరు పొందలేరు. నయమాను వలె అనేకులు దురభిమాన ద్వేషమును కలిగియున్నారు (2 రాజులు 5:1-14). అందరు రక్షింపబడాలని దేవుడు కోరుచున్నారు. (2 పేతురు 3:9). అయితే వారు ఇరుకును, సంకుచితమునైన ద్వారములో ప్రవేశించాలి (మత్తయి 7:13).

మనము దేవుని సంతోషపరచాలంటే మనము చేయునదంతా సిలువను కేంద్రముగా చేసికొనియుండాలి. మనం మనసొంత మార్గము నెంచుకొనరాదు, మన యిష్ట ప్రకారము నడువరాదు. "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను. నాద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" అని యేసు చెప్పెను (యోహాను 14:6). సిలువ మార్గమే క్రీస్తు మార్గము!

-బిల్ నిక్స్



# దేవుని వాక్యము
## (God's Word)

*-Jerry Jenkins*

చాల శక్తివంతమైన దూరదర్శినులు ఇప్పుడున్నాయి. అయితే భూమికి సమీపముగా యున్న నక్షత్రము నుండి భూమిని చూపించగలిగే దూరదర్శిని మాత్రం ఇంకా తయారు చేయబడలేదు. అయితే భూమిని మాత్రమే కాదు, దానిని మించి చూడగలిగే యంత్రము ఒకటి యున్నది. అది ఎంత ప్రత్యేకమైనదంటే దానివలన మానవుడు గతాన్ని మాత్రమే గాక భవిష్యత్తును కూడ చూడగలుగును. మానవుడు వర్తమాన భూత భవిష్యత్కాలములు చూడగల్గునట్లు చేయగల పరికరమే దేవుని వాక్యము, బైబిలు గ్రంథము. దేవుని వాక్యము ద్వారా దేవుడు సృజించిన లోకమును దానిలోని జీవరాసులను చూడగలము (హెబ్రీ 11:3). ఆయన ప్రేమను కనుగొనగలము (యోహాను 3:16) మరియు మన పాపముల నిమిత్తమై మరణించిన రక్షకుని కనుగొనగలము (రోమా 5:6-11).

కొందరు బహుధనవంతులైన బంధువులను కలిగియున్నారు. వారు తమ బంధువులకు కోట్లాది రూపాయల సంపత్తును స్వాస్థ్యముగా ఇయ్యగలరు. అయితే రక్షింపబడిన వారిలోగల స్వాస్థమును ఏ మానవుడు ఇయ్యలేడు. దేవుని వాక్యము ఒక్కటి మాత్రమే దానిని చేయగలదు. మనము సువార్తకులోబడి వాక్య ప్రకారము నడుచుకొంటే అది సాధ్యమే (అపో.కా. 20:32).


అందువలననే ఇశ్రాయేలీయుల మధుర గాయకుడైన దావీదు ఇట్లు వ్రాసాడు: "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను. వేలకొలది వెండి బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మ శాస్త్రము నాకు మేలాయెను" (కీర్తన 119:71), మరల "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (కీర్తన 119:97)

-జెర్రీ జెంకిన్స్



# దేవునిని ఆయన అధికారమును గౌరవించుట
## (Respecting God And His Authority

*Maxie B.Boren*



దేవునిని ఆయన అధికారమును గౌరవించాలని తరుచు మనకు లేఖనాలలో బోధింపబడి యున్నది. మనం దేవుని వాక్యాన్ని చులకన చేయరాదు. ఆయన చేయమని చెప్పినది చేయాలి. ఆయన చెప్పినదానిని మించి చేయరాదు. ఆయన హెచ్చరికలు అతిక్రమించ కూడదు. కొన్ని ఉదాహరణలను గమనించుదాము.

### నోవహు, అతని ఓడ

దేవుడు నోవహును ఒక ఓడ నిర్మించుమని చెప్పెను. దాని పొడవు వెడల్పులు, నమూనా, అది ఏ కరత్రో చేయబడాలో వగయిరా అన్ని ఆయన నోవహుకు తెలియ జేసెను. దేవుడు చెప్పినట్లు యావత్తు అతడు చేసెను (ఆదికా 6:5-22; హెబ్రీ 11:6-7). ఈ విషయంలో లేఖనములను సంశయింప వలసిన కారణమేమైనా యున్నదా? దేవుడు ఈ లోకానికంతటికి హెచ్చరికల నిచ్చు అధికారము తప్పక కలిగి యున్నాడు. మానవవుడైతే ఆయన మాటలయందు విశ్వాసముంచి ఆయనకు లోబడే బాధ్యత కలిగియున్నాడు. నోవహు నిర్మించిన ఓడ సందర్భములో యిది తేటతెల్లమగు చున్నది. ఏమి చేయాలో దేవుడు నోవహుకు తెలియ

జేసారు, విశ్వాసము ద్వారా నోవహు దానినట్లే చేసాడు. ఈ రీతిగా జలప్రళయములో నశించి పోకుండా నోవహు మరణమునుండి రక్షింపబడ్డాడు. అయితే నోవహు దేవుని విశ్వసించకుండా, ఓడను నిర్మించకుండా యుంటే? అందరి వలె అతడును జలప్రళయములో నశించి పోయేవాడు కాదా? ఖచ్చితముగా అవును! (ఆదికా 7:21-23 గమనించుము).

### నాదాబు, అబీహుల సంఘటన

అహరోను యొక్క ఇద్దరు కుమారులు దేవునికి బలి అర్పించే సమయములో తమ యిష్టానుసారముగా ప్రవర్తించి దేవుడు ఆజ్ఞాపింపని వేరొక చోటనుండి అగ్నిని ఆయన సన్నిధికి తెచ్చిరి. అది దేవుడు ఆజ్ఞాపింపనిది, వేరొకటిది. వారు దేవుని హెచ్చరికలను మించి ప్రవర్తించారు, దేవుని ఘనపరచలేదు. అందు వలన దేవుని సన్నిధినుండి అగ్ని బయలు దేరి వారినికాల్చివేసెను (లేవీ 10:1-2). "పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగునిమిత్తము వ్రాయ బడినవి" అని అపో. పౌలు చెప్పు చున్నాడు (రోమా 15:4). దాని నుండి మనమేమి నేర్చుకోవాలి?

ఇశ్రాయేలీయులకు, యెహోషువాకు దేవుడు యెరికో పట్టణము నను గ్రహించెను. అయితే అది వారాయన మాటలను విశ్వసించి దాని ప్రకారము చేయువలెనను దానిపై ఆధారపడి యుండెను (యెహోషువ 6,7 అధ్యా. చదువుము). ఆ సంఘటనలో దేవుడిచ్చిన హెచ్చరికలు యెహోషువకు గాని, అతని సైన్యములో యున్నవారికి గాని యుక్తమైనవిగా తోచకపోవును. యెరికో పట్టణమును పట్టుకొనుటకు వారు ఎన్నడు అట్టి ప్రణాళికలు వేసి యుండక పోవచ్చును. అయితే యెహోషువయు, ఇశ్రాయేలీ యులును ఆయన మాటలను గౌరవించుదురో లేదోయని దేవుడు తలంచియుండ వచ్చును. ఆయన మాటలకు వారు లోబడినప్పుడు, దేవుడు తన వాగ్దాన మును నెరవేర్చి యెరికోపై విజయము నిచ్చి, ఆ పట్టణమును దేవుడు వారికను గ్రహించెను.

వారు దేవుని ఆజ్ఞను హేళన చేసి ఆయన మాటలకు లోబడకుండా యుండుటకు నిశ్చయించి యుంటే? దేవుడా పట్టణమును వారి చేతికి అప్పగించియుండునా? దీనిని గూర్చి బైబిలు ఇట్లు చెప్పుచున్నది: "విశ్వాసమును బట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను" (హెబ్రీ 11:30).

### కుష్ఠరోగియైన నయమాను

కుష్ఠరోగియైన నయమాను దేవుని శక్తిని బట్టి స్వస్థపరచబడెను. ప్రవక్తయైన ఎలీషాద్వారా చెప్పబడిన మాటలకు


అతడు లోబడినప్పుడే అతడు బాగు పడెను. 2 రాజులు 5:1-15 వరకు జాగ్రత్తగా చదువుము. నయమాను ప్రవక్త మాట వినక, లోబడ నొల్లక యుండి యుంటే? దేవుడతని కుష్టురోగమును బాగుచేసి యుండునా? దీని జవాబును మనందరము ఎరిగినదే.

క్రైస్తవ్యము దగ్గరకు వచ్చేసరికి దేవుడు సమస్తాధికారమును క్రీస్తుకు అనుగ్ర హించెనని క్రొత్త నిబంధన బోధించు చున్నది. (మత్తయి 28:18; ఎఫెసీ 1:20-23). యేసు ప్రభువు తన శిష్యుల కిట్లు ఆజ్ఞాపించారు: "మీరు సర్వ లోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్షవిధించబడును" (మార్కు 16:15-16). క్రీస్తుకు సమస్తాధికారము వున్నదని గుర్తుంచు కొనుము. రక్షణ విషయమైన షరతులను ఆయన చాల విపులము బోధించెను. ఒకడు విశ్వసించాలి, ఆయన మాటలకు లోబడుచు బాప్తిస్మము పొందాలి. దీనిని గ్రహించుకొనుట కష్టమా?

క్రైస్తవులకు ఈ సూత్రము సమానమే. దేవుని యందలి మన విశ్వాసము బలముగా యుండాలి (హెబ్రీ 11:6). మన నడతను సరిచేయునట్లు ఆయన యందు నమ్మిక యుంచాలి. (యిర్మియా 10:23; సామెతలు 3:5,6; లూకా 5:4,5), తన వాక్యము ద్వారా ఆయన మనలను నడిపించు చుండగా ఆయనకు లోబడి యుండాలి. కొనసాగు చున్న విశ్వాసము, కొనసాగు చున్న విధేయతలు పదే పదే మనకు లేఖ నములలో బోధింప బడుచున్నవి. (అపో. కా. 27:25; 1 పేతురు 1:14).

బాలుడైన సమూయేలు మాటలనే మనము అనుకరించవలెను: "నీ దాసుడు ఆలకించుచున్నాడు, ఆజ్ఞ యిమ్ము" (1 సమూ3:9). "నాచిత్తము కాదు, ప్రభువా నీ చిత్తమే సిద్ధించును గాక!" యని యేసు వలె ప్రార్థింతము (మత్తయి 26:2).

-మేక్సీ బోరెన్



# విశ్వాస ప్రమాణము ఒక్కటే
## (There is only one Creed)

*- Gary C.Hampton*

క్రీడ్ అనే ఇంగ్లీషు పదము క్రెజో అను లాటిన్ పదమునుండి ఉద్భవించినది. అనగా "నేను నమ్ముచున్నాను" అని యర్థము. విశ్వాస ప్రమాణమనగా 'మత సంబంధమైన విశ్వాస ప్రకటన' యని వెబ్‌స్టర్ నిర్వచించాడు.

దీనిని బట్టి ఏదైనా మతసంబంధమైన విశ్వాసము గల ప్రతివాడు విశ్వాస ప్రమాణము కలిగియున్నాడని చెప్ప వచ్చును. ఈ ప్రకటన ఒక మనుష్యుని నుండి గాని, లేక ఆ మత సమాజము నుండిగాని ఉద్భవించును. దానిని విశ్వాసప్రమాణము, విశ్వాస నియమా వళి, కేటకిజమ్ లేక ప్రేయర్ బుక్ అని రకరకాలుగా చెబుతుయుంటారు. అయితే దేవునికి ఆమోదమైన విశ్వాస ప్రమాణము ఒకే ఒక్కటి యున్నది. అదే బైబిలు. ఏలయనగా బైబిలు దేవునినుండి కలిగినది (2తిమో 3:16, 17).

దేవుని యొక్క వక్తగా యేసునేడు న్నారు (హెబ్రీ 1:1-2). రూపాంతర కొండపై మోషే ఏలియాలు యేసుకు కనబడిరి. మోషే ధర్మశాస్త్రముకు, ఏలియా ప్రవక్తలకు ప్రతినిధులైయుండగా యేసు క్రీస్తు క్రొత్త నిబంధనకు కర్తయై యున్నారు. వారు ప్రత్యక్షమైన సందర్భములో పేతురు ఆ ముగ్గురుని ఘనపరచు నిమిత్తము ఒక్కొక్కనికి ఒక పర్ణశాల కట్టుదుమని చెప్పాడు. అయితే గొప్ప మేఘములోనుండి దేవుడిట్లు పలికారు: "ఈయన నా ప్రియకుమా రుడు, ఈయన యందు నేనానందించు చున్నాను; ఈయన మాట వినుడి" (మత్తయి 17:1-5).

యేసు దేవుని చిత్త ప్రకారము చలించారు, దేవుడు చెప్పుమన్న మాట లను ఆయన పలికారు (యోహాను 12:44-50). తాను పరమున కారోహణ మైనప్పుడు తన శిష్యులకు ఆయన మాటలను జ్ఞాపకము చేయునట్లు పరిశుద్ధాత్ముని పంపెదనని వాగ్దానము చేసెను. ఆయాత్మ అన్ని విషయము లలోను వారిని సర్వసత్యము లోనికి నడిపించును. యేసు బోధించిన విషయములను వారికి జ్ఞాపకము చేయును (యోహాను 16:7-14). అందువలన అపొస్తలులు దేవుని చిత్త ప్రకారము బోధించిరి మరియు అద్భుతముల ద్వారా ఆ వర్తమానమును స్థిరపరచిరి. అయన వారి ద్వారా పని చేసెను (హెబ్రీ 2:3-4).

పరిశుద్ధాత్మ వారిని సర్వ సత్యము లోనికి నడిపించునని యేసు వారికి వాగ్దానము చేసెను (యోహాను 16:13). యిది ఆత్మ జరిగించెను. అందువలన "పరిశుద్ధులకు అప్పగింప బడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని" యూదా ఆదిమ క్రైస్తవులను హెచ్చరించెను (యూదా:3). దేవుడు జీవముకు, భక్తికి కావలసిన వాటన్నిటిని మనకు దయ చేసెనని పేతురు వారికి జ్ఞాపకము చేసెను (2 పేతురు 3:1).

తిమోతి తన తల్లియు, అవ్వయు నేర్పిన లేఖనముల యందు కొనసాగ వలెనని పౌలు అతని హెచ్చరించాడు. లేఖనములు దైవావేశములని, దైవజనుని ప్రతి సత్కార్యమునకు అవి సిద్ధపరచునని అతడు తిమోతికి తెలియజేసాడు (2 తిమో 3:14-17). ఇప్పటి వరకు లభించిన దానిని బట్టియే క్రమముగా నడుచుకొనవలెనని పౌలు ఫిలిప్పయిలోని క్రైస్తవులను హెచ్చరించాడు (ఫిలిప్పీ 3:16). ఈ నియమమే వారిని నూతన సృష్టిగా చేసెనని అతడు గలతీయులకు తెలియజేసాడు (గలతీ 6:15,16). గనుక మనము అనుసరింప వలసిన నియమము, క్రీస్తు నియమము. అది నూతన సృష్టి గావించును (ఎఫెసీ 2:13-15; 2 కొరింథీ 5:17; రోమా 8:12).

"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1 పేతురు 4:16). "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను" అని పేతురు చెప్పిన మాటలను అందరు గౌరవించాలి (1 పేతురు 4:11). అపొస్తలుల ద్వారా ప్రకటింపబడిన సువార్త గాక వేరొక సువార్తను అపొస్తలులైనను, దేవదూతయైనను ప్రకటిస్తే శాపగ్రస్తుడవునుగాకయని పౌలు చెప్పాడు (గలతీ 1:6-9).

అందువలన మానవ కల్పిత ప్రమాణ పుస్తకములు అనవుసరము, సరిగదా ప్రమాదకరము. వారు దేవుని వాక్యముకు కలిపితే, ఆ ప్రమాణాల్లో దేవుని వాక్యము కంటే ఎక్కువ యుంటాది. దానినుండి తీసివేస్తే వాటిలో దేవుని వాక్యము కంటే తక్కువ యుంటాది. ఏ రీతిగా చూచినా, అవి వేరొక సువార్తయై ప్రమాద కరమగును. బైబిలులో యున్నదే మా ప్రమాణ పుస్తకములో యున్నదని వాదిస్తే, మనకు బైబిలు వున్నది. అదిచాలు.

దేవుడు మననుండి యేమి కోరుచున్నారో తెలిసికొనుటకు లేఖనములను పరిశోధించుడి. బైబిలు ఒక్కటి మాత్రమే మన విశ్వాస ప్రమాణము!

-గేరీ హేంప్టన్

# ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు
## (Fearfully and Wonderfully Made)

*-J.R. Vaughn*

మానవులు ఏమి చేసినా, గొప్ప యంత్రములు గాని, రాకెట్లు గాని, రోదసీ యాత్ర వాహనములు గాని లోపములు లేనివి కావు. అందువలన ఒక్కోసారి ప్రమాదములు, ప్రాణనష్టము సంభవిస్తు యుంటాది. గాని దేవుడు మానవుని చేసినప్పుడు ఆయన ఏ లోపములేకుండా వానిని సృజించారు. మానవుని శరీరము ఎన్ని ఒడిదుడుకులకు, ఒత్తిళ్ళకు లోనైనా అది పనిచేస్తూనే యుంటాది. నీకు యుక్త వయస్సు వచ్చియుండి, నీవు 65-70 కిలోల బరువున్నట్లయితే, నీశరీరము దిగువ రీతిగా పనిచేయును: 24 గంటల కాలములో నీ గుండె 1,03,689 సార్లు కొట్టుకొనును. నీ రక్తము 168, 000,000 మైళ్లు ప్రసరించి యుండును. నీవు 23,040 సార్లు ఊపిరి పీల్చు కొందువు. 438 ఘనపుటడుగుల ఆక్సిజన్‌ను పీల్చియుందువు. 3.25 పౌండ్ల ఆహారమును సేవించుదువు. 2.9 లీటర్ల నీళ్లు త్రాగి యుందువు. 7.8 పౌండ్ల మురికి విసర్జించుదువు. 17.16 ఔన్సుల చెమట కార్చి యుందువు. 2.6 ఎఫ్ డిగ్రీల ఉష్ణోగ్రతను కల్పించి యుందువు. తదుపరి 4,800 మాటలను పలికి యుందువు.

750 కండరాలను కదిపి యుందువు. నీ గోళ్ళు 0.00046 అంగుళములు పెరిగి యుండును. నీ వెంట్రుకలు 0.17414 అంగుళములు పెరిగి యుండును. మరియు నీ మెదడులో 7000 కణములకు పని చెప్పియుందువు.


అందువలననే కీర్తనకారుడు ఇట్లు చెప్పాడు: "నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును ఆశ్చర్య మును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసి యున్నది" (కీర్తన 139:14).

-జె.ఆర్. వాగన్



# మూడు రక్షణలు
## ( 3 Salvations)

*-Basil Overton*



ఒకడు రక్షింపబడిన తరువాత అతడు మరెన్నడు నశింపకుండునట్లు రక్షింప బడునని కొందరు తలంచెదరు. అయితే క్రొత్త నిబంధన 3 రక్షణలను గూర్చి చెప్పుచున్నది.

**1. ఒకడు తన గత పాపములనుండి రక్షించబడును:**

ఒక మనుష్యుడు విశ్వాసమును బట్టి దేవుడు కోరినది చేసినప్పుడు అతడు తన గత పాపములనుండి రక్షించబడును. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును; నమ్మని వానికి శిక్ష విధించబడునని" చెప్పినప్పుడు యేసు ఈ రక్షణను గూర్చియే పలికెను (మార్కు 16:16). పెంతెకోస్తు దినమున విశ్వాసులకు పరిశుద్ధాత్ముడు, "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము యేసునామమున బాప్తిస్మము పొందుడి" అని చెప్పినపుడు వాగ్దానము చేయబడిన రక్షణ అదియే (అపో.కా. 2:38). సౌలుకు"నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని" చెప్పబడినప్పుడు వాగ్దానము చేయబడిన రక్షణ అదియే (అపో.కా.22:16). ఇట్లు ఒకడు తన గత పాపములనుండి రక్షింపబడినప్పుడు

క్రైస్తవుడగును. అయితే క్రైస్తవుడయిన తరువాతకూడా అతడు పాపమునకు లోనుకావచ్చును.

## ౨. దేవునిబిడ్డ పాపము చేసినప్పుడు:

క్రైస్తవుడైన తరువాత పాపముచేస్తే అతడు తన పాపము విషయమై పరలోకమందున్న తండ్రిని క్షమాపణ నడుగవలెను. ఇవ్విధముగా క్రైస్తవుడయిన తరువాత గారడీవాడైన సీమోను పాపము చేయగా అతడు మారుమనస్సుపొంది ప్రభువును క్షమాపణ వేడుకొనవలెనని హెచ్చరింప బడెను. (అపో.కా. 8:22). క్రైస్తవులను గూర్చి క్రొత్త నిబంధన ఇట్లు చెప్పుచున్నది. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులుగా చేయును" (1 యోహాను 1:9). కొందరు బోధకులు రక్షింపబడని పాపికి ఈ మాటలు చెప్పి తన పాపములను ఒప్పుకోవాలని చెప్పుదురు. ఆయితే ఈ లేఖన భాగము క్రైస్తవేతరులకు గాక క్రైస్తవులకు వర్తించును. క్రైస్తవేతరుడైన పాపి వాక్యమును వినవలెను (రోమా 10:17), యేసు దేవుని కుమారుడని నమ్మవలెను (యోహాను 8:24), తన పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను (అపో.కా. 2:38), యేసు నందలి విశ్వాసమును ఒప్పుకొనవలెను (మత్తయి 10:32), పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (మార్కు 16:16). అయితే దేవుని బిడ్డయైన వాడు సత్యమునుండి తొలగిపోయిన యెడల అతడు మారుమనస్సు పొంది, ప్రభువు తట్టు తిరిగి క్షమాపణ కొరకు దేవుని వేడుకొనవలెను. "నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యములో నుండి తొలగిపోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్లించు వాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసి కొనవలెను" (యాకోబు 5:19-20).

## ౩.యేసు ఇట్లు చెప్పెను:

"అంతమువరకు సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10:22). రక్షింపబడి పరలోకము చేరుకొనుట మూడవ రక్షణయై యున్నది. "అందు వలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తుయొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును" (2 పేతురు 1:10-11).

–బేసిల్ ఓవర్టన్

# బాప్తిస్మము
# (Baptism)

*-Roger Dickson*



బాప్తిస్మము అను మాట క్రొత్త నిబంధనలో వందమారులకు పైగా వినియోగించబడినది. మొదటి శతాబ్ధములో వేలకొలది ప్రజలు బాప్మిస్మము పొందిరి. దేవునితో మనకుగల నిబంధన సంబంధములో ఈ అంశము చాల ప్రాముఖ్యమైనది.

'బాప్టిజో' అను గ్రీకు పదమును ఉన్నది ఉన్నట్లుగానే 'బాప్తిస్మము' అని అనువాదము చేయబడినది. బాప్తిస్మము అను పదముకు ముంచుట, నింపుట, పూర్తిగా ముంచుట యని అర్ధము. అందువలన బైబిలులో బాప్తిస్మమును ఎల్లప్పుడు ముంచుటగానే గ్రహించు కొనవలెను. మొదటి శతాబ్ధములో ప్రజలు బాప్తిస్మము పొందినప్పుడు వారు విస్తారమైన నీళ్ళలో ముంచబడిరి (యోహాను 3:28).

క్రొత్త నిబంధన అనువదించబడిన మొదటి దినాల్లో బాప్టిజో అనుమాటను అనువదించనందున, నేడు అనేక గుంపులవారు చిలకరింపు, కుమ్మరింపు

జరిగించి దానిని బాప్తిస్మము అనుచున్నారు. వారు పసిపిల్లలనుగాని, పెద్దవారినిగాని చిలకరించి, దానిని బాప్తిస్మమని వారికి తెలియజేసి, ఆ చిలకరింపును దేవుడంగీకరిస్తాడని వారనుకొందురు. అట్లు చేయుటలో ఆ వ్యక్తి బాప్తిస్మము పొందక పోయినను అతడు బాప్తిస్మము పొంది యున్నాడని తలంతురు. యిది నేడున్న అనేక మతశాఖలలో ప్రబలియున్న దురదృష్టకర ప్రయత్నము.

### ఒకే ఒక్క బాప్తిస్మము

క్రొత్త నిబంధన యంతటిలోను 6 రకములైన బాప్తిస్మము తెలియజేయ బడినది. "యోహాను యిచ్చిన ముంచడము మారుమనస్సు నిమిత్తమైన బాప్తిస్మము (మత్తయి 3:11), 2). నాయకత్వ బాధ్యతలు స్వీకరించుటలో ముంచడము (మత్త 20:22,23), 3) పరిశుద్ధాత్మలో ముంచడము (మత్త 3:11; అపొ.కా. 1:5;). 4). అగ్నిలో బాప్తిస్మము (మత్తయి 3:11). 5) ఇశ్రాయేలీయులు మేఘములో నింపబడుట (1 కొరింథీ 10:1,2) 6) నీటిలో పాపక్షమాపణ నిమిత్తముంచ బడుట (అపొ.కా. 2:38).


పౌలు ఎఫెసీయులకు క్రీ॥శ॥ 62లో పత్రిక వ్రాయునపుడు అప్పటికి ఒకే ఒక్క బాప్తిస్మమున్నదని వక్కాణించాడు (ఎఫెసీ 4:5), నేడు మనము ఆచరించు చున్న పాపక్షమాపణ కొరకు నీటిలో ప్రజలను ముంచుట, దీనికే మనము లోబడవలెను. దానిలోనే ప్రయోజనమున్నది.

– రోజర్ డిక్సన్

> " పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఎలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోకిని బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేపబడెనో అలాగే మనమునూ నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వల్ల మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతి పెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఐక్యముగలవారమై యుందుము". (రోమా 6:2-5).

# నోవహు నుండి ఒక పాఠము
## (A Lesson from Noah)

*-Joshua Gootam*



దేవుడు భూమిమీద నరులను చేసిన తరువాత వారు భూమిమీద విస్తరింప నారంభించిరి. కొద్ది కాలములోనే వారు అక్రమముతో నిండినవారైరి. నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడూ కేవలము చెడ్డదనియు యెహోవా చూచి వారు భూమిమీద నుండకుండ గొప్ప జలప్రళయముద్వారా ఆయన తుడిచివేయ నిశ్చయించుకొనెను. అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందిన వాడాయెను.

### జల ప్రళయము

దేవుడు నోవహుతో–సమస్త శరీరుల మూలముగా భూమి బలత్కారముతో నిండి యున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చి యున్నది; ఇదిగో వారిని భూమితోకూడ నాశనము చేయుదును. చితిసారకపు మ్రానుతో నీకొరకు ఓడను చేసికొనుము. నీవును నీతోకూడ నీ కుమారులును, నీ భార్యయు, నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను అని చెప్పెను. నోవహు అట్లు చేసెను. అప్పుడు దేవుడు మహాగాధ జలముల ఊట లన్నిటిని, ఆకాశపు తూములను విప్పెను. నలుబది రాత్రులును ప్రచండ వర్షము భూమి మీద కురిసెను. ఆ ఓడలోనికి నోవహును, నోవహు భార్యయు, అతని ముగ్గురు కుమారులును, ముగ్గురు కోడండ్రు మరియు జీవాత్మ గల సమస్త శరీరులతో రెండేసి రెండేసి చొప్పున ప్రవేశించి యుండిరి. జలములు భూమి మీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించి నప్పుడు ఓడ నీళ్ళమీద నడిచెను. పక్షులేమి, పశువులేమి, మృగములేమి, భూమిమీద ప్రాకు పురుగులేమి, భూమిమీద సంచరించు సమస్త శరీరులేమి, సమస్త నరులేమి చచ్చిపోయిరి. కేవలము ఓడలోనున్న నోవహును, అతని కుటుంబ సభ్యులును, అతనితో కూడనున్న మిగిలిన జీవరాసులును బ్రతికిరి. నూటయాబది దినముల వరకు భూమిమీద నీళ్ళు ప్రచండముగా

ప్రబలెను. బయట నేల ఆరిన తరువాత నోవహు ఓడలోనుండి బయటికి వచ్చి యెహోవాకు బలిపీఠము కట్టి దానిపై దహనబలిని ఆయనకు అర్పించెను. ఇట్లు మొదటిసారి భూమి అంతయును గొప్ప జలప్రళయముద్వారా నాశనము కాగా నోవహును, అతని కుటుంబమును మాత్రమే రక్షించబడిరి. ఈ కధనమును మీరు బైబిలునందు ఆదికాండము 6,7,8 అధ్యాయములలో చదువగలరు. నోవహు యొక్క కధనము ఈనాడు మనకొక గొప్ప మాదిరిగా యున్నది. అతనిద్వారా మనము అనేక దైవ సత్యములను నేర్చుకొనవలెనని దేవుడు కోరుచున్నారు.

నోవహు జలప్రళయము నుండి భౌతికముగను, ఆత్మీయముగను రక్షింపబడినట్లే మనమును రక్షింప బడవలెను. నోవహు ఓడలో ప్రవేశించి నప్పుడు భౌతికముగా రక్షించబడెను. అయితే దుష్టులందరును ఈ ప్రళయంలో నాశనము చేయబడినందున వారి పాపముల నుండి కూడ అతడు రక్షింప బడెను. మనము కూడా మన ఆత్మరక్షణను కొనసాగించుకొనుట అతి ప్రాముఖ్యము. నిజ క్రైస్తవుడు పాపము నకు దూరముగా యుండవలెను.

## కృపవలన రక్షణ

నోవహు దేవుని కృపవలన రక్షింపబడెను. నోవహుతో దేవుడు "నేను సృజించిన నరులను... భూమిమీద నుండకుండ తుడిచి వేయుదును; ఏలయనగా నేను వారిని సృజించి నందున సంతాపము నొంది యున్నా ననెను. అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను" అని ఆదికాండము 6:7,8 లో వ్రాయబడి యున్నది. నోవహు వలెనే ఇప్పుడు మనము కూడా దేవుని కృపవలననే రక్షింపబడగలము. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినదికాదు. దేవుని వరమే" అని అపొ.పౌలు ఎఫెసీ 2:8 లో వ్రాసెను.

## విశ్వాసము ద్వారా

నోవహు విశ్వాసము వలన రక్షింప బడెను."విశ్వాసమును బట్టి నోవహు అది వరకు చూడని సంగతులను గూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై తన యింటి వారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధము చేసెను" అని హెబ్రీ 11:7 లో వ్రాయబడియున్నది. మనము కూడ విశ్వాసము ద్వారానే రక్షింపబడ గలము. "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుం దము" అని రోమా 5:1 చెప్పుచున్నది. "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు" అని గలతీ 3:26 చెప్పుచున్నది. మనము

రక్షింపబడుటకు విశ్వాసము అవసరమని ఈ వచనములు బోధించుచున్నను, విశ్వాసము ఒక్కటి మాత్రమే చాలునని అవి బోధించుట లేదు.

## విధేయత వలన

నోవహు దేవుని మాటలను నమ్ముట మాత్రవేగాక, ఆయనకు విధేయత చూపుట వలన రక్షింపబడెను. అప్పటి కింకను భూమిపై ఎన్నడు వర్షము కురియక పోయినను, జలప్రళయమును రప్పించబోవు చున్నానని దేవుడు అతనికి చెప్పగా నోవహు ఆ సంగతిని విశ్వసించెను. మరియు దేవునికి విధే యత చూపుచు అతడు ఒక ఓడను సిద్ధము చేసెను. మనము గూడ దేవునికి విధేయత చూపుట వలన రక్షించబడు దుము. ఏలయనగా యేసుక్రీస్తు దేవుని కుమారుడై యుండి తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు తనకు విధేయులైన వారి కందరికిని ఆయన నిత్య రక్షణకు కారకుడాయెను అని హెబ్రీ 5:8-10లో వ్రాయబడి యున్నది. మనము దేవుని యందును, యేసుక్రీస్తు నందును విశ్వా సముంచి నంత మాత్రముననే రక్షించ బడలేము. విశ్వా సముతో బాటు నోవహు వలెనే మనము విధేయత చూపవలెను.

## నీటిద్వారా

నోవహు నీటిద్వారా రక్షింపబడెను. "దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టు చుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడు చుండగా అవిధేయులైన వారి యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్ళి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణ పొందిరి" యని 1 పేతురు 3:19,20 లో వ్రాయబడి యున్నది. నోవహు వలెనే మనము కూడ నీటిద్వారానే రక్షణ పొందగలము. అందువలన 1 పేతురు 3:21వ వచనము ''దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" యని బోధించుచున్నది. మనము రక్షింపబడవలెనంటే బాప్తిస్మము అవసరములేదు అని బోధించువారు కొందరున్నారు. అట్టివారు 1 పేతురు 3:21ని గమనించగోర్తాను. నోవహు ఓడలో యుండుటవలన రక్షింపబడెను. మనముకూడ ఆత్మీయ ఓడయైన సంఘములో యున్నయెడల రక్షింపబడ గలము. క్రీస్తు సంఘమునకు రక్షకుడై యున్నాడని ఎఫెసీ 5:23 చెప్పుచున్నది. అంతేకాకుండ రక్షణ పొందుచున్న ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చుచుండెను అని అపొ.కా. 2:47లో వ్రాయబడియున్నది. ఈ వాక్యములను బట్టి రక్షింపబడినవారితో సంఘము

సమకూడి యున్నదని మనము గ్రహించుకొనగలము. రక్షింపబడిన ప్రతివారిని ప్రభువే సంఘముతో చేర్చును గనుక రక్షింపబడిన వాడెవడును సంఘమునకు వెలుపలయుండుట అసాధ్యము. ఇంకొక మాటలో నీవు సంఘమునకు వెలుపల యున్నయెడల నీవు రక్షింపబడలేదు; నీవు రక్షింపబడిన యెడల ప్రభువు సంఘమందు ఉండ వలసినదిగదా; నోవహు ఓడను నిర్మించి నను దానిలోనికి అతడు ప్రవేశించుటకు తిరస్కరించిన యెడల తప్పక నాశనమై యుండునుగదా; అట్లే క్రీస్తు నిర్మించిన సంఘములో నీవు ప్రవేశించనియెడల నోవహు నిర్మించిన ఓడకు వెలుపల యున్న వారివలె నీవు నశించిపోగలవని గ్రహించుకొనుము.

## నోవహు ఓడ-క్రీస్తు సంఘము

నోవహు ఓడను నిర్మించెను. అతడు ఒకే ఒక్క ఓడను నిర్మించెను. క్రీస్తు తన సంఘమును కట్టుదునని మత్తయి 16:18లో వాగ్దానము చేసెను. ఆయన తన సంఘమును కట్టెను. ఓడలో ఒకే ఒక్క కుటుంబము రక్షింపబడెను. క్రీస్తు సంఘములోకూడ ఒకే ఒక్క కుటుంబ మున్నది. అది దేవుని కుటుంబము. నోవహు యొక్క కుటుంబమంతయు ఓడలో యుండెను. దేవుని కుటుంబ మంతయు సంఘములో యున్నది. నోవహు పిల్లలు ఓడలో ఎట్లుండిరో అట్లే దేవుని పిల్లలు మాత్రమే సంఘములో యుందురు. ఓడలో యున్న వారందరు నోవహు పేరును ఎట్లు ధరించిరో, సంఘములో యున్న వారందరు క్రీస్తు పేరును అట్లే ధరింతురు. ఓడకు వెలుపల యుండిపోయినవారు ఎట్లు అవిధేయులై యుండిరో, సంఘమునకు వెలుపల నున్న వారు కూడ అట్లే అవిధేయులై యుందురు. ఓడలోనివారందరు రక్షింపబడిరి. సంఘములో ఉన్న వారందరు రక్షింపబడినవారు. ఓడకు వెలుపలయున్నవారు ఎట్లు నశించిరో అట్లే సంఘమునకు వెలుపలయున్నవారు నశింతురు. ఓడలో ప్రవేశించుటకు ఒకే ఒక్క మార్గమున్నది. ఆ మార్గమే యేసుక్రీస్తు. అందుకే "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు చెప్పెను (యోహాను 14:6).

క్రీస్తు అనుగ్రహించు రక్షణను నీవును ఈ దినమందు పొందవచ్చును. నోవహు దేవుని మాటను విని విశ్వసించి లోబ డెను. నీవు క్రీస్తునుగూర్చిన సువార్తను విని, విశ్వసించి, నీ పాపముల విషయమై మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. అప్పుడు క్రీస్తు నిర్మించిన ఆత్మీయ ఓడయగు సంఘములోనికి ఆయన నిన్ను చేర్చును.

-జాషువా గూటం

# శిష్యులుగా చేయుటకు ప్రభువు ప్రణాళిక
## (Our Lord's plan for making Disciples)

*- Clayton Pepper*

నీవు క్రీస్తునొద్దకు వచ్చుటకు ఎవరు కారణము? అనే ప్రశ్నను 14 వేల మందిని అడిగితే, వారిలో నూటికి 90మంది తమ బంధువు ద్వారాగాని మిత్రుని ద్వారా గాని క్రీస్తును తెలిసికొన్నామని జవాబిచ్చిరి. బంధు మిత్రుల ప్రభావము ఇంత గొప్పగా యున్నందున అనేకులను క్రీస్తులోనికి నడుపుటకు ఈ మార్గమును మనము మరింత బలపరచాలి.

దయ్యములు పట్టిన ఒక మనుష్యుని బాగు చేసిన తరువాత యేసు అతనితో, "నీవు నీయింటి వారి యొద్దకు వెళ్లి ప్రభువు నీయందు కనికరపడి నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియ జెప్పుమనెను" (మార్కు 5:19).

ఫిలిప్పుకు నతనయేలు తెలుసోలేదో మన మెరుగము గాని "ఫిలిప్పు నతనయేలును కనుగొని ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి.; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను" (యోహాను 1:45).

పేతురు తన యింటికి వచ్చేసరికి కొర్నేలీ "తన బంధువులను ముఖ్య స్నేహితులను పిలిపించి" వాక్యము వినుటకు కనిపెట్టుకొని యుండెను (అపో.కా. 10:24).

యేసునందు విశ్వాసముంచిన అసంఖ్యాకమైన ప్రజల ఉదాహరణలు మనకు క్రొత్త నిబంధనలో కనబడ్తాయి. వారివలన వారి కుటుంబమంతా క్రీస్తు లోనికి నడిపించబడేది.

యోహాను 4:53లో "అతడును అతని యింటి వారందరును నమ్మిరి" యని ఒక ప్రధానిని గూర్చి చెప్పబడినది.

అంద్రెయ తన సహోదరుడైన సీమోనును చూచి-మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పెను (యోహాను 1:40,41).

లూదియ, తన యింటి వారందరితో కూడ యేసునందు విశ్వాసముంచెను. ఆమెయు ఆమెయింటివారును బాప్తి స్మము పొందిరి (అపో.కా. 16:15).

ఫిలిప్పయి చెరసాల అధిపతియు, అతని యింటివారును విశ్వాసముంచిరి. పౌలు, సీలాలు అతనికిని అతని యింట నున్న వారందరికిని దేవుని వాక్యము

బోధించిరి. రాత్రి ఆ గడియలోనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి (అపో.కా. 16:32-33).

మత్తయి యేసును వెంబడించినప్పుడు అతడు తన మిత్రులను తన యింటికి భోజనమునకు పిలిచెను. "అతని యింట ఆయన భోజనమునకు కూర్చుండి యుండగా, సుంకరులును పాపులును అనేకులు యేసుతోను ఆయన శిష్యులతోను కూర్చుండియుండిరి'' (మార్కు 2:14-15).

## ఆదిమ సంఘము ఇంటింటా బోధించెను

ఆదిమ సంఘము ఇంటింటా బోధించినట్లు మనమెరుగుదుము. వారు ''ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపో.కా. 5:42).

పౌలు బహిరంగముగాను, ఇంటింటను బోధించినట్లు చెప్పాడు. "మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు'' యుంటినని అతడు ఎఫెసు సంఘ పెద్దలకు తెలియజెప్పాడు (అపో.కా. 20:20).

అనేకమైన యిట్టి ఉదాహరణల వలన ప్రజలను క్రీస్తులోనికి మార్చుటకు కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరుల మధ్య ఎక్కువ తరుణములున్నవని గ్రహించుకొనవచ్చును. మన స్నేహితుల సంఖ్య విస్తరించేకొలది సువార్త వ్యాప్తి కొరకు ఎక్కువ ద్వారములు మనకు తెరచుకోవచ్చును.

"కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" (అపో.కా. 8:4). ఆదిమ క్రైస్తవులు హింసలు ఎదుర్కొనుచున్నను, పెక్కుమంది సువార్త వ్యాప్తి చేయుచున్నట్లు దీని వలన గ్రహించుకొనగలము.

నేటి సంఘములలో యున్న పెద్దలు, బోధకులు సువార్త వ్యాప్తి నిమిత్తము సంఘ సభ్యులలో పెక్కుమందిని వినియోగించలేమని తలుస్తారు. అయితే యితరులను క్రీస్తునొద్దకు నడిపించుటకు తమ తరుణములను, పరిచయస్థులను వినియోగించు కొనేలాగున స్థానిక సంఘ సభ్యులను ప్రోత్సహించకపోవడం విచారకరము. బోధకులే కాదు సభ్యులందరు సువార్త వ్యాప్తి నిమిత్తము కష్టపడాలి.

## సంబంధ బాంధవ్యాల ప్రయోజనము

**1. పరిచయస్థులు బంధువులతో ఆత్మీయసత్యములు పంచుకొనుటకు అవి సహాయపడును.** బైబిలు స్టడీ కొరకు మొదట్లో అనేకులు అంగీకరించరు.

అయితే వారి యందలి మన ఆసక్తిని బట్టి తరువాత అంగీకరిస్తారు. ఈ రీతిగా మొదట బైబిలుస్టడీకి, తదుపరి ఆరాధనలకు వచ్చుటకు మొదలిడుదురు. బంధు మిత్రులతో కూడా వారు హాజరవుదురు.

**2. వ్యక్తిగత సంబంధము వలన వాక్యము నంగీకరించుట వీలగును.** ముఖాముఖిగా వాక్యమును పంచుకొనుట అత్యంత శక్తివంతమైనది. రెండవది చిన్నగుంపుతో వాక్యమును పంచుకొనుట శక్తివంతమైనదే. వాక్యమునుపదేశించు వ్యక్తి వినేవారికి పరిచయస్థుడైతే, వినేవానికి నమ్మకము కలుగును. ఆ పరిచయస్థుని కంటే పరచయస్థులు చెప్పే మాటలు ప్రజలు విందురు, నమ్ముదురు.

3. మార్పు జెందిన వారితో సంబంధము కొనసాగించుకోవాలి. క్రైస్తవులుగా మార్పుజెందిన వారితో మంచి సంబంధమును కొనసాగించు కొనుట ప్రాముఖ్యము. క్రొత్తగా సంఘముతో చేర్చబడిన వారికి ముందుగా సంఘములో స్నేహితు లుండరు. బాప్తిస్మము పొందక ముందువారు సంఘమునకు బహుశ హాజరై యుండరు. అందువలన పరిచయస్థు లుండక పోవచ్చును. గనుక వారికి బోధించిన వారు వారితో గల సంబంధ మును కొనసాగించుకొనాలి, మిత్రులను వారికి పరిచయము చేయాలి.

**4. కొన్ని సందర్భాల్లో కుటుంబ మంతా మార్పు జెందవచ్చును.**

కుటుంబ సభ్యులంతా క్రీస్తులోనికి మారినప్పుడు వారు కుటుంబపరముగా హాజరవుతారు. కలసికట్టుగా ఆత్మీయముగా ఎదుగుతారు. అయితే ఒక కుటుంబములో కొందరు మార్పుజెందక పోతే? కుటుంబములో సంభవించే ఘర్షణ వలన క్రొత్తగా చేరినవారు సమస్యలెదుర్కొన వచ్చును.

ఒకడు క్రైస్తవుడైనప్పుడు అతడు నేర్చుకొనిన సువార్తను యితరులకు తెలియ జెప్పుటకు అతని బంధుమిత్ర సపరివారముండును. వారు కూడా సువార్తను విని క్రీస్తులోనికి మార్పు జెందవచ్చును. క్రైస్తవుడైన యూదు డొకడు తనకు దొరికిన తరుణముల నెల్లా సువార్త కొరకు వినియోగించుచున్నట్లు నా కొకసారి చెప్పాడు.

క్రొత్తగా క్రైస్తవుడైన వానికి కనీసము 8-12 వరకు యిట్టి తరుణము లుండును. అతడెరిగిన వారికి తానెరిగిన క్రీస్తును బోధించాలి. యితరులకు సత్య సువార్తను బోధించుటకు మనకున్న తరుణములన్నీ వినియోగించునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక!

– క్లేటన్ పెప్పర్

# సరియైన మనస్తత్వము ప్రాముఖ్యము
## (Attitudes are Vital)

*- Gordon Hogan*

"హృదయ శుద్ధిగలవారు ధన్యులు, వారు దేవుని చూచెదరు;" "నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు వారు తృప్తిపరచబడుదురు" అని యేసు కొండ మీద ప్రసంగములో చెప్పెను (మత్తయి 5:6,8). దేవుని చూచేవారు శుద్ధమైన మనస్సు కలిగి యుందురని, దేవుని వాక్యము యెడల సరియైన మనస్తత్వము కలిగియుందురని ఈ మాటలలో యేసు చెప్పెను. సరియైన మనస్తత్వము కలిగి యుండుట అత్యవసర మని మనము గుర్తించాలని యేసు కోరుచున్నారు.

ధనవంతుడు, లాజరు యొక్క సందర్భములో నాలుగు రకములైన మనస్తత్వములు వర్ణించ బడ్డాయి. దేవుని బిడ్డయైనవాడు తన పొరుగువాని యెడల సరియైన స్వభావము కలిగియుండుట చాల ప్రాముఖ్యము. లాజరును గూర్చి ధనవంతునికి ఏవిధమైన మనస్తత్వము లేదు. భూమిమీద జీవిస్తుయున్న కాల ములో ఒకడు ధనవంతుడు, లాజరైతే బహుబీదవాడు. నరకములో యున్నా కూడా ధనవంతుని స్వభావము మార లేదు. అతడు సంకుచిత స్వభావము గల స్వార్ధపరునిగానే యుండిపోయాడు. లాజరు అతనికి సేవచేసి అతని బాధను నివారించాలని కోరుకొన్నాడు (లూకా 16:24).

క్రైస్తవుడయితే క్రీస్తువంటి స్వభావము కలిగియుండాలి. యితరులకు పరిచర్య చేసే మనస్తత్వము కలిగియుండాలి. "మనుష్యకుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెనని" యేసు ప్రభువు తన్ను గూర్చి చెప్పుకొనెను (మార్కు 10:45).

మన పొరుగు వాని యెడల ఈర్ష్య, భావములు కలిగి యుండరాదు. "సమస్త మైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. మీరు ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫెసీ 4:31-321). భూమిమీద తన జీవితము యొక్క దుష్ప్రభావమును గూర్చి ధనవంతుడు చివరిగా గ్రహించుకొనెను. అప్పటి

కింకను సజీవులైన యున్న తన సహోదరులను హెచ్చరించకపోతే వారును అతనివలె నరకపాత్రులగుదురని అతడు గ్రహించాడు. లాజరు వారి యొద్దకువెళ్ళి వారిని హెచ్చరించాలని, అతని వలె వారు ఆయగ్ని జ్వాలలలో యాతన పడకుండా కాపాడాలని కోరాడు. మన కుటుంబము యెడల మనము సరియైన మనస్తత్వము కలిగి యుండుట అతి ప్రాముఖ్యము. మన సన్నిహిత కుటుంబము, దేవుని కుటుంబము కూడ ప్రభావితులగునట్లు మనము కుటుంబము యెడల మంచి స్వభావము కలిగియుండాలి.

దేవుని వాక్యమును గూర్చి సరియైన మనస్తత్వము మనము కలిగి యుండాలి. తన సహోదరుల యొద్ద లేఖనము లున్నవని ధనవంతునికి చెప్పబడినది. వారు మోషేయొక్కయు, ప్రవక్తల యొక్కయు మాటలు విననియెడల ఒకడు మృతులలోనుండి వారియొద్దకు వెళ్లి ప్రకటించినను వారు మార్పు జెందరు. నరకములో యాతన పడుచు కూడ, లేఖనములు చెప్పునది చాలని ధనవంతుడు నమ్మలేదు (లూకా 1:29, 30). దేవుని వాక్యపు శక్తిలో మనము విశ్వసించాలి (రోమా 1:16).

దేవుని పిలుపును గూర్చి మనము సరియైన మనస్తత్వము కలిగి యుండాలి. మోషేద్వారాను, ప్రవక్తల ద్వారాను దేవుని పిలుపును వినే తరుణమును ధనవంతుడు కలిగి యుండెను. గాని దానిని అతడు నిరాకరించెను. అతడు అంతులేని నిత్య యాతన పడు ప్రదేశములోనే ఇంకా యున్నాడు!

యేసు ఇట్లు పిలుచుచున్నారు: "ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్తమైన వారలారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగు జేతును. నేను సాత్వికుడను దీన మనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకొని నాయొద్ద నేర్చు కొనుడి;అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును" (మత్తయి 11:28).


– గోర్డన్ హోగన్



# సంకుచిత స్వభావము ఎంత కలిగి యుండాలి?

## (How Narrow minded should We Be ?)

*- Carrol Sites*



క్రీస్తు సంఘస్థులు చాల సంకుచిత స్వభావము గలవారని కొందరు తలుస్తారు. క్రైస్తవులు సమస్తమును విడిచి పెట్టి క్రీస్తును వెంబడించాలని బోధించుచున్నందున నేను సంకుచిత స్వభావము గలవాడినని కొందరు నన్ను నిందిస్తారు. అయితే జీవితమే సంకుచితము కాదా? ఇరుకు మార్గమున ప్రవేశించి తిన్నగా నడిస్తేనేగదా విజయం లభించేది?

### దిగువవాస్తవములను గమనించుము

రసాయనముల కర్మాగారములో విశాల దృక్పధానికి తావులేదు. నీరు రెండుపాళ్లు హైడ్రొజనుతోను ఒకపాలు ఆక్సిజన్‌తోను తయారైనది. ఈ సూత్రమునుండి ఏ కొంచెము కూడ తొలగినా నీరు లభించదు.

సంగీతములో విశాల దృక్పధానికి

తావేమీలేదు. సంగీతములో సప్తస్వరాలు ఉండవచ్చును. సంగీత దర్శకుడు వాటిని ఏయేస్థానములో యుంచాడో అట్లుంచి తేనే మంచి గాన మేర్పడును. గాని సరిగమపదనిసలకు మన యిష్ట మొచ్చి నట్లు ఏర్పాటు చేస్తే మంచి రాగ మేర్పడిపోదు.

గణిత క్లాసులో విశాల దృక్పథానికి యేమీ తావులేదు. ఆల్జీబ్రాలోగాని, జామెట్రీలోగాని, ట్రిగ్నోమేట్రిలోగాని ఖచ్చితంగా సూత్రప్రకారమే పని చేయక పోతే సరియైన జవాబు దొరుకదు.

జీవశాస్త్రములో విశాల భావాలకు తావులేదు. మనం ఎన్నివేల ప్రయోగాలు చేసినా, అవి జీవశాస్త్ర సూత్ర ప్రకారము లేకపోతే వ్యర్థమే!

క్రీడాప్రాంగణములో విశాల స్వభావానికి తావు లేదు. అక్కడ ఆటలన్నీ రూల్‌ప్రకారమే జరిగించబడును. వాటి నియమాలకు కట్టబడే క్రీడాకారులు పాల్గొనాలి.

కారుల మెకానిక్ షాపులో విశాల స్వభావం పనికిరాదు. పాడైన నీ కారు బాగుపడాలంటే దానికి కావలసిన సరియైన పరికరమునే వాడాలి, వేరొకటి వాడకూడదు. ఇట్టివి అనేక ఉదాహరణలు మనం చెప్పుకోవచ్చును.

అయితే క్రీస్తు మార్గములో మనం విశాల దృక్పథం ఎందుకు కలిగి యుండాలి? "మీరు సత్యమును గ్రహింతురు, సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" యేసు చెప్పారు (యోహాను 8:32). "సత్యము నందు వారిని ప్రతిష్ఠ చేయుము, నీ వాక్యమే సత్యమని'' యేసు ప్రార్థించారు (యోహాను 17:17). "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆదారి సంకుచిత మునై యున్నది; దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కను గొనువారు కొందరే" యని యేసు విపులీకరించారు (మత్తయి 7:13-14). నీవు దేనిని ఎంచుకుంటావు?

– కేరొల్ సైట్స్



# ప్రభువు సంఘము
# (The Lord's Church)

*- Charles E.Burch*

ప్రభువు సంఘము ఈ లోకములో గొప్ప మహిమగల సంస్థయై యున్నది. రక్షింప బడిన వారిని దానితో దేవుడు చేర్చే ఏకైక సంస్థ అదొక్కటే ఈ లోకములో యున్నది. అది క్రీస్తు యొక్క ప్రశస్త రక్తముచే కొనబడినది. అపొ. పౌలు ఎఫెసులోని క్రీస్తు సంఘం పెద్దలకిట్లు చెప్పాడు: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘ మును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా యుండుడి" (అపొ.కా. 20:28). యేసు క్రీస్తు ప్రభువు చెల్లించిన మూల్యమును బట్టి సంఘము యొక్క ప్రాముఖ్యతను మనము గ్రహించుకొనగలము.

### పరిపూర్ణ నమూనా

సంఘమునకు దేవుడిచ్చిన నమూనా పరిపూర్ణమైనది. దేవుడు అనుమతించని సంగతులను దానిలో ప్రవేశపెట్టి మానవుడు దానిని కలుషితము చేస్తాడు. క్రీస్తు ఆజ్ఞాపించిన పరిశుద్ధతను గూర్చి పౌలు విశదీకరించాడు. "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి అదికళంకమైనను ముడత యైనను అట్టిది మరియేదైనను లేక పరిశుద్ధమైనది గాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట నిలువ బెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దాని పవిత్ర పరచి, పరిశుద్ధ పరచుటకై తన్ను తాను అప్పగించు కొనెను (ఎఫెసీ 5: 25-27).

"సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" అని పౌలు మరల చెప్పాడు (కొలస్స 1:18). అతడు చెప్పినది గమనించుము. శరీరము, సంఘము ఒక్కటే. ఆయనే అనగా క్రీస్తే దానికి శిరస్సు. గనుక ఆయన రక్తముచేత కొనిన సంఘము ఆయన యొక్క ఆత్మీయ శరీరమై యున్నది. సంఘము క్రీస్తుయొక్క శరీరము గనుక, ఆయన శరీరమును పవిత్రముగా యుంచుట ఎంత ప్రాముఖ్యమో మనము గ్రహించుకోవాలి.

లేఖనములను పఠించుచుండగా ప్రభువు సంఘమును గూర్చి మనం అనేక సంగతులు కనుగొనగలము.

**ప్రభువు సంఘము యొక్క నిర్మాణ పద్ధతి** (Organisation) పరిపూర్ణమైనది. క్రీస్తే దాని శిరస్సు (ఎఫెసీ 1:22,23). పెద్దలు స్థానిక సంఘమును పర్యవేక్షిస్తారు (అపో.కా.20:28); మరియు పరిచారకులు స్థానిక సంఘములో పరిచర్య చేస్తారు (అపో.కా.6:1–6; 1తిమో 3:8–13).

**ఆదిదేవుని పరిపూర్ణ రక్షణ మార్గమును బోధించును:** రక్షింప బడాలంటే ఒకడు సువార్తను వినవలెను (రోమా 10:17), యేసు క్రీస్తునందు విశ్వాసముంచవలెను (హెబ్రీ 11:6), పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను (అపో.కా. 2:38; లూకా 13:3,5); క్రీస్తును ఒప్పుకొనవలెను (అపో.కా. 8:37), పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపో.కా. 2:38; మార్కు 16:15,16).

సంఘము దేవుని అధికారపూరిత వాక్కు నుండి వైదొలగినప్పుడు సమస్యలు ధ్భవించును. పౌలు ఎఫెసు లోని సంఘ పెద్దలకిట్లు చెప్పాడు: "నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలు దేరుదురు" (అపో.కా. 20:29,30). దేవుని వాక్యమును గాక మానవ కల్పిత అబద్ధ బోధలను చేయువారిని గూర్చి పౌలు ఇక్కడ చెప్పెను.

యేసు ఇట్లు హెచ్చరించారు: "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి. వారు గొర్రెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు" (మత్తయి 7:15). తెలియని రీతిగా ప్రవేశించే అబద్ధ బోధనుగూర్చి మనం ఎల్లవేళలా జాగ్రత్తగా యుండాలి. మనం సత్యమును తెలిసికొనాలి, సత్యమును ప్రేమించాలి, సత్యమునకు విధేయత చూపాలి, సత్యమును బోధించాలి. "మీరు సత్యమును గ్రహింతురు, సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32).


– చార్ల్స్ బర్క్



# "ఆ సంఘములో వేషధారులున్నారు"

## (There are Hyporcrites in that church)

*- Stan Mitchell*



నేను 23 సంవత్సరములనుండి సువార్తకునిగా పనిచేయుచున్నాను. ఈ కాలములో, "ఆ సంఘములో వేషధారులున్నందున నేనక్కడికి వెళ్లుటలేదు" అనే మాటలను తరుచు వినేవాడను.

నిజానికి సంఘములో వేషధారులున్నారు! యేసు తన కాలములో కూడ మతనాయకులనబడేవారిలో వేషధారులను కనుగొన్నారు, వారిని నిశితముగా ఖండించారు. అదేరీతిగా ఆయన సంఘములో యున్న వేష ధారులను తప్పక నేడుకూడ ఖండిస్తారు. సంఘ నాయకులు దేవుని ఘనత కంటె తమ ఘనతను ఎక్కువ కోరుకొనుట మంచిది కాదు. సంఘ సభ్యులయొక్క కపటము వలన రక్షణ పొంద గోరువారు వెనుకంజ వేయడం మంచిదికాదు. క్రైస్తవులనబడినవారు న్యాయము, కృప, కనికరము, నమ్మకత్వము అనువాటిని మరచి సంఘ నియమముల కొరకు పోట్లాడుకొనడం మంచిదికాదు. క్రైస్తవులు తమ హృదయ పరిస్థితిని గూర్చికాక బాహ్యపరిస్థితిని గూర్చి ఆసక్తి కలిగియుండుట మంచిదికాదు. క్రైస్తవులు గతంలో ప్రజలు చేసిన పాపములను గూర్చి ఆందోళన జెందుచు, తమ సొంత పాపముల

విషయమై మైమరచి యుండుట మంచిది కాదు (మత్తయి 20:5-12).

సంఘములో యున్న వేషధారణను గూర్చి నీవు ఆందోళన జెందుచున్నావా? యేసుక్రీస్తు కూడ ఆందోళన జెందు చున్నారు. అయితే యేసు క్రీస్తు సంఘము నకు రావడం విరమించు కోలేదు. ఆయన దానికొరకు చని పోయారు. దానిని ఇంకా ప్రేమించు చున్నారు, సంరక్షించుచున్నారు, నడిపించుచున్నారు.

ఇంకొకమాట, వేషధారులను గూర్చి నీవు సంఘమునకు హాజరు కాకుండా యుంటే, నీవేమి చేయుచున్నావో ఆలోచించుకో. నీవు క్రీస్తుయొక్క ఉపదేశ ములను గాక, నీ స్వంత భావములనే గౌరవించుకొనుచున్నావు. నీ మాదిరి వలన నీ కుటుంబము, మిత్రులు సంఘ మునకు వెలుపల యుండేలాగున చేయుచున్నావు. నీవు రూల్సును గూర్చి ఆందోళన జెందుచు దయ, కనికరము లను మరచిపోవుచున్నావు. నీవు బాహ్యాన్నే చూచి తీర్పు తీర్చేసావు. (సంఘ సభ్యుల హృదయాన్ని నీవు తెలిసికోలేదు). నీ స్వంత పాపక్రియలను కాక యితరుల పాపములను పరిగణించుచున్నావు. ఇంకొక మాటలో నీకు.....నీవే .....ఒక వేషధారివి!

అవును సంఘము పొరబడవచ్చును, బలహీనంగా కనబడవచ్చును...గాని అది రక్తముచే కొనబడినది. గనుక నీవు సంఘమును వీడకముందు, సంఘములో యున్నవారు పాపులు, విమోచనలేని వారని నీవు తలంచకముందు, యేసు ప్రభువు కూడ అట్లే చేసారని ఆలోచించు కొనుము....ఆయన వారిని విమోచిం చారు.


నీవొక పరిపూర్ణ సంఘములో సభ్యుడవా? యనేది ప్రశ్నకాదు. నిజానికి విమోచింపబడిన వారిలో నీవున్నావా యనేది అసలైన ప్రశ్న. “పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడత యైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట నిలువ బెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్ర పరచి, పరిశుద్ధ పరచుటకై తన్ను తాను అప్పగించుకొనెను'' (ఎఫెసీ 5:25-27).

- స్టేన్ మిట్చెల్



# నమ్మకమైన క్రైస్తవుడు ఫలములు ఫలించును
# (The Faithful Christian will bear Fruit)

*- James W. Farris*



బైబిలు చరిత్ర ఆరంభమైన నాటి నుండి దేవుడు నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుం డుడి యని తని ప్రజలను హెచ్చరించారు (లేవీ 19:22). తన ప్రజలు కూడ ఆయన వలెనే యుండాలనేది ఆయన అభీష్టము. దేవుని బిడ్డగా యుండుట ఎంత ఘనతయో క్రైస్తవుడు ఆలోచించు కోవాలి (1 యోహాను 3:1). దేవుని బిడ్డయైనవాడు తండ్రిని పోలియుండాలి. గనుక దేవుడు నమ్మకస్థుడనే లక్షణము పాత క్రొత్త నిబంధనలలో వక్కాణించ బడినది. మోషే ఇట్లు చెప్పాడు: "కాబట్టి నీదేవుడైన యెహోవా తానే దేవుడనియు తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిర పరచువాడును వేయితరముల వరకు కృప చూపువాడును నమ్మతగిన దేవుడు ననియు తన్ను ద్వేషించువారిలో ప్రతివానిని బహిరంగముగా నశింప జేయుటకు వారికి దండన విధించు వాడనియు నీవు తెలిసికొన వలెను" (ద్వితియో 7:9). ''దేవుడు తన స్వభావమునకు విరోధముగా ఏమియు

చేయడని" పౌలు వ్రాసాడు (2 తిమో 2:13). గనుక మన దేవుడు వాగ్దానముల ను నెరవేర్చువాడును, నమ్మదగిన వాడునై యున్నారు. అందువలన ఆత్మీయ విషయాల్లో మనమెట్లుండాలని ఆయన కోరుచున్నారో మనము అట్లుండాలి.

సంఘ కృషి విషయంలో ప్రతి క్రైస్తవుడు ఒక వ్యక్తిగత ప్రశ్నకు జవాబీయాలి. "దేవుడు కోరుచున్నంత నమ్మకముగా యున్నానా? లేదా? మన విశ్వాసపరిమాణాన్ని బైబిలు గ్రంథము వివిధ రీతులుగా వర్ణించుచున్నది.

**1. వ్యర్థ విశ్వాసము:** వ్యర్థము అంటే పనికిరానిది, నిష్ప్రయోజనమైనది. సువార్త సత్యమును గట్టిగా పట్టుకొనని వాని విశ్వాసము వ్యర్థమైనదని పౌలు చెప్పుచున్నాడు (1 కొరింథీ 15:2).

**2. మృత విశ్వాసము:** విశ్వాసము కలిగియున్నామని చెబుతు యితరులకు సహాయము చేయలేనివారిని గూర్చి యాకోబు చెబుతు "అలాగే క్రియలు లేని విశ్వాసము మృతము" అని చెప్పాడు (యాకోబు 2:17).

**3. అల్పవిశ్వాసము:** అపొస్తలులు సముద్రములో తుఫానులో చిక్కుకొని ఆందోళన జెందు చుండగా యేసువారి అల్ప విశ్వాసమును ఖండించారు. ఆయన పేతురుతో "అల్ప విశ్వాసీ యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను" (మత్తయి 14:31).

**4. గొప్ప విశ్వాసము:** పౌలు థెస్సలోనికయలోని క్రైస్తవులకు వ్రాయుచు "విశ్వాసముతో కూడిన మీపనిని, ప్రేమతో కూడిన మీ పరిచర్యను" మానక ఎల్లప్పుడు జ్ఞాపకము చేసికొనుచున్నానని చెప్పెను (1 థెస్స 1:3).

వ్యర్థ విశ్వాసము, మృత విశ్వాసము, అల్పవిశ్వాసమునునవి నిరాశ జనకమై నవిగా క్రొత్త నిబంధన చెప్పుచున్నది. అట్టి విశ్వాసము వలన ఒకడు క్రీస్తులో పరిపూర్ణుడు కాజాలడు. అయితే దానికి వేరుగా దేవుని ప్రజలు థెస్సలోనికయుల వంటి విశ్వాసమును కలిగియుండాలి. మనము అట్టి గమ్యమును కాంక్షించాలి. ఈ గొప్ప విశ్వాసములో మన పలుకుబడి ప్రపంచ మంతటా వ్యాపించును. ఇట్టి సహజ బంధమును కలిగియున్న దేవుని ప్రజల విశ్వాసమును ఈ లోకము తిరస్కరింప జాలదు. రోమాలోని క్రైస్తవుల విశ్వాసము ప్రపంచమంతటా వ్యాపించి యున్నదని పౌలు చెప్పాడు (రోమా 1:8).


సంఘము అభివృద్ధి జెందాలంటే చేయవలసిన పనియున్నదని సభ్యులంతా గ్రహించుకోవాలి. దేవుడు ఘనపరచ బడాలి, ఆత్మలు రక్షింపబడాలి. యిది మనందరి కాంక్ష. యింత విశ్వవ్యాప్తమైన పనిని మనము నమ్మకముగా జరిగిస్తు నమ్మకముగా యేసుక్రీస్తుకు ఫలములను ఫలించుదుము గాక!

– జేమ్స్ ఫారిస్

# భూమిమీద క్రీస్తుయొక్క వెయ్యేండ్ల పాలన ఉండునా?

## (Will there be a 1000 year Reign of Christ on Earth?)

*- Colin McKee*



యేసు క్రీస్తు ఈ లోకమునకు వచ్చి యెరూషలేములో దావీదు సింహాసనము పైనుండి వెయ్యేండ్లు పాలన చేయరు అను వాస్తవమును తెలిసికొనుటకు క్లుప్తముగా దిగువ సంగతులను గమనించుదము.

1. కొన్యా యొక్క సంతతివాడెవడు యెరూషలేములో యుండి యూదాను ఎన్నడు పాలించడని యిర్మీయా ప్రవచించాడు (యిర్మీ 22:24, 28-30). క్రీస్తు నేరుగ యెకొన్యా సంతతినుండి ఉద్భవించారు (మత్తయి 1:11,12). అందువలన క్రీస్తు యెరూషలేములో యూదా సింహాసనము పై యుండనేరదు.

2. మెల్కీ సెదెకు క్రమము చొప్పున

క్రీస్తు యాజకుడై యున్నారు (హెబ్రీ 6:20). మెల్కీ సెదెకు యాజకుడు, రాజుకూడాను (హెబ్రీ 7:1). అంటే క్రీస్తు ఒకే సమయమందు రాజు, యాజకుడై యున్నారు (జెకర్యా 6:13), ఆయన భూమి మీద యుండగా యాజకుడై యుండనేరడు (హెబ్రీ 8:4). ఆయన యాజకుడు, రాజై యున్నందున భూమిమీద ఆయన రాజై యుండనేరడు!

3. ప్రకటన గ్రంథము 20 అధ్యాయములో క్రీస్తును, ఆయనతోను సింహాసనముల మీద ఆసీనులై యున్నవారు భూమిమీద కాదుగాని పరలోకములో ఏలుచున్నారు.

a. ప్రకటన 20:4 లో సింహాసనముల మీద ఆసీనులై యున్న వారు "క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక తమ నొసళ్లయందుగాని చేతులయందుగాని దానిముద్ర వేయించుకొనని వారు".

b. మరియు "క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు...స్ఫటికపు సముద్రము మీద నిలిచి యున్నవారు" (ప్రకటన 15:2). స్ఫటికపు సముద్రమును పోలిన గాజువంటి సముద్రము దేవుని సింహాసనము ఎదుటనున్నది (ప్రకటన 4:6). దేవుని సింహాసనము ఎదుటనున్న స్ఫటిక సముద్రము భూమిమీద గాక పరలోకములో నున్నది! అందువలన క్రీస్తుతో కూడ సింహాసనములపై యుండి పాలించుచున్న వారు భూమిమీదగాక పరలోకములో వుండి ఏలుచున్నారు.

c. యోహాను చూచిన దర్శనములో కనబడు సాతాను సింహాసనము క్రూరమృగ సింహాసనము తప్ప అన్ని సింహాసనములు పరలోక మందు కనబడ్డాయి. (ప్రక 2:13; 16:10). ప్రకటన 1:4; 3:21; 4:2,5,6,9,10; 5:1, 6,7,11,15,17; 8:13; 11:16; 14:3,15; 16:17; 19:4,5; 20:4, 11; 21:5; 22:1-3 లను చూడుము.

d. వెయ్యేండ్లు అనుమాట పరిస్థితులను వర్ణించుటకేగాని ఒక నిర్ణీత కాలమును సూచించుటకు వాడబడలేదు. ప్రకటన 20:4లో చెప్పబడినవారు మొదటి పునరుత్థానములో పాలు పొందిరి. వారిపై రెండవ మరణమునకు అధికారములేదు (20:5). అయితే ప్రకటన 2:11లో జయించువారు రెండవ మరణము వలన హాని చెందరు. వారు జయించువారు, విజేయులు, దేవుని సేవించువారు. దేవుని ప్రజలు తమను హింసించువారిపై సాధించు పరిపూర్ణ విజయాన్ని వెయ్యేండ్లుగా అలంకార రీతిగా చెప్పబడినది.

e. ప్రకటన గ్రంథములో క్రీస్తుయొక్క వెయ్యేండ్ల పాలననుగూర్చి యోహాను చూచి వ్రాసిన సంగతులు భవిష్యత్తులో


సంభవించేవికాదు. "ఈ సంగతులు త్వరలో సంభవింపనై యున్నవని" ప్రకటన 1:1లో చెప్పబడెను. ప్రకటన 1:3లో "సమయము సమీపించినది" అని చెప్పబడెను. యోహాను ద్వారా దేవుడైనా అసత్యము పలికియుండాలి, లేదా ఈ సంగతులు సంభవించిపోయాయి. యోహాను పరిశుద్ధాత్మావేశముచే లిఖించాడు గనుక నేనతని మాటలను నమ్ముదును.

f. ప్రకటన 1:5లో యేసుక్రీస్తు భూపతులకు (రాజులకు) అధిపతియై అప్పటికే అయ్యున్నట్లు చెప్పబడినది. యేసు క్రీస్తు పరలోకమునకు ఆరోహణుడై దేవుని కుడి పార్శ్వమున కూర్చున్నప్పుడు "సకల జనులును రాష్ట్రములను ఆయా భాషలు మాటలాడు వారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదెన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు" అని దానియేలు 7:13-14 చెప్పుచున్నది.

g. 1 కొరింథీ 15:24-28 క్రీస్తు ఇప్పుడు రాజులకు రాజుగా పాలించుచున్నాడని చెప్పుచున్నది. మరియు క్రీస్తు వచ్చినప్పుడు "ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును". ఈ లేఖన భాగములలో ఎక్కడా క్రీస్తుయొక్క భూసంబంధ పాలన గాని, రాజ్యముగాని చెప్పబడలేదు, అట్లు ఉద్దేశించబడలేదు.


బైబిలులోగాని, ప్రకటన గ్రంథములో గాని క్రీస్తు భూమిపై యెరూషలేము లోనుండి వెయ్యేండ్లు పాలించుననే సిద్ధాంతమునకు ఆధారము యేమీలేదు. సరిగదా మనము వాగ్దానము చేయబడిన "క్రొత్త ఆకాశము కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. అక్కడ నీతి నివసించును" (2 పేతురు 3:13).

– కోలిన్ మెకీ



# దేవ దూతల యొక్క పని
## (The work of Angels)

*- Mickey Burleson*



"ఆదియందు దేవుడు భూమ్యా కాశములను సృజించెను" (ఆదికా 1:1). ఆదికాండములో దేవదూతల సృష్టిని గూర్చి చెప్పబడకపోయినను ఏకైక సృష్టికర్తయైన దేవునిచే దూతలు సృజింపబడిరని మనమెరుగుదుము. నెహెమ్యా 9:6 ఇట్లు చెప్పుచున్నది: "నీవే అద్వితీయుడవైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటిలో ఉండువాని అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది." దేవదూతలు దేవునిచే సృజింపబడినవారు.

దేవునికి పరిచర్య చేయు ఆత్మలుగా దేవుడు దూతలను సృజించారు (హెబ్రీ

1:14). దేవదూతలను గూర్చి మనకు తెలిసిన దంతయు, వారి ఆరంభము, సంఖ్య, తత్వము, తరగతి, శక్తి, పరిమితి, పని వగయిరా అంతయు దైవావేశముచే లిఖింపబడిన దేవుని గ్రంథము వలన మాత్రమే తెలిసికొనగలము. దేవ దూతలను గూర్చి వారి పనిని గూర్చి మన ఊహ జ్ఞానములు పనికిరావు.

## సరిపడినంత సంఖ్య

దేవుని పనిని జరిగించడానికి సరిపడినంత సంఖ్యలో దేవదూత లున్నారని లేఖనములలో మనకు కనబడుచున్నది. దేవుని దూతలు కోటాను కోట్లగా యున్నారని తెలియజేయుటకు దేవుడు యోహానుకు ఒక దూత ద్వారా బయలు పరచెను (ప్రక 5:11). హెబ్రీ పత్రిక లేఖకుడు వేలకొలది యున్న దూతలను గూర్చి వ్రాసాడు (హెబ్రీ 12:22).

## కావలికాయువారు

ఆదాము హవ్వలు ఏదెను నుండి వెడలగొట్టబడిన వెంటనే దూతయొక్క పని రికార్డు చేయబడెను. "అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెనుతోటకు తూర్పు దిక్కున కెరూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచు టకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గ జ్వాలను నిలువ బెట్టెను" (ఆదికా 3:24). జీవ వృక్షమును కాపలా కాయుపనిని దేవుడు కెరూబులకు అప్పగించెను.

## పాతనిబంధనలో వార్తావాహులు

పాత నిబంధనలో దేవుడు తన వర్తమానము నందించుటకు దూతలను పంపెను. హాగరు తన యజమాను రాలియైన శారా దగ్గరకు తిరిగి వెళ్ళవలెనని యెహోవా దూత ఆమెకు చెప్పెను (ఆదికా 16:9). ఆదికాండము 22:11లో దూత అబ్రాహామును పిలిచెను. దుష్టత్వములో యున్న సొదొమ పట్టణమునుండి లోతును అతని కుటుంబమును రక్షించుటకు దూతలు పంపబడిరి (ఆదికా 19:16). వారు లోతును అతని కుమార్తెలను రక్షించ గలిగిరి. లోతు భార్య దూత యొక్క హెచ్చరికను మన్నించనందున నశిం చెను. బెయేర్షబాలో ఒక బదరీవృక్షము క్రింద పండుకొని యున్న ఏలియా దగ్గరకు దూత ఒకడు పంపబడెను (1 రాజులు 19:3-5). ఆదూత అతని ప్రోత్సాహపరచి, అతనికి భోజనము సిద్ధపరచి, అతనికి హాని కలుగకుండా కాపాడెను. సింహముల బోనులో నుండి దానియేలును ఒక దూత రక్షించెను (దానియే 6:22). మరియు హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారిని మండుచున్న అగ్నిగుండము నుండి రక్షించెను (దాని 3:28).

## క్రొత్త నిబంధనలో వార్తావాహులు

జెకర్యాకు కలుగబోవు కుమారుని గూర్చి దేవుని దూత అతనికి వర్తమానము

తెలియ జేసెను (లూకా 1:11-19). యోసేపుకు ప్రదానము చేయబడిన కన్యయైన మరియ గర్భము దాల్చి రక్షకుడైన యేసుకు జనన మిచ్చునని ఒక దూత ఆమెకు తెలియజేసెను (లూకా 1:26-38). తనకు ప్రదానము చేయబడిన స్త్రీ గర్భవతియై యుండుటను గూర్చి యోసేపు సందేహించుచుండగా మరలా దేవదూత అతనికి పుట్టబోవు శిశువును గూర్చిన వర్తమానము నందించెను (మత్త 1:19-25). ఆమె కన్యక గదా? యని అతడాలోచించు చుండెను. ఆమె కన్యకయే. దేవుని దూత పరలోక సైన్యసమూహములతో గొర్రెల కాపరుల యొద్దకు వచ్చి వారికి రక్షకుని గూర్చిన సంతోషకర వర్తమానము తెలియజేసెను. ప్రభువైన క్రీస్తు జన్మించెను (లూకా 2:8-14).

## దూతలు సువార్త చాటువారు కాదు

మానవులకు ప్రభువైన యేసు సువార్తను బోధించు పని ఎన్నడు దేవదూతలకు అప్పగింపబడలేదు. రక్షణ మార్గమును ప్రకటించే బాధ్యతను దేవుడు కేవలము మానవులకు మాత్రమే అప్పగించారు (మత్తయి 28:18-20).

అపో.కా. 8:26లో సువార్త విన వలసిన ఒక ఘనుని గూర్చి దూత ఫిలిప్పు అను సువార్తికునికి తెలియ జేసెను. ఆ ఇతియొపేయ దేశపు అధికారికి సువార్తను బోధించుటకు దేవుడు తన దూతను పంపలేదు. ప్రభువు దూత ఫిలిప్పు సమరయ నుండి దక్షిణముగా వెళ్లి యెరూషలేమునుండి గాజాకు పోవు మార్గమున కందాకే రాణి యొక్క ఆర్థిక మంత్రితో కలసికొమ్మని అతనికి చెప్పెను (అపో.కా. 8:26-27). ఫిలిప్పు అతనికి క్రీస్తును గూర్చిన సువార్త బోధించి బాప్తిస్మమిచ్చెను.

ప్రార్థనలో యున్న కొర్నేలీకి దేవదూత కనబడి అతడేమి చేయవలెనో సూచించెను (అపో.కా. 10:1-3). దేవ దూతయే కొర్నేలీకి సువార్త బోధించ లేదు గాని రక్షణ వాక్యము వినుట కొరకతడు పేతురును పిలువ నంప వలెనని సూచన లిచ్చెను. వెంటనే కొర్నేలీ సీమోను పేతురుకు కబురు పంపెను. పేతురు వచ్చి అతనికిని అతని యింట నున్న వారికిని సువార్త బోధించెను. వారు వాక్యమును విని దేవుని ఆజ్ఞలకు విధేయత చూపిరి.

## విడిపించుటకు దూతలు

అపొస్తలుల కాలములో శత్రువులు చేత బంధింపబడిన వారిని విడిపిం చుటకు దేవుడు తన దూతలను వినియో గించెను. అపొస్తలులను చెరసాలనుండి విడిపించుటకు దేవుడు తన దూతను పంపెను (అపో.కా. 5:19). అపొస్తలు లను బంధించినవారు, లేదా చెరసాలకు కాపలాయున్న వారు ఆదూతను ఎన్నడూ చూడలేదు, చెరసాల నుండి అపొస్తలులు


తప్పించు కొనుట కూడా వారు చూడ లేదు. అపొస్తలుల కార్యములు 12వ అధ్యాయములో రాజైన హేరోదు అపొస్తలుడైన యాకోబును చంపించి, పేతురును కూడ పట్టుకొని చెరసాలలో బంధించి యుంచుట చూడగలము. అతనికి కావలిగా నాలుగు చతుష్ట యముల సైనికులను అతడుంచెను. 5వ వచన ములో పేతురు కొరకు సంఘము అత్యాసక్తితో ప్రార్థన చేయుట మనము చూడగలము. వారు ప్రార్థన చేయుచున్న యింటికి వచ్చి పేతురు తలుపు తట్టెను. పేతురు కొరకు సంఘము యొక్క ప్రార్థనను దేవుడు విని తన దూతను పంపి చెరసాలనుండి పేతురును విడిపించెను (అపొ.కా. 12:7).

ఒక ఓడలో పౌలు రోమాకు ప్రయాణము చేయుచుండగా అది గొప్ప తుఫానుకు గురియాయెను. అయితే దేవుని దూత ఒకడు అతనికి ప్రత్యక్షమై అతనికిని, ఓడలో నున్న వారికిని ఖచ్చితమైన హెచ్చరిక లిచ్చెను (అపొ.కా. 27:21-31).

దేవదూతలు ప్రతిసారి ఒంటరిగానే పనిచేయలేదు. ప్రభువైన యేసుక్రీస్తు అరణ్యములో శోధింపబడగా దేవ దూతలు ఆయనకు పరిచారము చేసిరి. (మార్కు 1:13). తాను ప్రార్థన చేస్తే తండ్రియైన దేవుడాయనకొరకు 12 సేనావ్యూహముల (72 వేలమంది) కంటె ఎక్కువ దూతలను పంపునని యేసు చెప్పెను (మత్తయి 26:53). బీదలాజరు చనిపోగా దేవదూతలు అతని అబ్రాహాము రొమ్మున అనుకొనుటకు కొనిపోయిరి (లూకా 16:22).


నేడు కూడ దూతలు చురుకుగా పనిచేయుచున్నారు. బైబిలు చెప్పుచున్నది గనుక యిది సత్యము. "సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి. ఆతిధ్యము చేయ మరవకుడి; దాని వలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యము చేసిరి" యని మనము హెచ్చరింపబడి యున్నాము (హెబ్రీ 13:1-2). ఆ గొప్ప విమోచన దినమందు యేసు ప్రభువు మరల వచ్చునపుడాయన ఒంటరిగా రారు. ఆయన తన పరిశుద్ధ దూతల సమూహముతో వచ్చును (మత్త 24:315; 25:31; 2 థెస్స 1-7-9).

– మికీ బర్లసన్



# పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా?
## (Will Keeping the Ten Commandments Save us?)

*- John Thiesen*



పది ఆజ్ఞలు పాటిస్తే చాలు రక్షింపబడ్తాము. దేవుడు సంతోషిస్తాడు అనే మాటలు తరుచు వింటూ యుంటాము. దేవుడు మోషేద్వారా ఈ పది యాజ్ఞలను సీనాయి కొండపై ఇశ్రాయేలు జనాంగమున కిచ్చారు. వారు ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల పొంది అరణ్యములో యుండగా ఆయాజ్ఞలు వారికి జారీచేయబడ్డాయి. సీనాయి కొండపై పదియాజ్ఞలతో పాటు అనేక ఆజ్ఞలు జారీ చేయబడినను, పదియాజ్ఞలు పాటించుటే మానవ కోటికి విధియని అనేకులు తలస్తారు.

## ధర్మశాస్త్రము శిక్షవిధించెను:

పది యాజ్ఞలు మనలను రక్షింప నేరవని బైబిలు బోధించుచున్నది. అవి రక్షింపగలిగితే యేసు క్రీస్తు ఈ లోకమునకు రావలసిన అవుసరం యేమీ లేదు. పదియాజ్ఞలతో కూడిన ధర్మ శాస్త్రము క్రీస్తుకు 1500 సంవత్సరముల పూర్వము ఇయ్యబడెను. గాని విశేషమేమంటే ప్రజలను రక్షించుటకు బదులు అది వారిని శిక్షకు గురిచేసెను. ఏలయనగా అదివారి మంచి చెడుగుల జ్ఞానము నభివృద్ధిజేసి, దాని నుల్లంఘించి నప్పుడు వారిని దేవునికి మరింత బాధ్యులనుగా చేసెను. "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏమనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడదు. ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది" (రోమా 3:20).

నిజానికి ధర్మశాస్త్రము మంచిదే అయినను, అది ప్రజల మేలు కొరకు నిర్దేశించబడినదైనను, దాని నతిక్రమించుట వలన కలుగు పాపపు అపరాధమును నిర్మూలించు శక్తి దానియందు లేకుండెను. అందరును పాపము చేసినవారే (రోమా 3:23). మరియు పాపము వలన కలుగు జీతము మరణము (రోమా 6:23). ప్రజల అపరాధమును నిర్మూలించుటకు గాను బలి అవుసరమయ్యెను. దేవుడు వారికి తాత్కాలిక పశుబలి పద్ధతిని యేర్పాటు చేసెను. అది సంస్కార రూపముగా వారి పాపమును నిర్మూలించెను గాని నిజానికి వారికి పాపక్షమాపణను సంపాదించ లేక పోయెను. "ఏలయనగా ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ 10:4). అనేక శతాబ్దముల తరువాత యేసుక్రీస్తు వచ్చి తన్ను తానే బలిగా అర్పించుకొని పాపములను పరిహరింపగలిగెను. "మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక స్వరక్తముతో ఆయన ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను" (హెబ్రీ 9:12).

## బాల శిక్షకుడు


పదియాజ్ఞలతోను, ఇంకా అనేకమైన ఆజ్ఞలతోను కూడిన మోషే ధర్మశాస్త్రము శాంతి భద్రతలను పరిరక్షించుట కనుగ్రహించబడి బాల శిక్షకునిగా పని చేసెను. క్రీస్తు వచ్చి దానిని తొలగించెను. శతాబ్దముల యనంతరము క్రీస్తు నందలి విశ్వాసము రాగా, ఇక ఆబాల శిక్షకుని ప్రయోజనము లేక పోయెను (గలతీ 3:19, 24,25). ఇప్పుడు క్రీస్తు మనకొక నూతన ధర్మశాస్త్రమునను గ్రహించి యున్నారు. అది 'విశ్వాసనియమము' అని పిలువబడుచున్నది (రోమా 3:27). ఈ నూతన నియమము క్రీస్తు యొక్క సువార్తయే. అది నమ్ము ప్రతివానిని రక్షించుటకు దేవుని శక్తియై యున్నది

(రోమా 1:16). అందువలన మోషే ద్వారా ఇయ్యబడిన ఆపాత ధర్మశాస్త్రము క్రిందనేడు ఎవడును లేడు. దాని యొద్దకు మరల వెళ్లుటకు ప్రయత్నిస్తే క్రీస్తు ద్వారా కలిగిన పాప క్షమాపణను నిరాకరించి తిరిగి శిక్షావిధినే ఎంచుకొనినట్లగును.

అట్లయితే ఇప్పుడు విగ్రహారాధన చేయవచ్చు, నరహత్య చేయవచ్చు, వ్యభించరింపవచ్చు, దొంగిలవచ్చు ఆశించవచ్చు అని యర్థమా? పది యాజ్ఞలు నిర్మూలించబడినందున పై వాటినన్నీ చేయవచ్చా? అట్లుకానేకాదు. మోషేద్వారా ధర్మశాస్త్ర మియ్యబడక ముందునుండే, ఆది నుండే ఈ నైతిక సూత్రముల నుల్లంఘించుట తప్పే. పది యాజ్ఞలు ఇయ్యబడక పూర్వమే నరహత్య తప్పు, వ్యభిచరించటం తప్పు, దొంగి లించుట మొ॥నవి తప్పు. ధర్మశాస్త్రము న్నను, లేక పోయినను ఈ నైతిక సూత్రములు మానవ హృదయముల లలో ఆది నుండి వ్రాయబడి యుండెను (రోమా 2:14-15). కయీను హేబెలును హత్య గావించి పాపము చేసెను. అప్పటికి పదియాజ్ఞలు ఇయ్య బడలేదు!

అయితే ఇప్పుడు మనం పదియాజ్ఞల వలన రక్షింపబడము, మనం చేసిన పాపముల నుండి రక్షించుటకు గాను మనకొక రక్షకుడు అవుసరం. క్రీస్తు లేకుండా ధర్మశాస్త్రము మనలను రక్షించగలిగిన యెడల, దేవుడు తన కుమారుని సిలువపై బలి ఇయ్యవలసి వచ్చి యుండక పోవును. మన నిరీక్షణను నేడు మనస్వనీతి మీదను, పాపరహిత జీవితం మీదను ఆధారపరచి మనలను మనమే మోసపుచ్చుకొనము. పదియాజ్ఞలు పాటించుచున్నామని డప్పుకొట్టు కోము. గాని మన పాపములు మోసిన యేసు నొద్దకు మనం పరుగిడాలి. ఆయనే మన ఆశ్రయం. ఆయన రక్తము ద్వారానే మనం పవిత్రులం కాగలము. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని" యేసే చెప్పెను (మార్కు 16:16).

- జాన్ థీసన్



# జీవితము యొక్క విలువను గుర్తించుట
## (Realising the value of Life)

*- Mike King*

మనము చాలా సంగతులు ఊహించుకొంటాము. ఈ ఉదయం తిరిగి లేస్తానని ఊహించుకొంటూ గత రాత్రి నిద్రపోయాము. దేవుడు మంచి వాడు. గనుక నేనులేచాను. అయితే ఈ భూమి పై నా సమయం సంపూర్తి అయి పోతే నేను మరణం లేని మరొక లోకంలో నిద్ర మేల్కొనుట సుళువే.

ఈ ఉదయం నా ఉద్యోగానికి వెళ్లుచు ప్రతివారు తమ ఉద్యోగాలకో, ఆఫీసులకో, స్కూళ్లకో త్వరత్వరగా వెళ్లుట గమనించాను. వారెంత ఆతురతతో వెళ్లుచున్నారంటే జీవితము యొక్క విలువలను మరిచిపోయి ఆదుర్దా పడు చున్నట్లగుపడ్డారు.

ఈనాటికి ఒక సంవత్సరం క్రితం నేను నా తల్లి మంచము యొద్ద నిలబడి ఆమె ప్రాణము విడుచుటచూచాను. నాటినుంచి ప్రతిదినము కొరకు నేను దేవునికి మరింత కృతజ్ఞత కలిగి యున్నాను. మానవ శరీరము జీవించుట కొరకే పోరాడుతాది. మనం జీవించి, ఈ జీవితానందములను ఆస్వాదించాలని కోరుకొనడం మన సహజలక్షణం. ఈ లోకము విడిచివెళ్లిన వారి సందర్భములో మనకు కలగు దుఃఖానికి అదొక కారణం.

మనం దిన దినం జీవించడానికి, ప్రేమించడానికి, సంతోషించడానికి మరణం ఒక గొప్ప జ్ఞాపికయై యున్నది. మన దినములెన్ని యున్నవో ఎరుగము గనుక మనకియ్యబడిన సమయంలోని ప్రతిక్షణాన్ని అనుభవించగోర్తాము. దైవజనుడైన దావీదు ఇట్లు చెప్పాడు."ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము" (కీర్తన 118:24). మరణించిన తరువాత మన జీవితాన్ని వర్ణించుటకు ఏశిలాఫలకము వర్తిం చును? సణిగేవారమా? విమర్శించే వారమా? స్వార్ధపరులమా? గమ్యము లేనివారమా? కోపిష్టులమా? ఏమని మన జీవితం చెబుతాది?

ఈ జీవితం శ్రేష్టమైనది. అది అనుగ్రహించు ఆనందాలు, తరుణాలు అంతులేనివి. నీ సమయములో కొంత వ్యక్తి గతాభివృద్ధి కొరకు, దేవుని సేవకొరకు, యితరుల క్షేమాభివృద్ధి కొరకు ఎందుకు వినియోగించరాదు? మన జీవితాన్ని యితరుల కొరకు వెచ్చించితే, దాని విలువను తిరిగిపొందే అవకాశాలు మెండు!

- మైక్ కింగ్

# పరిశుద్ధాత్మ పరిమాణములు
## (Measures of the Holy Spirit)

*- J.C.Choate*

అద్భుతములు యింకను జరిగించ బడు చున్నవని అనేకులు నమ్ముదురు. మొదటి శతాబ్దమందు అపొస్తలులు పొందిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఈనాడు దేవుని పిల్లలు కూడ పొందగలరు అని బోధించు వారు పైనచెప్పబడిన సిద్ధాంత మును ప్రకటించెదరు. పరిశుద్ధాత్మ పరిమాణములను సరిగ ఎరుగనందు వలన ఈ గందరగోళము అంతయు ఉద్భవించినది.

**1. "పరిమాణము లేకుండా క్రీస్తు పరిశుద్ధాత్మను పొందెను:**

"ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలతలేకుండ ఆత్మనను గ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును" (యోహాను 3:34). అందుచే ఆయనకు అన్నియు చేయు శక్తి అనుగ్రహించెను. ఆయన మూగవారికి మాట లాడనిచ్చెను, చెవిటి వారికి వినుటకు శక్తి నిచ్చెను, జనసమూహ ములను పోషించెను, నీటిపై నడచెను, సముద్రము నణచెను, చనిపోయిన వారిని బ్రతికిం చెను. అన్నిటికంటె గొప్పగా ఆయన చనిపోయి బ్రతికెను. కాని ఎందుకు? వాక్యమును స్థిరపరచి విశ్వాసులనుగా చేయుటకు (యోహాను 20:30,31).

**2. పరిశుద్ధాత్మ బాప్తిస్మము క్రొత్త నిబంధనలో రెండు సందర్భములలో మాత్రమే జరిగెను:**

మొదటగా అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2). దీనికి ముందుగనే వారిని సర్వసత్యములోనికి నడిపించుటకు ఆదరణ కర్తను పంపించెదనని క్రీస్తు వారికి వాగ్దానము చేసెను (యోహాను 16:13). క్రీస్తు వెళ్ళిపోవు చుండెను. అయితే అపొస్తలు లకు యింకను నడిపింపు అవుసరమని గ్రహించి వారిని నడిపించు నిమిత్తము పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన తరువాత యితర భాషలలో మాటలాడు శక్తి వారికి కలిగెను. వారు కుంటివారిని బాగుచేసిరి, రోగులను స్వస్థ పరిచిరి, చనిపోయిన వారిని లేవదీసిరి. అద్భుత ములు చేయగల్గునట్లు యితరులపై వారు చేతులుంచిరి. అట్టి శక్తిని వారు కలిగియుండిరి.

రెండవది-కొర్నేలి యింటి వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి. యూదులవలె అన్యజనులను కూడ

దేవుడు అంగీకరించునని తెలియ జేయుటకు యిది జరిగెను (అపొ.కా. 10:11). వారు దానిని పొంది, అన్య భాషలలో మాటలాడుట ద్వారా దానిని నిరూపించినప్పుడు "మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా?" అని పేతురు ప్రశ్నించెను (అపొ.కా. 10:47). దీనిని గూర్చి పేతురు యిట్లు వర్ణించెను: "నేను మాటలాడ నారంభించి నప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను'' (అపొ.కా. 11:15). విశ్వాసులందరి వలె కొర్నేలి యింటివారికి పరిశుద్ధాత్మ కలిగెను అని పేతురు చెప్పుటలేదని గమనించుము. గాని వారు అపొస్తలులు పొందిన రీతిగ పరిశుద్ధాత్మను పొందిరి.

**3. చేతులుంచగా కలుగు పరిశుద్ధాత్మ పరిమాణము:**

చేయవలసిని పని ఎక్కువగుట చేతను, అపొస్తలులు కొద్ది మంది యగుట చేతను, వారు పరిశుద్ధాత్మ శక్తిని యితరులు పొందగల్గునట్లు వారిపై చేతులుంచిరి. మొదట ఏడుగురిపై అపొస్తలులు తమ చేతులుంచిరి. (అపొ.కా. 6:6). ఫిలిప్పు వంటి సువార్తికులు సమరయకు వెళ్ళి అద్భుతములు చేయు శక్తిని యిట్లు పొందగల్గిరి. దాని ద్వారా అనేకులు సువార్తకు లోబడిరి. కాని ఫిలిప్పు ఈ శక్తిని ఇంకొకరికి యిచ్చుటకు వీలులేకుండెను. తరువాత అపొస్తలుడైన పేతురు యోహాను యెరూషలేము నుండి వచ్చి అద్భుతములు చేయు శక్తిని పొందగల్గునట్లు జనులపై చేతులుంచిరి. (అపొ.కా. 8:14, 17).

**4. సాధారణ రీతిగ లభించు పరిశుద్ధాత్మ పరిమాణము పొందిన వారు:**

అపొస్తలులు చేతులుంచగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారు తప్ప అందరు పరిశుద్ధాత్మ వరమును సామాన్య పరిమాణములో పొందిరి. దీనిని పొందిన వాడు పరిశుద్ధాత్మను పొందును గాని అద్భుత శక్తిని కాదు. పెంతెకోస్తు దినమున పేతురు "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:38).

పరిశుద్ధాత్మ బాప్తిస్మము అపొస్తలులకు మాత్రమే వాగ్దానము చేయబడెను. ప్రభువుచే అది అనుగ్రహించబడెను; అది వారిని సర్వ సత్యములోనికి నడిపించుటకు, వాక్యమును స్థిరపరచుటకు, క్రొత్త నిబంధనను వ్రాయుటలో సహాయకారిగ యియ్యబడెను. కొర్నేలి యింటివారైతే నీటి బాప్తిస్మము పొందక

మునుపే వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి.

చేతులుంచుట ద్వారా పరిశుద్ధాత్మను పొందు వరము అపొస్తలులకు మాత్రమే అనుగ్రహించబడెను. అపొస్తలులు, వారు చేతులుంచిన వారు మరణించగా ఆత్మ సంబంధమైన అద్భుత కార్యములు సమాప్తి ఆయెను.

అప్పటికి క్రొత్త నిబంధన సంపూర్తిగా లిఖింపబడుట చేతను, దాని ద్వారా మానవుడు సత్యము నందు నడిపించ బడుటకు ఉద్దేశింప బడుటచేతను, వాటి అవసరము ఇంక లేక పోయెను (యాకోబు 1:25, 2తిమో 3:16,17).

అయితే ఈనాడు కూడ పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందితిమని, అద్భుతములు చేయగల శక్తి ఉన్నదని చెప్పుకొనువారి సంగతి యేమి? వారు మోసగించబడి, తప్పుగా నడిపింపబడిన వంచకులై యున్నారు. వారు దేవుని చిత్తప్రకారము చేయలేనప్పుడు ఆత్మవారిని ఎట్లు నడిపించగలదు? బైబిలునందు లేని సంఘము లోనికి పరిశుద్ధాత్మ వారిని నడిపించునా? మానవకల్పిత నామ ములు ధరింపనీయునా?

అట్లు ఎన్నడు కానేరదు. నిజముగా వారికి అద్భుత శక్తి ఉన్న యెడల అపొస్తలులు, యేసుక్రీస్తు చేసిన వాటన్ని టిని చేయగలరు. వారు డంబములను చెప్పుకొనుటయే తప్ప ఏమియును చేయలేరు. నా మిత్రుడా, వారి అబద్ధ బోధలను బట్టి మోస పోకుము. బైబిలు మాత్రమే నీ మార్గదర్శిగా ఉండనిమ్ము.

– జె.సి. ఛోట్


గమనిక:

సత్యవాణి టి.వి. కార్యక్రమములను
ప్రతి బుధవారము సాయంత్రం
**6:30** గంటకు
రక్షణ ఛానల్ లోను, శనివారం
ఉదయం 8 గంటలకు
ఆరాధన ఛానల్ లోను,
మరియు
ఆదివారం సాయంత్రం
**6:00** గంటలకు శుభవార్త
ఛానల్‌లోను చూడండి.

మా అడ్రస్
సత్యవాణి, పోస్ట్‌బాక్స్ - **80**,
కాకినాడ - **533 001**

# క్రైస్తవుని మొదటి ప్రేమ
## (The Christian's First Love)

*- Don L.Norwood*



క్రైస్తవులైన మొదట్లో ప్రజలు తాము రక్షింపబడినందుకు చాల ఉత్సాహ వంతులుగా యుంటారు. వారు ఈ లోకానికంతా సువార్త చాటించాలనే ఆసక్తి కలిగి యుంటారు, అత్యాసక్తి కలిగియుంటారు. వారు ప్రభువును ప్రేమిస్తూ ఆయనను గూర్చి అనేకులకు చాటాలని కోరుదురు. తన ప్రజలు ఎప్పుడు ఇట్లే యుండాలని ప్రభువు కోరుచున్నారు (1 కొరింథీ 15:58; 2 కొరింథీ 5:14-15).

యేసు యొక్క నిజమైన శిష్యుడు

ఉపదేశింపబడుటకు ఆయన సేవలో వినియోగింపబడుటకు ప్రభువుకు సమర్పించుకొంటాడు (లూకా 14:33; గలతీ 2:20; రోమా 12:1-2). అట్టివాడు మేలు చేయుటయందు ఎన్నడు విసుగు జెందడు (గలతీ 6:9). క్రీస్తు సేవచేయుటలో ఆత్మయందు తీవ్రత గల వాడై యుంటాడు (రోమా 12:11).

మొదటి శతాబ్దములో ఎఫెసులో యున్నవారు తమ మొదటి ప్రేమను ఎట్లో కోల్పోయారు. మొదట్లో వారు క్రీస్తుకు ప్రథమ స్థానాన్ని అన్ని విషయాల్లో యిచ్చేవారు. వారు సత్యమును బోధించారు (ప్రక 2:2). మరియు అబద్ధబోధలను సహించేవారు కాదు. వారు ఓపికతో పట్టుదల కలిగి అలసట చెందిన వారు కాదు (ప్రక 2:3). వారాయన కొరకు శ్రమపడ్డారు, అయినను తమ మొదటి ప్రేమను కోల్పోయారు.

కొందరు సత్యాన్ని బోధిస్తూ ఆరాధ నాంశములను పైపైనే చేసేవారు ఉన్నారు. గాని వారు సరియైన హృద యము కలిగి ఆరాధించరు.

ఆయనకు విధేయతతో చేయు ప్రతి సంగతి కూడ యదార్ధమైన ప్రేమను బట్టి చేయబడవలెను (1 కొరింథీ 13:1-3). లేదా అది వ్యర్ధమైనదే. ఆయనకు చేయు సేవ ప్రేమవలన గాక విధి నిర్వహణగా చేసిన యెడల అది అంగీకరిం చబడదు. యిది క్రైస్తవులు నేర్చుకొనదగిన ప్రాముఖ్య మైన పాఠము.

మనము నేర్చుకొనవలసిన మరి యొక పాఠము ఏమంటే మనము ఆయన బోధయందు నిలిచియుండాలి. "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుందురని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 8:31). "క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2 యోహాను: 9-10).

– డాన్ నార్వుడ్



# నిరీక్షణ
## (Hope)

*- Roy V. Palmer*



కొలొస్సయులలో యున్న క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు. “పరలోకమందు మీ కొరకు ఉంచబడిన నిరీక్షణను బట్టి క్రీస్తు యేసునందు మీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు పరిశుద్ధ లందరిమీద మీకున్న ప్రేమను గూర్చియు మేము విని యెల్లప్పుడు మీ నిమిత్తము ప్రార్ధన చేయుచు మన ప్రభువగు

యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము" (కొలస్స 1:3-4). మరల,"పునాదిమీద కట్టబడిన వారై స్థిరముగా ఉండి మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక విశ్వాసమందు నిలిచి యుండిన ఇది మీకు కలగును" అని అతడు చెప్పాడు. కొలస్స 1:26-27లో, "మరుగు చేయబడియున్న మర్మమును సంపూర్ణ ముగా ప్రకటించుటకు మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము నేను ఆ సంఘము నకు పరిచారకుడనైతిని" యని వ్రాసాడు.

"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలిచి యుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము" (రోమా 5:1-2). అంతేకాదు శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమల యందును అతిశయపడుదము. "ఎందు కనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గు పరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడి యున్నది." (రోమా 5: 3-5).

క్రీస్తు నందు మహిమను గూర్చిన నిరీక్షణ: ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై యున్నాము. రోమాలోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు. "కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణగల వారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపును గాక" (రోమా 15:13). "ఏలయనగా మనము నిరీక్షణ కలిగిన వారమై రక్షింపబడితిమి. నిరీక్షింపబడునది కనబడునప్పుడు నిరీక్షణతో పని యుం డదు. తాను చూచుచున్న దాని కొరకు ఎవడు నిరీక్షించును? మనము చూడని దాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము" (రోమా 8:24-25). నిరీక్షణ వలన మనము రక్షింపబడుదుము. "నిరీక్షణ గలవారమై సంతోషించుచు శ్రమ యందు ఓర్పుగల వారమై ప్రార్థనల యందు పట్టుదల కలిగి యుండుడి' (రోమా 12:12).


క్రైస్తవుని నిరీక్షణను అబద్ధ మాడజాలని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెను. (తీతు 1:2).

"ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు ఈ లోకములో స్వస్థ బుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించు చున్నది. ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి సత్క్రియల యందాసక్తిగల ప్రజలను తనకోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అర్పించుకొనెను" (తీతు 2:11-14).

మరల తీతు 3:5-7లో పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు. "మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగ జేయుటద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృప వలన నీతిమంతులమని తీర్చబడి నిత్య జీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను".

1పేతురు 1:3-5లో అపొస్తలు డిట్లనుచున్నాడు. "మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక, మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవ ముతో కూడిన నిరీక్షణ మనకు కలుగు నట్లు అనగా అక్షయమైనదియు నిర్మలమై నదియు వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను. కడవరి కాలమందు బయలు పరచబడుటకు సిద్ధముగా నున్న రక్షణ మీకు కలుగునట్లు విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడ బడు మీకొరకు ఆస్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడి యున్నది"


– రోయ్ పామర్



# శాంతిని కోరుకొనుట

## (Seeking Peace)

*- E.Claude Gardner*



సంఘములోను, సమాజములోను కూడ ఐక్యత కలిగి యుండుట మేలును మనోహరమునై యున్నది. "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము" అని దావీదు పలికాడు (కీర్తన 133:1). మనము అశాంతిని గాక శాంతిని కోరుకొనేవారుగ యుండాలి.

మనమందరము ఏక తాత్పర్యము, యేక మనస్సు కలిగి యుండాలి (1 కొరింథీ 1:10). దేవుని యెడలను ఒండొరుల యెడలను ప్రేమ కలిగి యుంటే సహోదరులందరి క్షేమమును కోరుకొందుము. "నిష్కపటమైన ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారైయుండి యొకని నొకడు హృదయ పూర్వకము గాను మిక్కటముగాను ప్రేమించుడి" యని పేతురు చెప్పాడు (1పేతురు 1:22).

దేవుని బిడ్డలముగా మనము తండ్రి యొక్క మాటలను వినాలి, ఆయనకు లోబడాలి. ఆయన తన వాక్యములో యేమి బోధించినా దానిని మనం

అంగీకరించాలి. ఆ సత్యము ప్రజలం దరికీ సమానముగా వర్తించును. ఆయన ఆత్మీయ కుటుంబములోయున్న వారికి, బయట వారికి కూడ వర్తించును. ఇహపరములయందు అమలులో యుండే గ్రంథము బైబిలు. మరియు దానివలనే ఒకానొక దినమందు మనమే తీర్పు తీర్చబడును (2 తిమో 3:16,17; మత్తయి 16:19; యోహాను 12:48).

అప్పుడప్పుడు ఆందోళన కలిగించు సమస్యలుద్భవించునని మనం ఎరుగుదుము. ప్రజలను గూర్చిన ప్రేమను బట్టి అట్టి సమస్యలను యదార్ధ హృదయముతో న్యాయ సమ్మతముగా పరిష్కరించు కొందుము. ఏది మంచిదో దానినే మనము చేయగోర్తాము.

యిట్టి సమస్యలుద్భవించగా, ఎవరో చెప్పినది గాక ఆ సమస్యను గూర్చిన వాస్తవములను మనము తెలిసికోవాలి. ఇద్దరి మధ్య నున్న సమస్య అయితే ఇరు పక్షములనుండి వాస్తవము లన్నిటిని తెలిసికొన్నామా? ఇద్దరు నమ్మదగిన వాస్తవములనే చెప్పుచున్నారా?

సమస్యలుద్భవించినప్పుడు “ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి” యని ఆత్మావేశము వలన యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:11). పరసంబధమైన జ్ఞానమును గూర్చి చెబుతూ, “అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధాన కరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేష ధారణయైనను లేనిదియునై యున్నది. నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును” అని అతడు చెప్పాడు (యాకోబు 3:17-18).

ఏదైనా సంఘర్షణ బైబిలు సూత్రములను బట్టి జ్ఞానముతో పరిష్కరింప బడిన యెడల శాంతి, సమాధానములు, ఐక్యత నెల కొల్ప బడును.

– క్లాడ్ గార్డనర్



# క్రైస్తవులను దేవుడు ఆదుకొనును
# (God Cares for Christians)

*- Garry Hampton*

తమ ఇబ్బందులలో దేవుడు వారిని విడిచిపెట్టేసారని క్రైస్తవులు కొన్నిసార్లు తలంచ వచ్చును. గాని చివరకు మేలు కలుగునిమిత్తము దేవుడు సమస్తము సమకూర్చి జరిగించును. "దేవుని ప్రేమించువారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28).

దేవుని ప్రేమించు వాడు దేవుని చిత్త ప్రకారము జీవించునని యోహాను చెప్పుచున్నాడు (2 యోహాను:6) తాము మోయలేని భారములను మోయవలెనని దేవుడు తన ప్రజలను ఎన్నడు కోరడు (1 యోహాను 5:3). నశించిన వారంద రని దేవుడు సువార్త ద్వారా పిలుచు చున్నారు (2 థెస్స 2:13,14). విశ్వాసముతో ఆయన పిలుపునకు లోబడినవారికి మేలు కలుగుటకు సమస్తము సమకూడి జరుగును (మత్తయి 7:21). ఇంకో మాటలో వారు పర లోకము చేరుకొందురు.

ఆయనను ప్రేమించి స్వీకరించు మనుష్యుడెట్టివాడో దేవుడు ముందుగానే ఎరిగి యుండెను. మనముగతాన్ని ఎట్లు ఎరిగి యున్నామో, దేవుడు భవిష్యత్తును అట్లు ఎరిగియున్నారు. గత చరిత్ర నెరిగినంత మాత్రమున అది సంభవించ లేదు. ఆయనకు విధేయులైనవారు అపరాధభారము నుండి విడుదల పొందు దురని దేవుడు ముందుగానే నిర్ణయిం చెను. వారు నీతిమంతులని తీర్చబడి, పరలోకమునకు చేర్చబడి మహిమ పరచబడుదురు (రోమా 8:29-30).

**క్రైస్తవులను గూర్చి దేవుడు చింతిం చును:**

"దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?'' యని అపొస్తులుడైన పౌలు అడుగుచున్నాడు (రోమా 8:31). తన వారిని గూర్చిన చింతనను బట్టి వారికొరకు ఆయన బలియాగము చేసెను.

"తన సొంతకుమారుని అను గ్రహిం చుటకు వెను తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకు ఎందుకు అనుగ్రహింపడు?'' (రోమా 8:32). ఇతరులకొరకు తన సొంత

కుమారుని అనుగ్రహించిన వాడు వారికి ఏమేలును కొదువ చేయడు.

దేవుడేర్పరచుకొనిన వానిని దేవుడు తప్ప మరెవడు నిందింపజాలడు. దేవుడు అపరాధములనుండి విడిపింపబడిన వారని మనలను గూర్చి పలికియున్నారు. మన పక్షమున విజ్ఞాపన చేయుటకు క్రీస్తు ఉత్తరవాదిగా సంసిద్ధుడై యున్నారు (రోమా 8:33-34).


క్రైస్తవులు విజేయులకంటె గొప్పవారు

శత్రువులు మనలను వధించబడిన గొర్రెలవలె భావించవచ్చును, గాని మనము పాపమును మరణమును జయించిన వారము (రోమా 35-39). మనలను ప్రేమించు రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు గొప్ప విజయము అనుగ్రహింపబడియున్నది. ''మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసునందు దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను" (రోమా 8:37-39).

ముగింపు

దేవునికి నమ్మకముగా యున్నవాడు చివరకు పరలోకపు మేలును పొందునని నిర్ధారణ ఇయ్యబడెను. అపరాధము నుండి దేవుడతనిని విడిపించారు, మహిమకు అప్పగించారు. తనకు అవుసరమైన మేలు లనను గ్రహించుటకు సృష్టికర్త సిద్ధముగా యున్నారు. గనుక దేవుని ప్రేమనుండి ఎడబాపుశక్తి యేమీ లేదు. దేవుడతని గూర్చి చింతించుచున్నాడనే నమ్మకముతో క్రైస్తవుడు తన జీవన యాత్ర కొనసాగించుకొనవచ్చును.

- గేరీ హేంప్టన్



# క్రైస్తవుడు నశించగలడా?
## (Can a Christian be lost?)

*- Jerry Jenkins*



ప్రభువుచే పాపక్షమాపణ నొందిన వాడు తదుపరి తానేమీ చేసినను ఎల్లప్పుడు రక్షింపబడిన స్థితిలోనే యుండుననను సిద్ధాంతము విన సొంపుగానే యున్నది గాని అదిదేవుని వాక్యమునకు విరుద్ధముగా యున్నది.

"నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యము నుండి తొలగి పోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్లించువాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను" (యాకోబు 5:19-20). ఈ లేఖనము రక్షింపబడినవారికి చెప్పబడినదని గమనించుము. వారు క్రైస్తవులు, దేవుని కుటుంబసభ్యులు. యాకోబు వారిని సహోదరులని సంబోధించాడు. ఇంకా యేమంటే రక్షింపబడినవాడు సత్యము నుండి తొలగిపోయినప్పుడు లేక మార్పు నొందనప్పుడు అతని ఆత్మ నశించును. యిది మొదటి మరణం కాదు. అది అందరికీ సంభవించును (హెబ్రీ 9:27). గనుక ఇక్కడ చెప్పబడి నది రెండవ మరణము. రెండవ మరణమును గూర్చి బైబిలు ఇట్లు చెప్పుచున్నది. "మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను, ఈ అగ్నిగుండము రెండవ మరణము" (ప్రకటన 20:14).

సత్యమునుండి తొలగిపోయిన వారు మార్పు చేయబడవచ్చును. అపో. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "సహోదరులారా, ఒకడు ఏతప్పిదములో నైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో

ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచి దారికి తీసికొని రావలెను" (గలతీ 6:1). వారిని పునరుద్ధరించుటలో వారెందుకు పడి పోయారో కారణాలను గమనించుట మంచిది. వాటిలో కొన్ని నిరుత్సాహము, ఆత్మీయ ఎదుగుదల లేకపోవుట, ఈలోకాశలు, ధనాశలు, కామాతురత, నిర్లక్ష్యము, గాయ పరచబడిన హృదయము, దుష్టత్వము, అహంకారమము మొదలగునవి.

అట్టివారు తిరిగి ఎట్లు రావాలి? మారుమనస్సు పొందాలి, తమ తప్పిదముల నొప్పుకోవాలి, ప్రార్థించాలి, "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహా 1:9).

తప్పుచేయుచున్న తన బిడ్డలను గూర్చి దేవుడు చింతించుచున్నారు. మారుమనస్సు పొందు ఒక్కపాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. తప్పిపోయిన కుమారుడు తిరిగి రాగా గొప్ప విందు చేయబడెను. పడిపోయిన తన బిడ్డలను గూర్చి దేవుని కున్న ఆసక్తిని యిది మనకు వర్ణించుచున్నది.

దేవునితో నీ సంబంధము ఎట్లున్నది? తీవ్రముగా ఆలోచించు. నీ జీవితంలో యున్న ఆత్మీయ క్షామమును గుర్తించు. దేవుని సంఘము నుండి దూరమై నశించిన స్థితిలో యున్న దానిని గమనించు. తప్పిపోయిన కుమారునివలె "నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్లుదునని" చెప్పగలవా? నీవట్లు చేస్తే పరలోకంలో నిన్ను గూర్చి గొప్ప సంతోషము కలుగును. దావీదు ఇట్లన్నాడు: "నా మార్గములు నేను పరిశీలన చేసి కొంటిని. నీ శాసనముల తట్టు మరలు కొంటిని. నీ ఆజ్ఞలు అనుసరించుటకు నేను జాగు చేయక త్వరపడితిని" (కీర్తన 119:59-60).

– జెర్రీ జెంకిన్స్



# కొనియాడదగిన హన్నా
## (Adorable Hannah)

*- Kabita Gootam*



ఎఫ్రాయిము మన్యంయందు రామ తయిమ్సోఫీము పట్టణమునకు చెందిన ఎల్కానా అను లేవీయుడు ఒకడుండెను. అతడు కహాతువంశానికి చెందిన వాడు (1 దినవృ 6:22-27). అతనికి ఇద్దరు భార్యలు. వారిపేర్లు హన్నా, పెనిన్నా. అనగా భావం, దయ, ముత్యము. పెనిన్నాకు పిల్లలున్నారు గాని హన్నా గొడ్రాలు. ప్రతి యేటా కుటుంబమంతా షిలోహునందలి దేవుని అలయమునకు వెళ్లి అక్కడ బలి అర్పించి ఆరాధించే వారు. ఎల్కానా, హన్నాను ప్రేమించే వాడు. "యెహోవా ఆమెకు సంతు లేకుండా చేసి యున్న హేతువును బట్టి ఆమె వైరియగు పెనిన్నా వల్ల ఆమె హృదయం దుఃఖపడెను. ఆమె విసికి

కలత చెంది బహుగా ఏడ్చి దేవుని సన్నిధిని ప్రార్థించెను. దేవుని సన్నిధిలో ఒక మ్రొక్కుబడి చేసికొంది. "సైన్యముల కధిపతి యగు యెహోవా, నీ సేవకు రాలినైన నాకు కలిగిన శ్రమను చూచి నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసికొని, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయ చేసినయెడల, వాని తల మీదికి క్షౌరపు కత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినము లన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసికొనెను. ఆమె యెహోవా సన్నిధిని ప్రార్థన చేయుచుండగా ఏలి ఆమె నోరు కనిపెట్టుచుండెను (1సమూ 1:10-11).

దుఃఖితురాలైన హన్నా తన ఆత్మను దేవుని సన్నిధిలో క్రుమ్మరించుకొనినపుడు దేవుడు ఆమె ప్రార్థన ఆలకించారు. ఆమె గర్భవతియై కుమారుని కన్నది. "నేను యెహోవాకు మ్రొక్కుకొని వీని నడిగితినినని అతనికి సమూయేలు అని పేరు పెట్టింది".(20వ) ఆమె అతనికి పాలు మాన్పించి అతనిని దేవుని సన్నిధికి తీసి కొని వచ్చి యాజకుడైన ఏలీతో ఇలా అన్నది: "ఈ బిడ్డను దయచేయుమని యెహోవాతో నేను చేసిన మనవినిబట్టి ఆయన నాకనుగ్రహించెను. కాబట్టి నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్ఠించు చున్నాను. తాను బ్రతుకు దినము లన్నియు వాడు యెహోవాకు ప్రతిష్ఠితు డని చెప్పెను. "ఈ బిడ్డను దయ చేయుమని యెహోవాతో నేను చేసిన మనవిని ఆయన నాకనుగ్రహించెను. కాబట్టి నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్ఠించుకున్నాను, తాను బ్రదుకు దినములన్నిటను వాడు యెహోవాకు ప్రతిష్ఠితుడని చెప్పెను. అప్పుడు వాడు యెహోవాకు అక్కడనే మ్రొక్కెను హన్నాలోని గొప్ప కలవరము, దు:ఖము ఆమెను దేవునికి దగ్గరగా తీసుకు వచ్చింది. యాకోబు 4:8లో యాకోబు అంటాడు "దేవుని యొద్దకు రండి అప్పుడాయన మీ యొద్దకు వచ్చును". మనం ఎదుర్కొనే శ్రమలు, బాధలు మన విశ్వాసానికి పరీక్ష. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడునదిగదా! దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధన చేత పరీక్షకునిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును (1 పేతురు 1:7). కీర్తనలు 50:15లో ఇలా చెప్పబడింది "ఆపత్కాలమున నీవునన్ను గూర్చి మొర్రపెట్టుము నేను నిన్ను విడిపించెదను నీవు నన్ను మహిమ పరచెదవు." ఇశ్రాయేలు రాజైన దావీదు ఇలా పాడుచున్నారు: ప్రభువా నేను నీకు మొరపెట్టగా నీవు ఉత్తరమిచ్చితివి. "ప్రభువు కన్నులు నీతి మంతులు మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపును ఉన్నవి. గాని ప్రభువు ముఖము

కీడుచేయు వారికి విరోధముగా ఉన్నది (1 పేతురు 3:12). దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును (యోహాను 9:31).

నాజీరు చేయబడినవాడై దేవుని భయముతో ఆబిడ్డను పెంచుటకు, వాని జీవితకాలమంతా దేవుని సేవించునట్లు వానిని పెంచుటకు హన్నా మ్రొక్కుకొంది. బాలుడైన వానికి దేవునికి మ్రొక్కడం తెలిసింది (28వ). "బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైన వప్పుడు దాని నుండి తొలగిపోడు. (సామె 22:6). యాకెబెదు మోషేను దేవుని భయంతో పెంచింది. తన స్వంత తల్లి ద్వారా ఫరోకుమార్తె యొక్క కుమారుడుగా మోషే పెంచబడ్డాడు (నిర్గ 2:5-10). తిమోతిని అతని అవ్వ అయిన లోయి, తల్లి అయిన యునికేలు దేవుని భయంలో పెంచారు (2 తిమో 2:5). "......ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" అని పౌలు ఎఫెసీ 6:4లో వ్రాస్తున్నారు.

హన్నా ఒక మగబిడ్డను అడిగింది. దేవుడు ఆమెకు మగ బిడ్డను ఇచ్చారు. ఆమె అతనికి సమూయేలు అని పేరు పెట్టింది. ఆమె బాలుడైన సమూయేలును దేవుని మందిరముకు తెచ్చి తన మ్రొక్కుబడి చెల్లించుకుంది. " ఈ బిడ్డను దయచేయుమని యెహోవాతో నేను చేసిన మనవిని ఆయన నాకను గ్రహించెను..... తాను బ్రతుకు దినములన్నింటను వాడు యెహోవాకు ప్రతిష్ఠతుడని చెప్పెను. అప్పుడు వాడు యెహోవాకు అక్కడనే మ్రొక్కెను," (1 సమూ 1:27-28). తన బిడ్డనుండి దూరంగా ఉండడం ఒక తల్లికి కష్టమైనప్పటికి వాడు బ్రతుకు దినములన్నీయు దేవునికి సేవ చేయాలనే ఉద్దేశంతో హన్నా తన కుమారుని దేవుని మందిరమునకు తీసుకు వచ్చింది "నీవు నీ దేవుడైన యెహోవాకు మ్రొక్కుకొనిన తరువాత ఆ మ్రొక్కుబడిని చెల్లించుటకు తడవు చేయకూడదు. నీదేవుడైన యెహోవా తప్పక నీ వలన దానిని రాబట్టుకొనును. అదినీకు పాపమగును". (ద్వితి 23:21-22).

న్యాయాధిపతులలో ఒకడైన యెఫ్తా యెహోవాకు మ్రొక్కుకొన్నాడు ఎట్లనగా- నీవు నాచేతికి అమ్మోనీయులను నిశ్చయముగా అప్పగించిన యెడల.. ..నాయింటి ద్వారమునుండి బయలుదేరి వచ్చునదేదో.....దహన బలిగా దాని నర్పించెదననెను. (న్యాయాధి 11:29-40). అతని మ్రొక్కుబడి చొప్పున అతడు తన కుమార్తెను దేవునికి బలిగా అర్పించాడు "నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనిన యెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము, బుద్ధిహీనుల యందు ఆయనకు ఇష్టము లేదు''


(ప్రసంగి 5:4,5).

ఏశావు నుండి పారిపోతూ యాకోబు కూడా ఒక మ్రొక్కుబడిచేసుకున్నాడు "నేను తిరిగి నా తండ్రి యింటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడైయుండి తినుటకు ఆహారమును ధరించుకొనుటకు వస్త్రములను దయ చేసిన యెడల యెహోవా నాకు దేవుడై యుండును. మరియు నేను స్థంభముగా నిలిపిన ఈరాయి దేవుని మందిరమగును. మరియు నీవు నాకిచ్చు యావత్తులో పదియవంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను", (ఆది.కా. 28:20-22).

హన్నా కొనియాడదగినది ఎందుకనగా తనకు కలిగిన అతివిలువైన దానిని దేవునికి ఇచ్చివేసింది. ఎందుకనగా కుమారులు యెహోవా ఇచ్చు స్వాస్థ్యము, గర్భఫలము దేవుడనుగ్రహించు బహుమానము (కీర్త 127:3) విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము తనకు ఒక్కడై యున్న కుమారుని దేవునికిచ్చుటకు సంకోచించ లేదు (ఆది 22 అధ్యా) "అబ్రహాము శోధించబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో ఆ అబ్రహాము మృతులను సయితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై తన యేక కుమారుని అర్పించి ఉపమానముగా అతనిని మృతులలో నుండి మరల పొందెను" హెబ్రీ 11:17-19). తన జీవనమంతా దేవునికి ఇచ్చిన పేదవిధవరాలిని యేసు ప్రభువు మెచ్చుకున్నారు (లూకా 21:4). "మీరు ప్రతి విషయములోను అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును మీకు మాయెడలనున్న ప్రేమయందును, ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో అలాగే మీరు ఈ కృపయందు కూడ అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి," ( 2 కొరింథీ 7:9-7).

హన్నా తన కష్ట సమయంలో దేవుని కృపా సింహాసనాన్ని ఆశ్రయించింది. బాలుడైన సమూయేలును దైవ భయంతో పెంచింది. వాడు బ్రతుకు దినములన్నీయు యెహోవాకు సేవ చేయునట్లు వానిని దేవుని మందిరమందు విడిచి తన మ్రొక్కుబడి నిలుపుకొన్నది. ఆయన మనకు అనుగ్రహించిన అనేక విధములైన ఆశీర్వాదముల కొరకై మనము కూడా హన్నావలె ఎల్లపుడు కృతజ్ఞత గలవారంగా ఉండాలి.

– కవిత గూటం



# మీయింటిని గూర్చి నీ పిల్లలు యేమి గుర్తుంచుకొంటారు?

**(What will your children Remember about your Home?)**

*- W. Douglass Harris*



తమ యింటిని గూర్చి తమ పిల్లలు ఎట్లు గుర్తుంచుకొంటారో యని క్రైస్తవ తలిదండ్రులు ఆలోచించుకోవాలి. తప్పిపోయిన కుమారుడు తన తండ్రి యింటిని గుర్తు తెచ్చుకొని తిరిగి వచ్చాడు (లూకా 15:16-20). తన తరుణములను పాడుచేసికొనిన జ్ఞాపకముల వలన ధనవంతుడు అగ్నిజ్వాలలో నిత్యము బాధ ననుభవించుచున్నాడు (లూకా 16:25), మంచికైనా చెడుకైనా జ్ఞాపకములు గొప్పశక్తి వంతములు. బాల్య దశలోనే ఏర్పడిన అభిప్రాయ ములు మన బిడ్డల యొక్క భవిష్యత్తును తీర్చి దిద్దగలవు. జ్ఞాపకాలు సంపదను సరిచేయును, భేదములను తొలగించును, యౌవనమును అదుపుచేయును, వృద్ధాప్యమును సంతోషపరచునని ఒకరు చెప్పారు.

**నీ పిల్లలు నీ గృహాన్ని ఎట్లు జ్ఞాపకం చేసుకొంటారు?** దేవుని యందును, బైబిలునందును నీకున్న విశ్వాసమును వారు జ్ఞాపకముంచు కొందురా? తలిదండ్రుల విశ్వాసమును పిల్లలు మొదట్లో అవలంబించుదురు. తదుపరి దేవుని గూర్చిన రుజువులను పరీక్షించి తమ విశ్వాసమును బలపరచుకొందురు. (రోమా 10:17). తలిదండ్రులు దేవుని

యందు నమ్మికలేని వారైతే పిల్లలుకూడ నమ్మికయుంచరు. తన తల్లి అతనికి బోధించిన సంగతులను సొలొమోను సామెతలు 31:1-9లో వివరిస్తాడు. హెబ్రీ 11లో వర్ణించబడిన విశ్వాస వీరులతో వారు నడిచినట్లు మన పిల్లలు జ్ఞాపక ముంచుకొంటారా?

సంఘకూటములన్నిటికీ మీరు హాజరైనట్లు వారు గుర్తుంచుకొందురా? దీని కంటే నీ బిడ్డలను గొప్పగా ప్రభావితం చేయునది ఇంకొకటి యేదీవుండదు. సరియైన హేతువు లేకుండా తలిదండ్రులు ఆరాధనకు వెళ్ళకపోతే పిల్లలు దీనిని గమనిస్తారు. హోమ్ వర్క్ చేసికొనుటకు పిల్లలను ఆరాధనకు వెళ్లకుండా యుండుటకు అనుమతినిస్తే, తలిదండ్రుల దృష్టిలో యేది ప్రాముఖ్యమో పిల్లలు గమనిస్తారు. తలిదండ్రులు ఆదివారం ఉదయము మాత్రమే క్రైస్తవులుగా యుంటే పిల్లలు దానిని గమనిస్తారు, వారివలె తయారవుతారు. తదుపరి బలహీనులై దేవునినుండి దూరమైపోతారు. పిల్లల యెదుట ఉంచబడిన మాదిరి అత్యంత శక్తివంతమైనది. బైబిలును గూర్చి, సంఘమును గూర్చి, ఆరాధనను గూర్చి మన పిల్లలు ఎదిగిన తరువాత వారు ఎట్టి జ్ఞాపకము కలిగి యుండాలని మనము కోరుకొనుచున్నాము?

తమ తల్లిదండ్రులు ఆత్మీయ విషయాల్లో ఆసక్తిగలవారని పిల్లలు జ్ఞాపక ముంచుకొందురా? ఆత్మీయ విషయాలను గూర్చిన మన ఆసక్తి యితరులు తప్పక గమనిస్తారు, అనుకరిస్తారు. తలిదండ్రులు చేయు సంభాషణలోను, క్రియలలోను పిల్లలు ఆత్మీయమైన సారమైన కోణమును గమనించుచున్నారా? భోజనమునకు ముందు ప్రార్థన, బైబిలు చదువుట మొదలగు విషయాలు వారు గమనించుచున్నారా? పిల్లలయొక్క చదువుకంటె వారి ఆత్మీయ అభివృద్ధిని మనము ఎక్కువ కోరుకొనుచున్నట్లు పిల్లలు గమనించుచున్నారా? (ఎఫెసీ 6:4). జీవితంలో మనందేనికి ప్రాధాన్యత యిచ్చినట్లు మన పిల్లలు జ్ఞాపకముంచుకొంటారు? (మత్తయి 6:33).


**ముగింపు:** భావి కాలములో మన బిడ్డలు ఉదయాన్నే లేచి మనలను ధన్యులని పిలుచుదురా? (సామెతలు 31:28). లేదా మన జీవితంలో చాల ఆలస్యమై పోయేవరకు యిట్టి విషయాలను గూర్చి కనిపెట్టుచు యుందుమా? అది బుద్ధిహీనత కాదా? త్వరలోనే పిల్లలు పెద్దవారై గృహాన్ని విడిచివెళ్ళుదురు. వారితో కూడ తమ జ్ఞాపకాలను తీసికొని వెళ్లుదురు. అవి కృతజ్ఞతాపూర్వకమైన ఆహ్లాద జ్ఞాపకములా? తమ జీవితమును నిర్దేశించు తీపి జ్ఞాపకములా? ఆలోచించుకొనుము!

– డగ్లస్ హేరిస్

# ధనము యొక్క దీవెనలు

## (The Blessings of Money)

*- Jim Palmer*



ధనమును గూర్చి, ఐశ్వర్యమును గూర్చి బైబిలు తరుచు హెచ్చరించు చున్నది. వెర్రివాడైన ధనవంతుడు (లూకా 12:15-21), ధనవంతుడు లాజరు (లూకా 16:19-26), మరియు ధనవంతుడైన యువకుడు (మత్తయి 18:22-26) మొదలగు సందర్భాలను మనం బాగుగా ఎరిగియేయున్నాము. ధనవంతులను గూర్చి చెప్పబడిన ఒంటె సూది బెజ్జము యొక్క సందర్భాన్ని మనం బాగుగా ఎరుగుదుము (మత్తయి 19:24). మరల యాకోబు 1:9-11లో ధనవంతులను గూర్చి చెప్పబడిన గడ్డి పువ్వు సందర్భమును కూడ మనం ఎరుగుదుము. అయితే ధనాన్ని గూర్చిన మిగతా బోధను మనం ఎరుగుదుమా?

బైబిలు అంతటిలో ధనముకాదు గాని ధనమునందు నమ్మిక యుంచుట ఖండించబడినది. యిది మనం ఎరుగుదుమా? (మార్కు 10:24; కీర్త 39:6-7). సమస్త

కీడులకు మూలమైనది ధనాశేగాని ధనముకాదని గ్రహించు చున్నామా? (1 తిమో 6:9-10). ధనము దీవెనయని దేవుడు చెప్పిన దానిని మనం గ్రహించామా? మరియు ధనధాన్య సమృద్ధి దేవుడిచ్చిన ఆశీర్వా దమని బైబిలు చెప్పుచున్నదని గ్రహించు చున్నామా? (ప్రసంగి 5:18-19). లేఖనములలో చెప్పబడిన అనేక ధనవంతులైన పురుషులు, స్త్రీలును గూర్చి వారి భక్తి విశ్వాసములను గూర్చి ఎన్నడైన స్టడీ చేసావా?

దిగువ చూపించబడిన ధనవంతులను గమనించుము, వారు దేవుని యందు గొప్ప నమ్మిక గలవారు, అయినను గొప్ప ఐశ్వర్యవంతులు. మనం ధన భాగ్యములతో దీవించబడిన వారమైతే ఆ దీవెనలను ఎట్లుపయోగించు చున్నాము?

అబ్రాహాము:

యితడు గొప్ప విశ్వాస వీరుల పట్టికలో యున్నవాడు (హెబ్రీ 11:8-10, 17-19). అతడు దేవుని స్నేహితుడని పిలువబడ్డాడు (యెషయా 41:8, యాకోబు 2:23). అయినను అతడు "వెండి, బంగారము పశువులు కలిగి బహుధనవంతుడై యుండెను" (ఆదికా 13:2). అబ్రాహాము "గొప్పవాడయెను, అతనికి గొర్రెలను గొడ్లను వెండి బంగారములను దాస దాసీ జనమును ఒంటెలను గాడిదలను'' దేవుడు దయచేసెను (ఆదికా 24:35).

ఇస్సాకు:

"అనేకులు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను యాకోబుతోను కూడను పరలోకమందు కూర్చుందురని" యేసు చెప్పెను (మత్త 8:11). ఆదికాండము 26:12-14లో గొప్ప కరవు వచ్చినను ''ఇస్సాకు ఆదేశమందున్నవాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతని ఆశీర్వదించెను గనుక ఆమనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగు వరకు క్రమక్రమముగా అభివృద్ధిపొందుచు వచ్చెను. అతనికి గొర్రెల ఆస్తియు గొప్ప ఆస్తియు దాసులు గొప్ప సమూహమును కలిగి యుండెను" అని చదువగలము.

యాకోబు:

అదే రీతిగ యాకోబుకూడ పశువులు, గాడిదలు మందలు దాసదాసీ జనము కలిగి యుండినట్లు ఆదికాండము 32:5 లో చెప్పబడి యున్నది.

బోయజు:

ఇతడు యేసుక్రీస్తు యొక్క ఒక మూలపురుషుడు. రూతు యొక్క భర్త అయినను అతడు గొప్ప ఔదార్యముగల మనుష్యుడు "అతడు చాల ఆస్తిపరుడని" బైబిలు చెప్పుచున్నది (రూతు 2:1).

యెహోషాపాతు:

ఇతడు యూదా రాజు. అతడు యెహోవా నియమించిన మార్గములో నడచినవాడు, నమ్మకమైన దేవుని దాసుడు "అతనికి ఐశ్వర్యమును ఘనతయు మెండుగా కలిగెను" (2 దినవృ 17:3-5).

హిజ్కియా:

ఇతడు యూదా యొక్క మరియొక రాజు, "అతడు తన పితరుడగు దావీదు చర్యయంతటి ప్రకారము యెహోవా దృష్టికి యదార్థముగా ప్రవర్తించెను (2 దినవృ 29:2). అతడు గొప్ప ఐశ్వర్య వంతుడు. అతని గూర్చి బైబిలు ఇట్లు చెప్పుచున్నది:

"హిజ్కియాకు అతి విస్తారమైన ఐశ్వర్యమును ఘనతయు కలిగెను. అతడు వెండి బంగారములను, రత్నము లను సుగంధ ద్రవ్యములను నానావిధము లగు శ్రేష్టమైన ఉపకరణ ములను సంపాదించి వాటికి బొక్కసము లను కట్టించెను. ధాన్యమును ద్రాక్షా రసమును తైలమును ఉంచుటకు కొట్లను పలు విధముల పశువులకు శాలలను మందలకు దొడ్లను కట్టించెను. మరియు దేవుడు అతనికి విస్తారమైన కలిమి దయ చేసినందున పట్టణములను విస్తారమైన గొర్రెల మందలను వసులమందలను అతడు సంపాదించెను" (2 దినవృ 32:27-29).

యోబు:

మనము యోబు యొక్క ఓర్పును, సహనమును యదార్థతను బాగుగా ఎరిగి యున్నాము, "అతనికి ఏడు వేలగొర్రెలు ను మూడువేల ఒంటెలును, ఐదువందల జతల ఎడ్లును ఐదువందల ఆడు గాడిద లును కలిగి బహుమంది పని వారును అతనికి ఆస్తిగా యుండెను. గనుక తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగా ఉండెను" (యోబు 1:3). విశ్వాస పరీక్షలో యోబు నిలిచిన తరువాత, అతడు "తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు యెహోవా అతని క్షేమ స్థితిని మరల అతనికి దయ చేసెను. మరియు యోబునకు పూర్వము కలిగిన దానికంటె రెండంతలు అధికముగా యెహోవా అతనికి దయచేసెను. మరియు అతని సహోదరులందరును అతని అక్క చెల్లెండ్రందరును అంతకు ముందు అతనికి పరిచయులైన వారును వచ్చి అతనితో కూడ అతని యింట అన్నప్రానములు పుచ్చుకొని యెహోవా అతని మీదికి రప్పించిన సమస్తబాధను గూర్చియెంత వేసి దుఃఖము పొందితివని అతని కొరకు దుఃఖించుచు అతని ఓదార్చిరి. ఇదియు గాక ఒక్కొక్కడు ఒక వరహాను, ఒక్కొక్కడు బంగారు ఉంగర మును అతనికి తెచ్చి యిచ్చెను. యెహోవా యోబును మొదట ఆశీర్వ దించిన దానికంటె మరి అధికముగా ఆశీర్వదించెను. అతనికి పదునాలుగు

వేల గొర్రెలును ఆరువేల ఒంటెలును, వెయ్యి జతల యెద్లును, వెయ్యి ఆడు గాడిదలును వుండెను" (యోబు 42: 10-12).

**అరిమతయి యోసేపు:**

ఇతడు చాల ఆస్తిపరుడు. అతడు యేసుక్రీస్తు యొక్క రహస్యశిష్యుడు (మత్తయి 27:57; యోహాను 19:38). సమాజ మందిరపు సభ్యుడు (మార్కు 15:43), యేసును పట్టు కొనుటకు అసమ్మతి వ్యక్త పరచినవాడు (లూకా 23:51). రాజ్యము కొరకు ఎదురు చూచుచున్నవాడు (మార్కు 15:43; లూకా 23:51), అతడు సజ్జనుడు, నీతిమంతుడు (లూకా 23:50), యేసును సమాధి చేసిన తోట యజమానుడు (మత్త 27:60; లూకా 23:53; యోహాను 19:41). అతడు ధనవంతుడు (మత్తయి 27:57).

**జక్కయ్య:**

అతడు యేసును చూడగోరి మేడిచెట్టు ఎక్కిన పొట్టివాడు మాత్రమే కాదు గాని అతడు మిగుల ఆస్థిపరుడు. యేసు వలన రక్షణ పొందిన వాడు (లూకా 19:1-10). అతడు పన్ను వసూలు చేసే ధనవంతుడు మాత్రమే కాదుగాని, దేవుని రాజ్యములో సభ్యుడుగా చేర్చబడుటకు అర్హతగల వానిగా యేసు అతని ఎంచెను.

**తబిత**

ఈమె కూడ ఆస్థిపరురాలి గానే మనకు లేఖనములలో కనబడుచున్నది. ఏలయనగా "ఆమెసత్ క్రియలను ధర్మ కార్యములను బహుగా చేసి యుండెను" (అపో.కా.9:36). ఆమె కష్టజీవి, తన చేతులతో అంగీలను, వస్త్రములను కుట్టుచుండెను. ఆమె చనిపోగా పేతురు ఆమెను బ్రదికించెను. ఆమె పలుకుబడి కలిగిన స్త్రీ, ఏలయనగా ఆమె తిరిగి బ్రదికినదని "యొప్పే యందంతట తెలసినప్పుడు అనేకులు ప్రభువునందు విశ్వాముంచిరి" (అపో.కా.9:42).

**లూదియ:**

ఫిలిప్పుయి పట్టణములో పౌలు సువార్త బోధింపగా లూదియ బాప్తిస్మము పొందెను (అపో.కా.16:15). ఆమె ఊదా రంగు పొడిని అమ్మేది. ఆ రోజులలో ఊదారంగు రాజరికమును, ఐశ్వర్యమును సూచించేది గనుక ఆమె ధనవంతురాలని మనము చెప్పా కోవచ్చును. ఆమె క్రైస్తవురాలవగానే తనకు రక్షణ సువార్తనందించిన వారికి ఆతిథ్యమిచ్చి తన ధనమును ప్రభువు కొరకు వినియోగించుటకు మొదలిడెను (అపో.కా. 16:12-15).


ఇట్టి విధముగా ధనవంతులై యుండియు దేవుని యెడల నమ్మకముగా యున్న వ్యక్తులను గూర్చి పదేపదే లేఖనములు మనకు తెలియం జేయుచున్నవి. బైబిలు సూత్రములను బట్టి ఒకడు ఆర్థికముగా సంపన్నుడై

యుండియు తండ్రియైన దేవునితో సత్సంబంధమును కలిగియుండుట సాధ్యమే. మనము ధనము సంపాదించుకొనుటకు అవకాశము కల్పించిన వాడు ఆయనే (ద్వితీ 8:18; యాకోబు 1:17). మన ఆత్మ వర్ధిల్లు ప్రకారము మనము అన్ని విషయములలోను వర్ధిల్లాలని ఆయన కోరుచున్నారు (3 యోహా:2). తమ అవుసరములను ఇతరుల అవుసరములను తీర్చునట్టి దేవుని నమ్మకముగా యున్న క్రైస్తవులు సేవించుచున్నారు. లేమిలోయున్న వారికి క్రైస్తవులు సంతోషముతో సహాయము చేయుదురు. ధారాళముగా, హృదయ పూర్వకముగా ఇచ్చుట వలన దేవుడు మహిమ పరచబడును. దాని వలన యితరుల అవుసరములు తీర్చబడును, సువార్త ప్రకటింపబడును, యితరులను క్రీస్తు ప్రేమకు పరిచయము చేయును. తన ప్రజలు బీదవారై యుండాలని దేవుడు కాంక్షించరు; వారు సంపన్నులైతే ఆయనకు దేవునికి నమ్మకముగా యుండాలని ఆయన కోరుకొనును. నీవు సంపన్నుడవైతే నీధనాన్ని ఎట్లు విని యోగించుచున్నావో అది లెక్కలోనికి వచ్చును.

ధనవంతుల యెడలను వారు సాధించిన విషయముల యెడలను మనం సంశయములు వెళ్లబుచ్చుట కంటే, పరలోకమందు ధనము కూర్చుకొనుటకు ప్రతివాడు ప్రయత్నించవలెను. అట్లు చేస్తే ఉదార స్వభావము కలిగి దాన ధర్మ క్రియలను చేయు వారిని అనేకులను మనము చూడగలము.

ఈ లోకమందు ధనవంతులైన వారు అనేకులు దేవుని పనికి ధారాళముగా యిచ్చి, యితరులకు తమ వంతు సహాయపడుచు గొప్ప ఆనందమును ఇప్పటికే అనుభవించు చున్నారు. ఆలాగే క్రీస్తు యొక్క జ్ఞానమందు ధనవంతులైన వారు, ఆయన యిచ్చిన వరమును, అనుగ్రహించిన భద్రతను, ఆశీర్వాదములను పొందుచు యితరులను క్రీస్తులోనికి తప్పక నడపాలి. దేవునిలో ధన వంతులుగా యుండాలంటే స్త్రీ పురుషులను క్రీస్తులోనికి నడపాలి.

\- జిమ్ పామర్



# పాపములోనికి ఒక్కొక్క అడుగు

## (Step by step into Sin)

*- Betty Tucker*



“ఒకానొక దినమున ప్రొద్దుగ్రుంకు వేళ దావీదు పడకమీద నుంచి లేచి రాజనగరి మిద్దెమీద నడుచుచు పైనుండి చూచుచుండగా స్నానము చేయు ఒక స్త్రీ కనబడెను” ( 2 సమూ 11:2).

బైబిలు విద్యార్థులకు పైన జరిగిన సందర్భము ఎరుకే. రాజైన దావీదు తన మిద్దె యింటిమీద నడుచుచుండగా స్నానము చేయుచున్న అందమైన ఒక స్త్రీ అతనికి కనబడెను. కామవాంఛకు లోనై దావీదు రాజు బత్షెబ అను ఆ సౌందర్యవతితో వ్యభిచరించెను (4వ). ఆమె గర్భవతి ఆయెను. దావీదు యొక్క పాపము పట్టుబడెను (5వ). అప్పటి నుండి ఇంత గొప్పరాజుకు గొప్ప సమస్య ఎదురాయెను!

అతని సమస్యవలన ఉక్కిరి బిక్కిరియై దావీదు రాజు అంతకన్నా ఘోరపాపము చేయుటకు ఒక్కొక్క అడుగు ముందుకు వేసెను! అతని పాపమును కప్పిపుచ్చుటకొక ప్రణాళిక అతడు సిద్ధము చేసికొనెను. దానిని గూర్చి 2 సమూయేలు 11:6-13 వరకు చదివి మనము తెలిసికొన వచ్చును. గాని బత్షెబ భర్తయైన ఊరియా వలన అది ముందుకు జరుగలేకపోయెను.

దావీదు రాజు గనుక కొన్ని సంగతులు జరిగించుటకు అతనికి అధికారముండెను. ఊరియాను యుద్ధము తీవ్రముగా యున్నచోటికి పంపించి అతడు అక్కడ చంపబడునట్లు సంకల్పించెను. ఊరియాను చంపిన ఆయుధమును నేరుగా దావీదు ప్రయోగించ

కపోయినను, అతడు యుద్ధములో మరణించుటకు దావీదే కారకుడాయెను (11:15-24).

ఈ వృత్తాంతమును మనము విశ్లేషిస్తే, దావీదు పాపము చేయుటకు ఒక్కొక్క అడుగు ఎట్లు ముందుకు వేసాడో గమనించగలము:

-దావీదు బత్షెబ స్నానము చేయుట చూసాడు (అతడింకా పాపము చేయలేదు).

-అతడు తన హృదయములో ఆమెను మోహించాడు (అపరాధము చేసాడు).

-అతడామెతో శయనించాడు (వ్యభిచరించాడు)

-ఆమె భర్తను చంపించాడు (నరహంతకుడయ్యాడు).

కీర్తనల గ్రంథములో దావీదు వ్రాసిన 51వ కీర్తన చదువునప్పుడు అతడు కృపగల దేవుని క్షమాపణ అడుగుట చూచి మన కండ్లలో కూడ నీళ్ళు వస్తాయి. అతడిట్లు క్షమాపణ నడుగు చున్నాడు.....

-నా అతిక్రమములు నాకు తెలిసే యున్నవి. నా పాపమెల్లప్పుడు నా యెదుట ఉన్నది.

-నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసితిని. నీ దృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను.

-ఉత్సాహ సంతోషములు నాకు వినిపింపుము. అప్పుడు నీవు విరిచిన యెముకలు హర్షించును.

-దేవా నాయందు శుద్ధ హృదయము కలుగ జేయుము. నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.

దావీదు తన పాపమును ఒప్పుకొనగా దేవుడతనిని క్షమించారు (2 సమూయేలు 12:13). గాని రాజు తన పాపము యొక్క పర్యవసానముతో జీవించ వలసి వచ్చెను. దేవుని యెదుట పక్షపాతము లేదు. పాపములను ఆయన క్షమించి నను, మనము చేసిన పాపముల ప్రతిఫల మును నిర్మూలించుటకు ఆయన ఎన్నడు వాగ్దానము చేయలేదు. ఆ పర్యవసా నమును భరించుటకును, దానినుండి నేర్చుకొనుటకును ఆయన మనకు సహాయము చేయును.

ప్రవక్తయైన నాతాను ద్వారా దేవుడు “నీ యింటి వారి మూలముననే నేను నీకు అపాయము పుట్టింతును” అని దావీదుకు తెలియు జేసెను (2సమూ12:11). “మీ పాపము మిమ్మును పట్టుకొనును” అనే సత్యమును దావీదు అనుభవ పూర్వకముగా తెలిసి కొన్నాడు (సంఖ్యా 32:23).

దావీదు బత్షెబాల అక్రమ సంబంధము వలన జన్మించిన కుమారుడు చనిపోయెను (12:18). ఆ బిడ్డ కొరకు

దావీదు ప్రార్థించాడు, ఉపవాస మున్నాడు గాని ఫలితము లేకపోయెను.

దావీదుకు అబ్షాలోము అను ఒక కుమారుడుండెను. అతడు పొడవుపాటి తలవెంట్రుకలు గలవాడైన అందగాడు. గాని తిరుగుబాటు చేసి తన తండ్రి రాజ్యమును స్వాధీన పరచుకొనగోరాడు (2సమూ15:10). యుద్ధ సమయములో అతని తలవెంట్రుకలు ఒక చెట్టు కొమ్మకు చుట్టుకొని నందున అతడు గాలిలో వ్రేలాడెను. దావీదు సైన్యాధిపతి యగు యోవాబు అబ్షాలోము యొక్క గుండెకు గురిపెట్టి కొట్టిన మూడు బాణములతో అతడు మస్తకి వృక్షమునకు వ్రేలాడుతూ చనిపోయెను (2 సమూ 18:15).


అబ్షాలోము యొక్క మరణ వార్తను దావీదుకు తెలియజేయగా "అబ్షాలోమా, నాకుమారుడా, అయ్యో నాకుమారుడా, నీకు బదులుగా నేను చనిపోయిన యెడల ఎంత బాగుండును" అని యేడ్చుచుండెను (2 సమూ 18:33).

దావీదు దేవుని ఆలయమును నిర్మింపగోరెను. గాని అతడు రక్తపాతము ను ఎక్కువ జరిగించినందున అది అతని వలన సాధ్యము కాకపోయెను (2దినవృ 22:7-10). గాని అతని కుమారుడైన సొలొమోను దానిని నిర్మించెను.

దావీదు రాజు సంధ్యవేళ తన మిద్దె మీద నడువగా ఆరంభమైన అతని పాపమును దాని పర్యవసానమును మనము ఇంతవరకు గమనించితిమి. అతని బలహీన ఘడియలో శోధనకు గురియై చేసిన పాపము వలన దావీదు రాజు యొక్క తదుపరి జీవితమంతా దాని ప్రతిఫలము ననుభవిస్తు వచ్చాడు.

శోధనలో పడకుండా మనము ఎల్లవేళలా మెలకువగా యుండునట్లు దావీదు నుండి మనము నేర్చుకొందము. పరిశుద్ధాత్మ ద్వారా పేతురు ఇట్లు చెప్పుచున్నాడు: "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగు చున్నాడు" ( 1 పేతురు 5:8).

– బెట్టీ టకర్



# అపొస్తలుడుగా ఉండ తగిన వారెవరు?

## (Who could be an Apostle of Jesus?)

*- John Thiesen*

క్రొత్త నిబంధనలో యేసు యొక్క అపొస్తలులను గూర్చి తరుచు మనం చదువుతాము. కొన్నిసార్లు క్రీస్తు యొక్క శిష్యులు అపొస్తలులు అను పదములను గూర్చి కొందరు తబ్బిబ్బు లాడతారు. శిష్యుడనగా నేర్చుకొనువాడు, ఒక విద్యార్థి గాని అపొస్తలుడనగా పంపబడిన వాడని యర్థము. యేసు యొక్క అను చరులు అపొస్తలులతో సహా అందరు ఆయన శిష్యులే, విద్యార్థులే. అయితే ఆయన శిష్యులందరు అపొస్తలు లు కారు.

### ప్రత్యక్ష సాక్షులు

క్రీస్తు యొక్క పునరుత్థానమునకు ప్రత్యక్ష సాక్షిగా యుండుటకు క్రీస్తుచే ప్రత్యేకముగా ఏర్పరచు కొనబడినవాడు అపొస్తలుడు. ప్రభువు తన పరిచర్య ఆరంభించినప్పుడు 12 మంది ఏర్పరచబడిరి. ఆయన పునరుత్థానుడై పరమునకు ఆరోహణుడైన తరువాత యితరులు ఏర్పరచుకొనబడిరి. అపొస్తలులందరు యేసుక్రీస్తు పున రుత్థానము యొక్క ప్రత్యక్ష సాక్షులై యుండుట అత్యవసరము.

యేసు సిలువ వేయబడకముందు రాత్రి మేడ గదిలో ఆయన తన శిష్యులతో, "మీరు మొదటనుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" అని చెప్పెను (యోహాను 15:27). ఈ మనుష్యులు యేసును గూర్చి ఎవరి దగ్గరో విన్నవారు గాక, వారాయనతో కలిసి నడిచినవారు; కలిసి భుజించారు, కలిసి నిద్రించారు. ఆయన సిలువ వేయబడుచుండగా ఆయనను చూచినవారు ఆయన పునరుత్థానమును పరికించినవారు. వారిచ్చు ప్రత్యక్ష సాక్ష్యము యొక్క బలముపై రాబోవు కాలములలో స్త్రీ పురుషులు యేసును గూర్చి తెలిసి కొందురు.

### క్రీస్తు అపొస్తలులను ఎంచుకొనినరీతి

తన పరిచర్య ఆరంభములో యేసు ఒక్కొక్కరిని అపొస్తలుడుగా యుండుటకు పిలిచారు. ఇస్కరియోతు యూదా చనిపోయిన తరువాత అతని స్థానములో వేరొకని అపొస్తలుడుగా నియమించ వలసి వచ్చెను. అట్లు నియమింప బడువాడు యేసుతో యుంటూ ఆయన పునరుత్థానమునకు సాక్షియై యుండ

వలెను. "కాబట్టి యోహాను బాప్తిస్మ మిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చు కొనబడిన దినము వరకు, ఆయన మధ్య సంచరించు చుండిన కాల మంతయు మనతో కలసియున్న వీరిలో ఒకడు, మనతో కూడ ఆయన పునరుత్థానమును గూర్చి సాక్ష్యమై యుండుట అవసరమని మిగతా అపొస్తలులు చెప్పిరి. అట్టి అర్హతగల మత్తీయ అనునతడు అపొస్తలునిగా ఎంచుకోబడెను.

కొన్ని సంవత్సరముల తరువాత యేసుక్రీస్తు యొక్క కడవరి అపొస్తలుడు పిలువబడెను. క్రీస్తు చేతనే నియమింప బడిన ఆ అపొస్తలుడు తార్సువాడైన సౌలు. యేసు అతనికి ప్రత్యక్షమై ఇట్లు చెప్పెను: "నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను సాక్షినిగాను నియమిం చుటకై కనబడియున్నాను" (అపొ.కా. 26:16). యేసు నియమించిన ఆఖరి అపొస్తలుడు పౌలు "అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను; ఏలయనగా అపొస్తలు లందరిలో తక్కువ వాడను" అని పౌలు తన్నుగూర్చి చెప్పెను ( 1 కొరింథీ 15:8-9).

పౌలుతో అపొస్తలుల సంఖ్య సంపూర్తి యాయెను. గనుక ఎవడైన అపొస్తలుడను అని తన్నుగూర్చి నేడు చెప్పుకుంటే అట్టివాడు వేషధారియే. క్రీస్తు అపొస్తలుల యొక్క సాక్ష్యము క్రొత్త నిబంధనలో వ్రాయబడిన దానిని బట్టి నీవు నేను యేసునందు విశ్వాసుల మైతిమి.

– జాన్ ధీసన్



# పిలువబడిన వారు

## (A called People)

*- Betty Choate*

నేడు ఎవడును అపొస్తలుడుగా యుండుటకు పిలువబడుట లేదు. గాని క్రైస్తవులు పిలువబడిన ప్రజలు.

ఆయన చీకటిలోనుండి ఆశ్చర్య కరమైన తన వెలుగులోనికి పిలిచారు. ఆయన గుణాతిశయములను ప్రచారము చేయుటకు మనము పిలువబడిన వారము (1 పేతురు 2:9).

మనము క్రీస్తువలె బాధననుభవింప వలసి వచ్చినను ఆయన అడుగు జాడ లలో నడుచుటకు పిలువబడిన వారము (1 పేతరు 2:21).

ఆశీర్వాదమునకు వారసులగుటకు మనము పిలువబడిన వారము. గనుక మనము కూడ యితరులకు ఆశీర్వా దముగా యుండాలి (1 పేతురు 3:9).

మనలను పిలిచిన దేవుడు పరి శుద్ధుడు గనుక మనమును పరిశుద్ధ లముగా యుండాలి ( 1 పేతురు 1:15).

సర్వ కృపానిధియగు దేవుడు మనలను పిలిచారు. ఆయనే మనలను సిద్ధపరచి స్థిరపరచుతారు (1 పేతురు 5:10).

మనము పిలువబడిన ప్రజలమని తెలియజేయుటకు పేతురు ఆమాట యొక్క ప్రాముఖ్యతను వక్కాణించాడు. సువార్తద్వారా ఆయన మనలను పిలిచారు. ఆయన పిలుపునకు విధేయులమై అన్ని విషయములలోను ఆయనకు నమ్మకముగా యుండాలి.

- బెట్టీ ఛోట్



# ఆధునిక అద్భుతముల సంగతి యేమిటి?
# (What about Modern Day Miracles?)

*- Albert Gardner*



నేను బోధకుని పని ప్రారంభించిన నా బాల్య దశలో ఒకామె నాదగ్గరకు వచ్చి "పరిశుద్ధాత్మ సంగతి యేమిటి?" యని ప్రశ్నించినది. "దానిని నీవు పొందితే నాకు కూడ అది కావాలి" యని ఆమె చెప్పినది. తాను పరిశుద్ధాత్మను పొందాలని, బాషలలో మాట్లాడాలని, అద్భుతములు చేయగలగాలని ఆమె బంధువులు ఆమెకు బోధించుచు యుండిరి. అట్టి అద్భుతశక్తి ఇప్పుడున్నట్లయితే దానిని తాను కూడ పొందాలని కాంక్షించినది.

అయితే ఆమె బంధువులు పొరబడ్డారు, ఆమెను పెడద్రోవను పెట్టుటకు ప్రయత్నించు చుండిరి. మొదటి శతాబ్దములో అపొస్తలులు, యితరులు కూడ అద్భుతములు చేసారు. వారు నిజంగా చనిపోయిన వారిని లేవదీసారు. రోగులను బాగు చేసారు, కుష్టురోగులను శుద్ధి చేసారు. వాటిని గూర్చి లేఖనములలో వ్రాయబడి యున్నది. నేటి అబద్ధ బోధకుల వలెగాక, వారు చేసింది అంతా యదార్థమే, మోసము యేమీలేదు. ఆధునిక 'అద్భుత

వరముగల బోధకులు ఈ కూటములలో డబ్బులు దండు కోవడంలేదా? వారు అతనాంత విలాసవంతమైన జీవితమును గడుపుట లేదా? ప్రజలు దానిని ఎందుకు గమనించరు? స్వస్థత పొందుటకు తమ యొద్దకు వచ్చిన వారిని అపొస్తలులు క్రింద పడవేయడం ఎప్పుడైనా జరిగిందా? వారు లేవలేని వారిని లేవ నెత్తారు, నేటి బోధకులు నిలుచున్నవారిని పడగొడ్తారు. ఎంత మోసం!

## పరిశుద్ధాత్మ బాప్తిస్మము

యేసు క్రీస్తు అపొస్తలులకు పరి శుద్ధాత్మను వాగ్దానము చేసారు: "నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను, అనగా సత్యస్వరూపియైన ఆత్మను మీకనుగ్రహించును". "ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహాను 14:16,26).

అపొస్తలులకు చెప్పబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక వాగ్దానము. నీటి బాప్తిస్మమయితే ఒక ఆజ్ఞ (అపొ.కా. 10:47,48). అప్పటికి క్రొత్త నిబంధన ఇంకా వ్రాయబడి యుండనందున వారిని సర్వ సత్యము లోనికి నడిపించుటకు అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందిరి (యోహాను 16:13). అపొస్తలులు అద్భుతములు చేసారు. అయితే మనకు పరిశుద్ధాత్మ బాప్తిస్మము వాగ్దానము చేయబడలేదు.

అపొస్తలులు యెరూషలేములో కనిపెట్టవలెనని యేసువారికి చెప్పెను. "ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను-మీరు యెరూషలేము నుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి. యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందె దరనెను" (అపొ.కా. 1:4-5). ఆయన ప్రజలందరితోగాక అపొస్తలులతోనే ఈ మాటలు చెప్పెను. అపొస్తలులు పరి శుద్ధాత్మ బాప్తిస్మమును కొన్ని దినము లలోనే అనగా పెంతెకోస్తు దినమున పొందిరి (అపొ.కా. 2:1-4). యేసు దానిని పరిశుద్ధాత్మ బాప్తిస్మమని పిలిచెను.

## అపొస్తలులు చేతులుంచుట

పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన అపొస్తలులు, యితరులపై తమ చేతులుంచి వారు కూడ అద్భుతములు చేయుశక్తిని వారికిని అనుగ్రహించేవారు. అయితే ఈ అద్భుత వరమును ఇవ్విధముగా పొందినవారు మరొకరికి ఆశక్తి, అనుగ్రహించలేక పోయేవారు. ఫిలిప్పు అనువానిపై అపొస్తలులు చేతులుంచారు (అపొ.కా. 6:6). దాని


వలన అతడు సమరయలో అద్భుతము లు చేయగలిగాడు (అపొ.కా. 8:6-7). అయితే సమరయలో ఉన్నవారు పరిశుద్ధాత్మను పొందునట్లు అపొస్తలులైన పేతురు, యోహానులు అక్కడకు వెళ్ళవలసి వచ్చినది (అపొ.కా. 8:17).

అపొస్తలు లందరు మరణించి నందున తమ చేతులుంచుట ద్వారా ఈ యద్భుత శక్తిని యితరుల కిచ్చుటకు నేడు ఎవరు లేరు. అనగా అపొస్తలు లందరును మరణించినప్పుడు, వారెవరి మీద చేతులుంచిరో వారందరు మరణించినప్పుడు ఈ యద్భుతములు చేసే శక్తి అంతమాయెను. అప్పటికి క్రొత్త నిబంధన సంపూర్తిగ లిఖింపబడి యుండెను. అది ఈ నాడెవరికి వాగ్దానము చేయబడలేదు.

### అద్భుతములు జరిగించబడిన కాలము

"పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును" (1 కొరింథీ 13:10). పూర్ణము కానిది యేమిటి? అది అన్యభాషలు జ్ఞానము, ప్రవచనము అనునవి (1కొరింథీ 13:8,9). పూర్ణమైనది యేమిటి? అది క్రొత్త నిబంధన. అది "స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమని" చెప్పబడినది (యాకోబు 1:25). దీని విషయమై వాదించువారు, బైబిలుతోనే వాదము పెట్టుకొందురు. అద్భుతవరము గల వారమని నేడు చెప్పుకొనువారు, పుట్టినది మొదలుకొని కుంటివారైన మనుష్యులను అపొస్తలులవలె బాగుచేయగలగాలి, పుట్టు గ్రుడ్డివారికి చూపునియ్యాలి, చనిపోయిన వారిని లేవదీయాలి (అపొ.కా. 3:1-8; 9:32-41). అవేమీ వారు చేయలేరు. నీకేమి తోచుచున్నది?

– ఆల్బర్ట్ గార్డనర్



# ఒక స్త్రీని బోధకురాలని పిలువ వచ్చునా
# (Should a Lady be called a Preacher?)

*-Royce Frederick*

దేవుని వాక్యాన్ని సరిగ ఉపదేశించాలంటే, బైబిలు పదములను దేవుడు వినియోగించినట్లే మనమును వినియోగించాలి (1 కొరింథీ 2:13; 2 తిమో 1:13; 2:2; 2:15).

'బోధకులు' అనే పదమును బైబిలు స్త్రీకి ఎన్నడు వినియోగించలేదు. ప్రకటించువాడు అనుపదము పురుషునికి బైబిలులో వాడబడినది (1తిమో 2:7; 2 పేతురు 2:5). గాని బైబిలులో స్త్రీలు ఎన్నడు ప్రీచర్స్‌గా వర్ణించబడలేదు.

స్త్రీలతో సహా క్రైస్తవులందరు దేవుని వాక్య జ్ఞానమునందు అభివృద్ధి జెందాలి (2 పేతురు 3:18). క్రైస్తవులందరు మాటలలోను చేతలలోను యితరులకు క్రీస్తును గూర్చి బోధించాలి (మార్కు 16:15-16; హెబ్రీ 5:12-14; మత్తయి 5:16). అయితే స్త్రీలు యితరులకు బోధించు విషయములో బైబిలునందు కొన్ని పరిమితలుంచ బడినవి.

**స్త్రీలు బహిరంగముగా బోధించుటకు బైబిలు అనుమతి నీయలేదు:** పురుషులుండగా స్త్రీలు బహిరంగముగా ఉపదేశించ కూడదు. స్త్రీలు పురుషులున్న కూటములలో పురుషులు బోధించుటను గూర్చి బైబిలు తరుచు చెప్పుచున్నది. (మత్త 4:17; 10:7; 14:14; అపొ.కా. 8:12; 17:2-4, 10-12). స్త్రీ పురుషులున్న సంఘకూడికలలో స్త్రీ ఉపదేశించకూడదు. "స్త్రీలు మౌనముగా ఉండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండవలసినదే గాని ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను" అని గ్రంథము చెప్పుచున్నది (1 తిమోతి 2:11,12). మరల "సంఘములో స్త్రీలు మౌనముగా ఉండవలెను; వారు లోబడి యుండవలసినదే గాని మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరిన యెడల ఇంట తమ భర్తల నడుగ వలెను. సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము" ( 1 కొరింథీ 14:34-35).

సువార్త వలన పిలువ బడినవారు సంఘము. సంఘమనగా ఒక ఆలయము కాదు. గనుక సంఘములో అనగా కూటములలో లేక సంఘము కూడి యుండగా

యని అర్థము. సంఘము కూడి రాగా స్త్రీ ఉపదేశింపకూడదు.

యెరూషలేములోని క్రైస్తవులు హింసింపబడినప్పుడు, "చెదరిపోయిన వారు సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి" (అపొ.కా. 8:4). చెదరిపోయినవారిలో స్త్రీలు కూడ తప్పక యుండిరి.

**స్త్రీలు యితర స్త్రీలకు బోధింపవచ్చును:** "ఆలాగుననే వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును మిగుల మధ్యపానాసక్తులునై యుండక, ప్రవర్తన యందు భయభక్తులు గలవారై యుండవలెననియు దేవుని వాక్యము దూషింప బడకుండునట్లు యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థ బుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసుకొను వారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయు వారునై యుండవలెను" (తీతు 2:3-5). స్త్రీలు పిల్లలకు బోధింపవచ్చును (2తిమో 1:5, 3:14-15), పిల్లలకు, యితర స్త్రీలకు బోధించేవారు ఉపదేశకులని పిలువబడాలి.

ఒక స్త్రీ తాను ప్రీచర్ ననియు, బోధకురాలననియు అనుకొనినప్పుడు తాను బహిరంగ సభలలో పురుషులుండగా బోధించగలరని తలంచవచ్చును గాని ఆమె దేవుని వాక్యమునకు అవిధేయురాలగును.

వ్యక్తి గతముగా స్త్రీ ఒక పురుషునికి ఉపదేశింపవచ్చును. అతడు సత్యమును గ్రహించునట్లు సహాయ పడవచ్చును. ప్రిస్కిల్ల తన భర్త అకులతో కలిసి అపొల్లోకు వ్యక్తిగతముగా బోధించారు. అపొల్లో విద్యాంసుడును లేఖనముల యందు ప్రవీణుడై యుండెను. అతడు సమాజమందిరములో ధైర్యముగా మాటలాడుచుండగా "ప్రిస్కిల్లయు అకులయు విని అతని చేర్చుకొని దేవుని మార్గమును మరి పూర్తిగా అతనికి విశద పర్చిరి" (అపొ.కా. 18:26). వారు అపొల్లోను యూదుల ఎదుట సిగ్గుపరచ లేదని గమనించుము. వారతని వ్యక్తిగతముగా చేర్చుకొని అతనికి సత్యమును బోధించిరి.

అనేకమంది స్త్రీలు వేలకొలది స్త్రీ పురుషులకు వ్యక్తిగతముగా సత్యమును బోధించి క్రీస్తు నొద్దకు చేర్పించిరి. వారి విషయమై మనము దేవుని స్తుతించాలి. తమ మాదిరికరమైన జీవితము ద్వారాను, వాక్యానుభవము వలనను వేలకొలది ప్రజలను క్రీస్తు నొద్దకు నడిపించారు. అట్టి స్త్రీల ననేకులను దేవుడు మనకు దయజేయునుగాక. వారి ద్వారా సత్యవాక్యము మరింత విపులముగా విశదీకరింపబడును గాక!

– రోయస్ ఫ్రెడరిక్

# మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును
# (The Mortal will put on Immortality)

*- James W.Farris*

ఈ జీవితానంతరము మన ఆత్మ రెండు నిత్య స్థావరములలో ఏదో ఒక దానిలో యుండునని బైబిలు బోధించు చున్నది. "పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను మరల బ్రదుకును" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 11:25). "మృతుల పునరుత్థానములేని యెడల క్రీస్తు కూడా లేపబడి యుండలేదు.....క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని పౌలు చెప్పాడు (1 కొరింథీ 15:13-18). గాని క్రీస్తు మృతుల లోనుండి లూపబడెనని మనవెరుగుదుము. అందువలన అమరత్వమును గూర్చిన నిరీక్షణ కలిగియున్నాము. "క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొన వలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొని నప్పుడు-విజయమందు మరణము మ్రింగివేయబడెను అను వాక్యము నెరవేరును." (1-కొరింథీ 15:53-54) అమరత్వము లేక అమర్త్యతను గూర్చిన మన నిరీక్షణ మృతులలో నుండి లేచిన యేసుయొక్క పునరుత్థానముపై ఆధార పడి యున్నది. ఆయన మరల తిరిగి వచ్చునను వాగ్దానముపై ఆధారపడి యున్నది.

తాత్కాలికమైన ఈ భౌతిక జీవితము తరువాత కూడ జీవించాలనే కోరిక ప్రజలు కలిగి యున్నారు. ప్లేటో అను వేదాంతవేత్త మానవుని నాశనము గావింపబడని, అమరత్వముగల ఆత్మను గూర్చి వ్రాసాడు. మరియు దానిలోయున్న దైవిక మూలాంకమును గూర్చి వ్రాసాడు. ప్రజలందరు నిత్యము కొనసాగింపబడు వ్యక్తిత్వము గలవారని తామస్ వారెన్ గారు వ్రాసారు. అయితే మనలను మార్చగల వ్యక్తి ఒకే ఒక్కరున్నారు. అయన పునరుత్థానము ద్వారా మనలను అమరత్వములోనికి మార్చగలవాడు ఒకే ఒక్కడు...ఆయనే దేవుని కుమారుడైన యేసు క్రీస్తు! క్రైస్తవుని నిత్య జీవిత నిరీక్షణ యున్నది. అవిశ్వాసికైతే మత్తయి 25:46 లో వర్ణించబడిన నిత్య నాశనమున్నది.

ప్రాణమువలన మనము నిత్యత్వము నుండి బహుస్వల్పముగా వేరు చేయబడి

యున్నాము: మన జీవము అంతలో కనబడి అంతలో మాయమై పోవు ఆవిరి వంటిది. "మీ జీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటి వారే" యని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:14). దేవుని బిడ్డలవలె అనుదినము ఆయన సేవలో ఉత్సాహాముతో పాల్గొందము. ఈ జీవానంతరము దేవుని బిడ్డయైన వాడు సమాధిలో నెమ్మదిగా ఉంచబడగా, ప్రభువు వచ్చినపుడు క్రీస్తునందు మృతులైన వారు మొదట లేతురు (1 థెస్స 4:16), గనుక ఆ దినమందు దేవుని ప్రజలు నిత్యత్వము లోనికి సంతోషముతో ప్రవేశింతురు. అందు వలన మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించుకొను లాగున మనం దరము జీవింప బద్ధులమై యున్నాము. "ఓ మరణమా నీ ముల్లెక్కడ? ఓ మరణమా నీ విజయమెక్కడ?"

జేమ్స్ ఫారిస్

# నిజమైన ప్రేమ
## (TrueLove)

***-Allen Webster***

బైబిలు నిజమైన ఒక ప్రేమ గ్రంథమై యున్నది. వివాహితులైన దంపతులు ఒండొరులను ప్రేమించుదురని, కలసి సంతోషముగా యుందురని అది చెప్పుచున్నది (ప్రసంగి 9:9). ఇస్సాకు రిబ్కాను ప్రేమించెను. ఆమె అతనికి సంతోషమునిచ్చెను (ఆది కా 24:67). హిత్తీయుడైన ఊరియా తన భార్యయైన బెత్షెబాను ప్రేమించి, ఆదరించెను. (2 సమూ 12:3). సొలొమోను భార్య అతనికి అందమైన లేడివలె యుండెను. అతడామెను ప్రేమించెను. (సామె 5:19). నిజమైన ప్రేమ లక్షణములను బైబిలు ఇట్లు తెలియజేయుచున్నది.

**నిజమైన ప్రేమ త్యాగపూరితమైనది:** ఎంతైనా త్యాగము చేయుటకది సంశయించదు. "నేను నా భార్యను చాల ఎక్కువగా ప్రేమించుచున్నానని" ఒకడు తన మిత్రుని యొద్ద ఒప్పుకొనెను. "క్రీస్తు సంఘమును ప్రేమించినంతగా నీవామెను ప్రేమించుచున్నావా? యని అతని మిత్రుడతనిని అడిగెను. "బహుశ అంత లేదేమో" యని అతడు జవాబిచ్చెను. "అట్లయితే నీవామెను ఇంకా

ఎక్కువ ప్రేమించాలి" యని అతనికి సలహా ఇయ్యబడెను.

బైబిలు ప్రకారమైన ప్రేమను గ్రహించుకొనిన భర్త ఆమెకొరకు అతని ప్రాణమును సయితము అర్పించును. భార్య కూడ తన భర్త కొరకు అట్లే చేయును (1 యోహాను 3:16; రోమా 5:7). అత్యంత త్యాగము చేయుట మట్టుకు సిద్ధపడిన వ్యక్తి తన భార్యకొరకు లేదా భర్తకొరకు స్వల్ప విషయములలో తప్పక త్యాగము చేయ వీలగును. తద్వారా వారిద్దరు దేవునికి మరింత దగ్గరగా చేరుకొందురు. యాకోబు రాహేలును ఎంత ప్రేమించాడంటే ఆమెకొరకు 14 సంవత్సరములు లాబానుకు కొలువు చేసాడు.

**నిజమైన ప్రేమ పట్టు విడువదు:** అది ఎంత దూరమైనా పయనించును. ప్రేమ వలన పరిష్కారము లభించును. "ప్రేమ అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును" (1 కొరింథీ 13:7-8). అది విడిచిపెట్టి వెళ్ళిపోదు (మత్తయి 19: 6-9; రోమా 7:2). పక్షవాయువుగల రోగియొక్క నలుగురు మిత్రులు ప్రేమ వలన అతడు స్వస్థత పడుటకు మార్గము కనుగొన్నారు. నిజమైన ప్రేమ సృజనాత్మకమైనది. వారు ఇంటిపై కప్పును విప్పి అతని మంచమును యేసు వున్న చోటుకు దింపారు (మార్కు 2:4). అవిశ్వాసియైన భార్యగాని భర్తగాని విశ్వాసి అయ్యే వరకు నిజమైన ప్రేమ ప్రయత్నిస్తాది. నిజమైన ప్రేమ క్రైస్తవ పందెములో వెనుకంజ వేయదు, అపవాదితో చేయు పోరాటములో వెనుకంజ వేయదు (1 కొరింథీ 9: 24-27).

**నిజమైన ప్రేమ అనేక సంగతులను ఆకళించుకొనును:** తనలో ఇముడ్చుకొనును. పౌలు కళంకమైనను, మచ్చయైనను, ముడతయైనను లేని ప్రేమను గూర్చి చెబుతాడు (ఎఫెసీ 5:27). ఉతికి ఇస్త్రీ చేయబడిన వస్త్రము కళంకము, ముడత లేక ఎట్లుండునో వివాహితులైన దంపతులు అట్లు జీవిస్తు పరలోకము వైపు పయనించాలి. మరల వయసు మీరిన కొలది ముడతలు మచ్చలు కలిగినను వీటన్నిటిని అధిగమించి ప్రేమ పయనించును. ఒకరి పొరబాట్లను మరొకరు కప్పి వుంచుకొందురు (కీర్తన 19:12). ప్రేమ అనేక పాపములను కప్పును (1 పేతురు 4:8).

దేవుని మహాదినపు రాకడకొరకు సిద్ధపడునట్లు దేవుడు కుటుంబముల నిచ్చారు. దేవుని ఆ మహా గొప్ప దినమును ప్రపంచమంతా వీక్షించును. నీవు, నీ జీవిత భాగస్వామి సిద్ధముగా యున్నారా? (మత్త 25:31-33)

-ఎలెన్ వెబ్‌స్టర్

# IF JESUS CAME

Would you have to change your clothes before you let Him in?
Or hide some magazines, and put the Bible where they had been?

Would you hide your worldly music and put some hymn books out?
Could you let Jesus walk right in, or would your rush about?

And I wonder...if the Savior spent a day or two with you,
Would you go right on doing, the things you always do?


Would you go right on saying the things you always say?
Or would life for you continue as it does from day to day?

Would you take Jesus with you everywhere you go?
Or would life for you continue as it does from day to day?

Would you be glad to have Him stay forever on and on?
Or would you sigh with great relief when He at last was gone?

It might be interesting to know the things that you would do,
if Jesus came in person to spend some time with you.

**- Author Unknown**



# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday & Thursday
3:00 p.m. - 3:15 p.m

T.V. : Every Sunday 6:00 p.m. on Subhavartha
Every Wednesday 6:30 p.m. on Rakshana
Every Thursday 2:30 p.m on Rakshana
Every Saturday 8:00 a.m. on Aradhana Channel
Speakers : Joshua Gootam & Ricky Gootam.
P.O. Box. 80, Kakinada - 533001.

HINDI : Sunday 6:45 p.m. 7:00 p.m. and
Thursday, 6:45 p.m. 7:00 p.m.
Speaker : Sunny David
P.O. Box 3815, New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5.45 p.m.
Speaker : P.R. Swamy
P.O. Box, 8450, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3:45 p.m. - 4:00 p.m.
Speaker : P.K. Varghese, P.O.Box, 5540,
Trivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magzines, and other Christian literature in your language.

---

All of these Programmes are sponsored
by
CHURCH OF CHRIST